సాక్షి 24|7

సిద్దిపేట

సోమవారం 28-8-2017



వినాయక మండపాల్లో పూజలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. హుస్నాబాద్‌లోని ఆర్యవైశ్య యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన గణపతికి శనివారం లోక కల్యాణార్థం పూజలు నిర్వహించారు. పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. - హుస్నాబాద్



ఆర్‌బీఎస్‌కే నివేదికలోని అంశాలు..

- 6 నెలలు- ఆరేళ్లలోపు బాలబాలికలు : 36,466
- 6- 18 ఏళ్లలోపు విద్యార్థులు : 85,089
- రెండు కేటగిరీల్లో ఇప్పటి వరకు వైద్యపరీక్షలు చేయించుకున్న విద్యార్థులు : 22,885
- అనారోగ్యంతో ఉన్నట్టు గుర్తించిన పిల్లలు : 387

6 నెలలు-18 ఏళ్లలోపు బాలలందరికీ 38 వైద్య పరీక్షలు నిర్వహించాలనేది రాష్ట్రీయ బాలస్వస్థ కార్యక్రమం లక్ష్యం.


పలువురు పిల్లల కంటి చూపు మందగిస్తున్నట్టు గుర్తించారు.



పిల్లలు ఎదుగుదల, పౌష్టికాహార లోపంతో బాధపడుతున్నారని తేలింది.

ఇప్పటికి తేలింది 387 మంది పిల్లల ఆరోగ్యం గురించే. అందరికీ వైద్య పరీక్షలు నిర్వహిస్తే ఈ సంఖ్య వేలల్లో ఉంటుంది.

6 నెలలు- ఆరేళ్ల లోపు పిల్లల్లో 38 శాతం, ఆపై వారికి 10 శాతం మేరకే వైద్య పరీక్షలు చేశారు.



విద్యార్థులను ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దాలనేదే ఈ మిషన్ లక్ష్యం.

● బాల్యం బలహీనం..

బాలసుస్తీ

- 'బాలల స్వస్థ్య' పడక..
- విద్యార్థులకు వైద్యపరీక్షలు నత్తనడక
- ఏప్రిల్‌లో మొదలై.. ఇప్పటికీ పూర్తి కాని కార్యక్రమం
- ప్రస్తుతం జిల్లాలో 387 మంది పిల్లలకు ఆరోగ్య సమస్యలు
- కంటిచూపు, పౌష్టికాహార లోపంతో సతమతం
- పరీక్షలు పూర్తయితే బాధితులు వేలల్లోనే..!



సాక్షి, సిద్దిపేట:

బాల్యం నీరసపడుతోంది. పుస్తకాలు పట్టుకుంటున్న చిట్టి చేతులు.. అక్షరాలు కనిపించక వెతుకులాడుతున్నాయి. బడికి వెళ్లలేక, చదువులు చదవలేక పిల్లలు ఊసురోమంటున్నారు. ఎదిగే వయసులో పౌష్టికాహారం అందక నకనకలాడుతున్నారు. పుట్టిన బిడ్డ నుంచి 18 సంవత్సరాల వయస్సున్న బాలబాలికల వరకు, వారి ఆరోగ్య స్థితిగతులను తెలుసుకునేందుకు రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ నుంచి నిర్వహించిన సర్వేలో ఆసక్తికరమైన విషయాలు బయటపడ్డాయి. పుట్టిన బిడ్డ నుంచి 18 సంవత్సరాల మధ్య వరకు గల బాలబాలికలకు 38 రకాల వ్యాధులకు సంబంధించిన వైద్య పరీక్షలు చేయించేందుకు భారత ప్రభుత్వ వైద్యారోగ్య మిషన్ ఆధ్వర్యంలో ఆర్‌బీఎస్‌కే (రాష్ట్రీయ బాలస్వస్థ్య కార్యక్రమం) చేపట్టారు. ఇందు కోసం ప్రత్యేక వైద్య బృందాలను కూడా నియమించారు. ఈ బృందాలు గత ఏప్రిల్ నుంచి జిల్లాలో విద్యార్థులకు పరీక్షలు నిర్వహించడం మొదలుపెట్టాయి. ఇందులో భాగంగా అంగన్‌వాడీ, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు పరీక్షలు నిర్వహించాలి. జిల్లాలో 6 వారాల నుంచి 6 సంవత్సరాల వరకు గల వయస్సున్న 36,466 మంది విద్యార్థులకు గాను 7,263 బాలురు, 6,990 మంది బాలికలు.. మొత్తం 14,253 మందికి దశల వారీగా వైద్య పరీక్షలు నిర్వహించారు. అలాగే, 6 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాలలోపు 85,089 మంది ఉండగా.. వారిలో 4,006 మంది బాలురు, 4,626 మంది బాలికలు.. మొత్తం 8,632 మందికి ఆర్‌బీఎస్‌కే ఉద్యోగులు పరీక్షలు నిర్వహించారు. 387 మందికి ఆరోగ్య సమస్యలు

మిగతా 2లో ▶

ఆవిరైన 'దుబాయి' ఆనందం



కొండపాక వద్ద ఆదివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు కరీంనగర్ జిల్లావాసులు మృతి చెందారు. దుబాయి నుంచి వస్తున్న తమ్ముడిని విమానాశ్రయం నుంచి ఇంటికి తీసుకెళ్తూ.. ఆనందంగా బయల్దేరిన అన్న, అతని మిత్రుడిని మార్గమధ్యంలో ఆగి ఉన్న లారీ రూపంలో మృత్యువు బలితీసుకుంది. దుబాయి నుంచి వస్తున్న శేఖర్, కారు డ్రైవర్ తీవ్ర గాయాల పాలయ్యారు.

- మెయిన్‌లో

పండుగ వేళ..

పొంచిన ముప్పు



- నిమజ్జనోత్సవాల సందడి షురూ..
- చెరువులు, కుంటల్లో ప్రమాదకరంగా జేసీబీ గుంతలు
- పూడ్చివేతలో అధికారుల నిర్లక్ష్యం
- పదేళ్లలో ఎన్నో ప్రమాదాలు
- నేటికీ తేరుకోని బాధిత కుటుంబాలు
- వరుస పండుగల నేపథ్యంలో నివారణ చర్యలకు ప్రజల డిమాండ్

2 లో

గట్లపై జోరుగా మొక్కల పెంపకం

- అటు పంటకు రక్షణ.. ఇటు ఆదాయ సముపార్జన
- జిల్లాలో 3,465 రైతులకు 6.88 లక్షల టేకు మొక్కల పంపిణీ
- ఉపాధి హామీ కూలీల చేత నాటించే పనులు
- పండ్ల తోటల గట్లపైనా పెంపకం..

పొలం గట్టు..

డబ్బు చెట్టు

హుస్నాబాద్‌రూరల్: పొలం గట్టు అంటే.. ఒకప్పుడు రైతు తన పొలానికి వెళ్లడానికి ఏర్పాటు చేసుకున్న బాట మాత్రమే. ఇప్పుడు దానికి అర్థం మారుతోంది. పొలం గట్లను రైతులు ఆదాయానికి మెట్లుగా మలుచుకుంటున్నారు. టేకు, కొబ్బరి వంటి చెట్ల పెంపకంతో ఆదాయాన్ని గడిస్తున్నారు. హుస్నాబాద్ ప్రాంతంలో పదేళ్ల క్రితమే మొదలైన ఈ గట్లపై చెట్ల పెంపకం జిల్లాలోని మిగతా ప్రాంతాల్లోనూ కొనసాగుతోంది.

2017–18 ఆర్థిక సంవత్సరానికి జిల్లాలో 3,465 మంది రైతులకు 6.88 లక్షల టేకు మొక్కలను తమ పొలం గట్లపై

- మిగతా 6లో ▶



చౌటపల్లిలో ఓ పొలం గట్టున ఏపుగా పెరుగుతున్న టేకు చెట్లు

బాల సుస్తీ

▶మొదటిపేజీ తరువాయి

ఇప్పటి వరకు ఆర్‌బీఎస్‌కే ఉద్యోగులు నిర్వహించిన వైద్య పరీక్షల్లో జిల్లాలో 387 మంది బాలబాలికలు వివిధ వ్యాధులతో బాధపడుతున్నట్లు గుర్తించారు. 6 వారాల నుంచి 6 సంవత్సరాలలోపు బాలబాలికల్లో 39 శాతం, 6 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాల్లోపు విద్యార్థుల్లో 10 శాతం మాత్రమే వైద్యపరీక్షలు నిర్వహించారు. వీరిలో ఇప్పటికే 180 మంది బాలురు, 207 మంది బాలికలు ఆరోగ్య సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. ప్రధానంగా కంటి సంబంధిత వ్యాధులు, వయస్సుకు తగిన విధంగా పెరగుదల లోపించడం, నరాల బలహీనత, గుండె సంబంధ వ్యాధులు, బుద్ధిమాంద్యంతో బాధపడుతున్న వారు ఉన్నారు.

సర్వే పూర్తయితే వేలల్లో బాధితులు?

బాలబాలికల ఆరోగ్యంపై రాష్ట్రీయ బాలస్వస్థ్‌య్ కార్యక్రమంలో పూర్తిస్థాయిలో పరీక్షలు నిర్వహిస్తే జిల్లాలో వేల సంఖ్యలో అనారోగ్యంతో బాధపడే పిల్లలు ఉంటారని వైద్యులు చెబుతున్నారు. ఈ కార్యక్రమం ప్రారంభించి రెండు సంవత్సరాలు గడిచినా.. నేటికీ జిల్లాలోని విద్యార్థులందరి ఆరోగ్య నివేదిక తయారు కాలేదు. కొత్తగా జిల్లా ఏర్పడి 10 నెలలు గడిచినా.. నేటికీ ఆశించిన స్థాయిలో పరీక్షలు నిర్వహించలేదనే విమర్శలు ఉన్నాయి. ఇప్పటికైనా వైద్యాధికారులు ఈ విషయంపై ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థులందరికీ వైద్యపరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మెరుగైన వైద్యం అందించాల్సి ఉంది. లేకపోతే బడీడు పిల్లలు బలహీనంగా మారే ప్రమాదం ఉందని విద్యావేత్తలు అంటున్నారు.

వాడంతా బురద.. నడవాలంటే చీదర



రాయపోలులోని ఎస్సీవాడ పూర్తిగా బురదమయమైంది. సీసీ రోడ్లు నిర్మించకపోవడం, కనీసం మట్టి కూడా పోయకపోవడంతో రెండ్రోజులుగా కురుస్తున్న వర్షాలకు నీరంతా నిలిచి బురదగా మారింది. దీంతో పండుగ వేళ కూడా తాము ఇళ్లలోంచి బయటకు రాలేకపోయామంటూ స్థానికులు బురదమయమైన వీధిలో వరినాట్లు వేసి నిరసన తెలిపారు. ఇటీవల గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే రామలింగారెడ్డి.. వీధిలో సీసీ రోడ్డు నిర్మించాలని సర్పంచుకు సూచించారని, అయినా స్పందన లేదన్నారు.

- రాయపోలు(దుబ్బాక)

పండగ వేళ...పొంచిన ముప్పు

- స్వార్థపరుల చర్యల ఫలితం..
- చెరువుల్లో జేసీబీ గుంతలు
- జిల్లాలో వరుస ప్రమాదాలు
- పదేళ్లలో ఎన్నో విషాదాలు
- బాధిత కుటుంబాల తీరని వ్యథ

గజ్వేల్

వర్షాలకు ఇప్పుడిప్పుడే నిండుతున్న చెరువులు, కుంటలు ప్రమాద సంకేతాలను సూచిస్తున్నాయి. పైకి మామూలుగా కనిపించే గుంతలు లోనికి అడుగుపెడితే పాతాళగంగను తలపిస్తున్నాయి. స్వార్థపరుల చర్యలతో చెరువులు, కుంటల్లో ఏర్పడ్డ జేసీబీ గుంతలు ప్రాణాలను హరిస్తున్నాయి. గణేశ్ నిమజ్జనం, బతుకమ్మ పండుగలకు చెరువులు, కుంటలు వేదికలుగా మారబోతున్న నేపథ్యంలో పిల్లలు, పెద్దలు తరచూ వీటిని సందర్శించే అవకాశముంది. ఈ నేపథ్యంలో నియంత్రణ చర్యలు చేపట్టకపోతే ప్రమాదాలు జరిగే అవకాశముందనే ఆందోళన వ్యక్తమవుతోంది. జిల్లాలోని చెరువులు, కుంటల్లో జేసీబీ గుంతలు నోళ్లు తెరుచుకొని ఉన్నాయి. అన్ని గ్రామాల్లో అక్రమ మట్టి తరలింపు వల్ల ప్రతి చెరువు, కుంటల్లో జేసీబీ గుంతలు ఏర్పడ్డాయి. వీటిని పూడ్చే పని చేపట్టకపోవడంతో ఎన్నో ప్రాణాలను మింగేస్తూనే వున్నాయి. గజ్వేల్, సిద్ధిపేట, హుస్నాబాద్ రెవెన్యూ డివిజన్ల పరిధిలో 3,278 చెరువులు, కుంటలు ఉన్నాయి. ఇందులో మిషన్ కాకతీయ మొదటి విడతలో 865, రెండో విడతలో 706 చెరువులకు మరమ్మతు చేశారు. గుంతలు మాత్రం యథాతథంగా ఉన్నాయి. మరమ్మతు చేయని చెరువులు, కుంటల్లో పరిస్థితి మరీ భయాందోళన కలిగిస్తోంది. ప్రస్తుతం గణేశ్, బతుకమ్మ, దేవీ నిమజ్జనోత్సవాలకు ఈ చెరువు, కుంటలే వేదిక కానున్నాయి. ఇక్కడ నియంత్రణ చర్యలు తీసుకోకపోతే ప్రమాదాలకు నెలవయ్యే ప్రమాదం ఉంది. మరోవైపు సెలవు రోజుల్లో ఈత కోసం పిల్లలు చెరువులు, కుంటల వద్దకు వెళ్లి ప్రాణాలు కోల్పోతుతున్నారు.

ఇలా చేస్తే ఉత్తమం

- పండుగల నేపథ్యంలో చెరువులు, కుంటల వద్ద బారికేడ్ల ఏర్పాటు చేయాలి
- ప్రతి గ్రామంలో పంచాయతీలు ఈ ప్రక్రియను విధిగా చేపట్టేలా ఆదేశాలివ్వాలి
- అవసరమైతే ప్రతి గ్రామంలో ఈ అంశంపై గ్రామసభలు నిర్వహించిన అవగాహన కలిగించాలి
- ప్రత్యేకించి చిన్నారులను చెరువు గట్లపైకి రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి
- పండుగల సీజన్ ముగిసే దాకా చెరువుల పరిసరాల్లో విధిగా లైటింగ్ ఏర్పాటు చేయాలి.



సంఘటన స్థలంలో రోదిస్తున్న విష్ణు, లతల తల్లి తార (ఫైల్)

ఎన్నో ప్రమాదాలు...

- గజ్వేల్ పట్టణంలోని ఎర్రకుంటలో పదేళ్లుగా పది మందికి పైగా నీటమునిగి దుర్మరణం పాలయ్యారు. 2009 ఏప్రిల్ 14న ఇదే ఎర్రకుంటలో స్నానం కోసం వెళ్లిన గజ్వేల్ వాసి మహ్మద్ గౌస్ (21), వర్గల్‌కు చెందిన రాజు (20) ఈత రాక మృతి చెందారు.
- 2007లో వరుసకు అక్కా, తమ్ముళ్లయిన ఇద్దరు 12 ఏళ్లలోపు చిన్నారులు ఇంటి నుండి పట్టణంలోకి వచ్చి అదృశ్యమయ్యారు. వారి కోసం కుటుంబీకులు వెతకడం ప్రారంభించగా ఎర్రగుంటలో శవాలై కనిపించారు.
- 2006లో ఇరువురు ముస్లిం చిన్నారులు ఈతకు వెళ్లి జేసీబీ గుంతలో పడి దుర్మరణంపాలయ్యారు.
- 2009లో గజ్వేల్ పట్టణానికి చెందిన గుంటుక కృష్ణ తన తాత దినకర్మ సందర్భంగా స్నానాల కోసం పట్టణంలోని ఎర్రకుంటకు వెళ్లి ఈత రాకపోవడంతో జేసీబీ గుంతలో జారిపడి మరణించాడు.
- 2009 ఏప్రిల్ 22న ప్రజ్ఞాపూర్‌కు చెందిన తీగుళ్ల వెంకటేశ్ (11) అదే గ్రామంలోని చెరువులో గల జేసీబీ గుంతలో పడి మృతిచెందాడు.

ఈ బాధ పగోళ్లకు కూడా వద్దు!

2016 ఆగస్టు 18.. బడికి సెలవని, తల్లిదండ్రులతో కలిసి పొలానికి వెళ్లిన ఇద్దరు చిన్నారులను జేసీబీ గుంత బలిగొంది. తల్లి చేలో గడ్డి కోస్తుండగా, తండ్రి పశువులను కాస్తున్నాడు. అప్పటి వరకు ఆడుతూపాడుతూ ఉన్న అన్నాచెల్లెళ్లు ఒక్కసారిగా అదృశ్యమయ్యారు. కంగారు పడ్డ తల్లిదండ్రులు చాలాసేపు వెతికి చివరకు పొలం సమీపంలో ఉన్న చింతలచెరువులోని జేసీబీ గుంతలో వెతికేసరికి పిల్లలు విగతజీవులై కనిపించారు. 'మేమేం పాపం చేసినం.. దేవుడా' అంటూ విలపించారు. గ్రామానికి చెందిన మాదగారి రవి, తార దంపతులు విష్ణు (9), లత (7) కోల్పోయి ఏడాది కావస్తోంది. విష్ణు గజ్వేల్‌లోని చర్చి పాఠశాలలో 2వ తరగతి, లత సెయింట్ జోసెఫ్ పాఠశాలలో యూకేజీ చదువుతున్నారు. రాఖీ పౌర్ణమి నాడు ఈ విషాదం చోటుచేసుకుంది. బాధిత తల్లిదండ్రులను ఇంకా ఆ పీడకల వెంటాడుతోంది. నిత్యం ఆ దంపతులు తమ కనుపాపలను తలుచుకుంటూ ఆందోళన చెందుతున్నారు. 'ఎంతో కష్టపడి పిల్లల కోసం కష్టపడి పనిజేసినం. వాళ్లను మంచిగ సదివించి, మంచి స్థానంలో ఉంచాలనులనుకున్నం. కానీ మా కళ్ల ముందే కండ్లు మూసింద్రు...మా బాధ ఎవలకు చెప్పుకోవాలే...' అంటూ ఇప్పటికీ కన్నీరు పెట్టుకుంటున్నారు.



ఏడాదిక్రితం మృతి చెందిన చిన్నారులు

ఇలా అయినా 'నాటు'తుందని..



అధికారులకు ఎంత చెప్పినా తలకెక్కడం లేదని భావించారో ఏమో.. మల్లుపల్లికి చెందిన గ్రామస్తులంతా ఏకమై బురదగా మారిన రోడ్డుపై ఆదివారం వరినాట్లు వేసి నిరసన వ్యక్తం చేశారు. ఇలా అయినా తమ రోడ్డు సమస్యపై అధికారులకు 'నాటు'కోవాలని, మరమ్మతు చేపట్టాలని డిమాండ్ చేశారు.

- మిరుదొడ్డి(దుబ్బాక)

ఎంత పొడవో?!



మొక్క జొన్న కర్ర సాధారణంగా నాలుగు నుండి ఆరడుగుల వరకు పెరుగుతుంది. కానీ, మిరుదొడ్డిలోని ఎంపీటీసీ గొట్టం భైరయ్య ఇంటి పెరటిలోని మొక్కజొన్న కర్ర ఏకంగా 12 అడుగుల ఎత్తు పెరిగి అందరి చూపూ తన వైపు తిప్పుకుంటోంది. దీన్ని అందరూ వింతగా చూస్తున్నారు.

- మిరుదొడ్డి(దుబ్బాక)

దారి దోపిడీ ముఠా అరెస్టు



నిందితుల ఫొటోలు

రాయపోలు(దుబ్బాక): దారి దోపిడీలకి పాల్పడుతున్న ముఠా సభ్యులను అరెస్టు చేసి రిమాండుకు తరలించినట్లు ఎస్సై నర్సింలు తెలిపారు. మండలంలోని రాయపోలుకు చెందిన నలుగురు యువకులు కొడకండ్ల శ్రీకాంత్, కాశమైన నందకుమార్, బాకి నరేష్, చేవెళ్ల మల్లికార్జున్, గజ్వేల్ మండలం జాలిగామకు చెందిన బండి శ్రీకాంత్, వర్గల్ మండలం వేలూరుకు చెందిన పంజాల కల్యాణ్ కొంత కాలంగా దారి కాచి దోపిడీకి పాల్పడుతున్నారని చెప్పారు. ఈ నెల 23వ తేదీన రాయపోలు మండలం లింగారెడ్డిపల్లి స్టేజీ వద్ద రాత్రి 11 గంటల తర్వాత మాటువేసి రాయపోలుకు చెందిన జోడు రమేశ్ వద్ద డబ్బులు లాక్కెళ్లారని తెలిపారు. తర్వాత తిమ్మక్కపల్లికి చెందిన మాదాసు నర్సాగౌడ్‌ను ఆపి అతని వద్ద నగదు లాక్కొని అతన్ని తీవ్రంగా కొట్టారని తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టామని తెలిపారు. శనివారం రాత్రి వాహనాలు తనిఖీ చేస్తుండగా.. చిన్నమాసాన్‌పల్లి స్టేజి వద్ద తారసపడ్డ నిందితులు అనుమానాస్పదంగా ప్రవర్తించడంతో వారిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. వారిని విచారించగా.. తాము దారి దోపిడీలకు పాల్పడుతున్నట్లు అంగీకరించారని చెప్పారు. ఈ నెల 23న రాత్రి 10 గంటల ప్రాంతంలో గజ్వేల్ మండలం పిడిచెడ్ వద్ద మాటువేసి అనాజీపూర్ గ్రామానికి చెందిన వ్యక్తి వద్ద సొమ్ము దోచుకున్నట్లు నిందితులు అంగీకరించారని తెలిపారు. ఈ విషయంపై గజ్వేల్ పోలీసుస్టేషన్‌లో కేసు నమోదు అయినట్లు తెలిపారు. గజ్వేల్, కుకునూరుపల్లి తదితర ప్రాంతాల్లో జరిగిన దొంగతనాల సంఘటనలో వారు పాలుపంచుకున్నట్లు వెల్లడైందన్నారు. శనివారం రాత్రి 11 గంటల ప్రాంతంలో నిందితులను రిమాండుకు తరలించినట్లు వివరించారు. వారి నుంచి రూ.3,800 నగదు, 7 సెల్‌ఫోన్లు, ఓ పల్సర్ వాహనం, మరో ఆక్టివా వాహనాన్ని స్వాధీనం చేసుకున్నామన్నారు.

చదువుకు తగిన ఉద్యోగం రాలేదని..

అనారోగ్యంతో యువకుడి మృతి



మృతిచెందిన రామకృష్ణ / రోదిస్తున్న కుటుంబీకులు

నారాయణఖేడ్: చదువుకు తగిన ఉద్యోగం రాలేదని ఓ యువకుడు మనస్థాపానికి గురయ్యాడు. తిండి మానేసి అనారోగ్యం పాలై మరణించిన సంఘటన నారాయణఖేడ్ పట్టణంలో చోటు చేసుకుంది. కుటుంబీకుల కథనం ప్రకారం... నారాయణఖేడ్ పట్టణంలోని శాస్త్రినగర్‌కు చెందిన సున్నం అంజమ్మ, లక్ష్మయ్య దంపతులకు ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు. ఏడేళ్ల క్రితం లక్ష్మయ్య మరణించాడు. అంజమ్మ కూలీనాలి చేయడంతో పాటు హోటల్ నడుపుతూ పిల్లలను పోషిస్తోంది. ఇద్దరు కూతుళ్లకు వివాహాలు చేసింది. పెద్ద కుమారుడు రామకృష్ణ (30), చిన్న కుమార్తె భాగ్యలక్ష్మి 2014లో బీఎస్సీ, బీఈడీ పూర్తి చేశారు. డీఎస్సీ కోసం ఎదురు చూస్తున్నారు. డీఎస్సీ వాయిదా పడుతుండటంతో రామకృష్ణ నిరుత్సాహానికి గురయ్యేవాడు. ఇటీవల డీఎస్సీ ప్రకటన రావడం... వాయిదా పడటంతో రామకృష్ణ తీవ్ర మనస్థాపానికి గురయ్యాడు. నెల రోజులుగా భోజనం చేయకపోవడంతో అనారోగ్యం పాలయ్యాడు. రెండు రోజుల క్రితం అస్వస్థతకు గురవడంతో సంగారెడ్డి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం రాత్రి మరణించాడు. కుటుంబీకులం ఎంత ధైర్యం చెప్పినా ఫలితం లేకుండా పోయింది. పేదరికం, చదివిన చదువుకు తగిన ఉద్యోగం రాకపోవడం, డీఎస్సీ దోబూచులాడటంతోనే రామకృష్ణ మరణించాడని స్థానికులు వాపోయారు.

గుండెపోటుతో యువకుడి మృతి



బాలయ్య(ఫైల్)

చిన్నశంకరంపేట(మెదక్): గుండెపోటుతో యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలోని మిర్జాపల్లి గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం... మిర్జాపల్లిలోని సంగాని బాలయ్య (30) గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీహాల్ నిర్మాణంలో పని చేస్తున్నాడు. శనివారం సాయంత్రం హఠాత్తుగా గుండెపోటుకు గురయ్యాడు. వెంటనే అతన్ని నార్సింగిలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. మృతుడికి భార్య రోజాతో పాటు ఇద్దరు చిన్నారులున్నారు. బాలయ్య మృతితో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. ఆదివారం గ్రామంలో బాలయ్య అంత్యక్రియలు నిర్వహించారు.

ట్రాక్టర్ బోల్తా

డ్రైవర్‌కు గాయాలు

చిన్నకోడూరు(సిద్దిపేట): ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బావిలో పడి డ్రైవర్‌కు తీవ్ర గాయాలైన సంఘటన మండల పరిధిలోని మల్యాలలో ఆదివారం సాయంత్రం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం... ఆ గ్రామానికి చెందిన ఓ రైతు పాడుబడ్డ బావిని పూడ్చటానికి డ్రైవర్ అయిత శ్రీనివాస్(35) ట్రాక్టర్‌తో మట్టి పోస్తున్నాడు. ఈ క్రమంలో బావి వద్ద రివర్స్ చేసే క్రమంలో ట్రాక్టర్ బావిలో పడిపోయింది. దీంతో డ్రైవర్ శ్రీనివాస్‌కు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే అతన్ని స్థానికులు సిద్దిపేట జిల్లా ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు వెల్లడించారు.

పేకాట స్థావరంపై పోలీసుల దాడి

ఏడుగురు జూదరుల అరెస్టు



జూదరులను అరెస్టు చూపుతున్న పోలీసులు

నిజాంపేట్(మెదక్): నిజాంపేట్ మండలం రాంపూర్ శివారులో ఆదివారం పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేసి ఏడుగురు వ్యక్తులను అరెస్టు చేశారు. ఎస్‌ఐ ఆంజనేయులు కథనం ప్రకారం... రాంపూర్ గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారని పోలీసులకు నమ్మదగిన సమాచారం అందింది. వెంటనే పోలీసులు పేకాట ఆడుతున్న స్థావరంపై దాడి చేశారు. జూదం ఆడుతున్న కేశాల సిద్దిరాములు, పోన్నబోయిన అంజయ్య, పోన్నమోయిన నారాయణ, బోప్పారం రాజేశ్వరరావు, కుమ్మరి లింగం, జంగం రాము గౌడ్‌ను అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ.7,530 నగదు, మూడు సెల్‌ఫోన్లు, రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అదుపుతప్పిన కారు బోల్తా



బోల్తా కొట్టిన కారు

సిద్దిపేటఅర్బన్: అదుపుతప్పి కారు బోల్తా పడటంతో డ్రైవర్‌కు స్వల్ప గాయాలైన సంఘటన పట్టణంలోని వేములవాడ కమాన్ సమీపంలో ఆదివారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం... పట్టణంలోని దోబీగల్లికి చెందిన రాజేశ్ కారులో సిరిసిల్లా వైపు నుంచి సిద్దిపేట పట్టణానికి వస్తున్నాడు. ఈ క్రమంలో వేములవాడ కమాన్ సమీపంలోకి రాగానే కుక్క అడ్డం రావడంతో దాన్ని తప్పించే క్రమంలో కారు బోల్తా పడింది. దీంతో డ్రైవర్ రాజేశ్ స్వల్పంగా గాయపడ్డాడు. అతన్ని ప్రాథమిక చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు.

యువకుడి అదృశ్యం



సుమన్ (ఫైల్)

కొండాపూర్(సంగారెడ్డి): సంగారెడ్డి పట్టణంలో యువకుడు అదృశ్యమైన సంఘటన ఈ నెల 19న చోటు చేసుకుంది. సంగారెడ్డి టౌన్ సీఐ రామకృష్ణారెడ్డి కథనం ప్రకారం... మెద్చల్ జిల్లా దుండిగల్ మండలం గాగిల్లాపూర్ గ్రామానికి చెందిన గుండా సుమన్(34) రెండు సంవత్సరాలుగా సంగారెడ్డి పట్టణంలోని రైతుబజార్ పక్కన ఓ ఇంటిని అద్దెకు తీసుకుని... అందులో ఆర్‌కె ధమాక సెల్ పేరుతో బట్టల వ్యాపారం చేస్తున్నాడు. ఈ నెల 19న సుమన్ అతని తల్లిదండ్రులకు ఫోన్ చేసి సాయంత్రం ఇంటికి వస్తానని తెలిపాడు. రాత్రి వరకు ఇంటికి రాకపోవడంతో సుమన్ ఫోన్‌కు కాల్ చేయగా స్విచ్ ఆఫ్ అని వచ్చింది. షాపులో పని చేస్తున్న నిజాంకు ఫోన్ చేశారు. సుమన్ సాయంత్రమే వెళ్లాడని అతడు తెలిపారు. బంధువులు, చుట్టుపక్కల వారి వద్ద వెతికినా సుమన్ ఆచూకీ లభించలేదు. ఆదివారం సుమన్ తమ్ముడు గుండా నరేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వివరించారు. యువకుడి ఆచూకీ తెలిసిన వారు ఫోన్ 94909 17010, 08455–276333లో సంప్రదించాలన్నారు.

తుక్కాపూర్ సొరంగంలో ప్రమాదం

- ఒకరి మృతి
- ఇద్దరికి గాయాలు

తొగుట(దుబ్బాక): తుక్కాపూర్ సొరంగంలో బ్లాస్టింగ్ చేస్తుండగా పైనుంచి రాళ్లు కూలి వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. తొగుట ఎస్‌ఐ రంగ కృష్ణ కథనం ప్రకారం... కేరళ రాష్ట్రానికి చెందిన వెంటి కుంజిమెన్ (50) కొంత కాలంగా మల్లన్నసాగర్ సొరంగం తవ్వకాల్లో డ్రిల్లర్‌గా పని చేస్తున్నాడు. రోజుమాదరిగా శనివారం మధ్యాహ్నం సొరంగంలో డ్రిల్లింగ్ చేస్తుండగా పైనుంచి పెద్ద బండరాళ్లు అతనిపై పడ్డాయి. దీంతో వెంటి కుంజిమెన్ మృతి చెందాడు. అతని సహాయకులు అనిల్ కుమార్, శివుడు(కేరళ వాసులు)కు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వారిని చికిత్స కోసం తరలించారు. ప్రాజెక్టు సహాయ మేనేజర్ వేమూల పవన్ కుమార్ ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సిద్దిపేటకు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ వివరించారు.

కడుపునొప్పి బాధతో వివాహిత ఆత్మహత్య

జగదేవ్‌పూర్(గజ్వేల్): కడుపు నొప్పి బాధను భరించలేక వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని వట్టిపల్లి గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. ఎస్‌ఐ వీరన్న కథనం ప్రకారం... ఆ గ్రామానికి చెందిన భానుకు గత ఏడాది బచ్చన్నపేట మండలం సాల్వాపూర్ గ్రామానికి చెందిన అనిత(22)తో వివాహం జరిగింది. భాను తన భూమిలో వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. అనిత కొన్ని నెలల నుంచి కడుపు నొప్పితో బాధపడుతోంది. ఆదివారం ఉదయం భరించలేని కడుపు నొప్పి రావడంతో అనిత పురుగుల మందు తాగి కింద పడిపోయింది. కుటుంబ సభ్యులు గమనించి వెంటనే ఆమెను గజ్వేల్ ఆసుపత్రికి తరలిస్తున్న క్రమంలో అలిరాజ్‌పేట గ్రామ సమీపంలోకి రాగానే మృతి చెందింది. అనిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఎస్‌ఐ వీరన్న కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు.

వర్షానికి కూలిన ఇల్లు

- నిరాశ్రయులైన కుటుంబం
- ఆదుకోవాలని వేడుకోలు

సిర్గాపూర్(నారాయణఖేడ్): మండలంలోని ఖాజాపూర్ గ్రామంలో శుక్రవారం, శనివారం కురిసిన వర్షం దాటికి ఇల్లు కూలింది. స్థానికుల కథనం ప్రకారం... ఆ గ్రామానికి చెందిన గైని రాములు ఇల్లు శుక్రవారం, శనివారం కురిసిన వర్షానికి కూలిపోయింది. దీంతో ఆ కుటుంబం బంధువుల దగ్గర తలదాచుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. ఇంట్లోని రెండు క్వింటాళ్ల బియ్యం, 4 క్వింటాళ్ల వరిధాన్యం, పప్పుధాన్యాలు నీళ్లలో తడిసిపోయినట్లు రాములు భార్య ఇందమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు రూ.35 వేల ఆస్తి నష్టం జరిగిందని చెప్పారు. ప్రభుత్వం స్పందించి తమ కుటుంబాన్ని ఆదుకోవాలని రాములు కోరారు.



కూలిన ఇల్లు వద్ద రాములు తదితరులు

వాతావరణం

రానున్న 24 గంటల్లో పశ్చిమ తీరం, తెలంగాణలో అక్కడక్కడ, దక్షిణ చత్తీస్‌గఢ్‌లలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురవచ్చు. తూర్పు రాజస్థాన్, ఆంధ్రప్రదేశ్, ఉత్తర తమిళనాడు, ఒడిశా, మధ్య, ఈశ్యాన భారతంలో అక్కడక్కడ ఓ మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉంది.

సిద్దిపేట వాతావరణం

గరిష్టం కనిష్టం
26.0°/24.0°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	35.7	24.8
కోల్‌కతా	32.9	26.7
బెంగళూరు	26.5	21.0
ముంబై	29.8	25.2
చెన్నై	32.9	25.8

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
కాకినాడ	33.1/26.7	విజయవాడ	30.9/26.0
అనంతపురం	33.1/24.1	శ్రీకాకుళం	30.8/26.6
చిత్తూరు	33.0/26.2	విజయనగరం	30.8/26.6
తిరుపతి	33.0/26.2	కరీంనగర్	30.8/25.5
విశాఖపట్నం	31.8/27.6	గుంటూరు	30.4/25.0
నెల్లూరు	31.8/26.1	నిజామాబాద్	30.4/23.7
ఆదిలాబాద్	31.8/25.6	వరంగల్	30.3/25.0
నల్లగొండ	31.2/25.0	మహబూబ్‌నగర్	30.3/23.0
ఒంగోలు	31.1/26.6	హైదరాబాద్	30.2/23.0
కడప	31.1/25.0	రంగారెడ్డి	30.2/23.0
ఏలూరు	31.0/26.8	కర్నూలు	30.1/23.1
రాజమండ్రి	31.0/26.8	ఖమ్మం	29.8/21.6
తాడేపల్లిగూడెం	31.0/26.8	మెదక్	29.1/21.2

బుల్లితెర


www.sakshi.com

SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.45	నిరీక్షణ
ఉ.07.00	నంద్యాల జడ్జిమెంట్
ఉ.07.30	నంద్యాల జడ్జిమెంట్
ఉ.09.00	నంద్యాల జడ్జిమెంట్
ఉ.09.30	నంద్యాల జడ్జిమెంట్
ఉ.10.00	నంద్యాల జడ్జిమెంట్
ఉ.10.30	నంద్యాల జడ్జిమెంట్
మ.12.00	నంద్యాల జడ్జిమెంట్
మ.02.30	డాక్టర్స్ టైమ్
సా.04.30	మార్గం
సా.05.00	స్పీడ్ న్యూస్
సా.05.30	ఉర్దూ న్యూస్
సా.06.30	పండగ వేళ
రా.07.30	పొలిటికల్ కారిడార్
రా.08.00	ఫోర్త్ ఎస్టేట్
రా.09.00	న్యూస్ 360
రా.09.30	మ్యాగజైన్ స్టోరీ


టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 ప్రేమకు స్వాగతం
ఉ.09.30 శివశంకర్
మ.12.00 కార్తికేయ
సా.06.00 లడ్డూబాబు
రా.09.00 పంజా



మూవీస్ నౌ
ఉ.10.00 ఏలియన్స్ ఇన్ ద ఎటిక్
ఉ.11.50 రష్ అవర్ 3
సా.04.45 డాన్ ఆఫ్ ద డెడ్
సా.06.45 థోర్
రా.09.00 ద కంజ్యూరింగ్



హెచ్‌బీవో
ఉ.06.00 జోనా హెక్స్
ఉ.10.52 ద డార్క్ నైట్
మ.01.23 ఐపీ మ్యాన్ 3
సా.05.00 ద అకౌంటెంట్
రా.10.49 ద హ్యాంగోవర్-2



స్టార్ మూవీస్
ఉ.06.56 టర్బో
ఉ.08.47 ఇండిపెండెన్స్ డే
మ.01.22 చైనీస్ జోడియాక్
మ.03.46 ద అవెంజర్స్
సా.06.42 గూస్‌బమ్స్



మా మూవీస్
ఉ.07.00 ఆడవాళ్లే అలిగితే
ఉ.09.00 సోగ్గాడు
మ.12.00 షాపింగ్ మాల్
సా.05.00 నమో వెంకటేశ
రా.09.00 దేవరకొండ వీరయ్య



జీ క్లాసిక్
ఉ.06.17 కాళీచరణ్
ఉ.09.21 జిగ్రీ దోస్త్
మ.12.36 హైసీయత్
రా.07.00 కుందన్
రా.09.00 శేష్‌నాగ్

తిరుమల సమాచారం

తిరుమలలో ఆదివారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 27 కంపార్టుమెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు	–	ఖాళీ లేవు
రూ.50 గదులు	–	ఖాళీ లేవు
రూ.100 గదులు	–	ఖాళీ లేవు
రూ.500 గదులు	–	ఖాళీ లేవు

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ	–	ఖాళీ లేవు
వసంతోత్సవం	–	ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం	–	ఖాళీ లేవు

సోమవారం ప్రత్యేక సేవ : విశేష పూజ



కొమురవెల్లి ఆలయ సమాచారం

మల్లికార్జునస్వామి ఆలయంలో ఆదివారం భక్తుల రద్దీ సాధారణం కంటే ఎక్కువగా ఉంది. భక్తులు మల్లికార్జునస్వామిని ఆలయ ముఖమండపం నుంచి అర్థమండపం ద్వారా స్వామి వారిని దర్శించుకున్నారు. మరికొంతమంది భక్తులు ప్రత్యేక దర్శనంలో మల్లన్నను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

నిత్య పూజలు:
ఆలయంలో తెల్లవారుజామున 4 నుంచి 4:30 వరకు స్వామి వారి మేలు కొలుపు (ఒగ్గు ప్రార్థన). 4:30 నుంచి 5 వరకు సుప్రభాతం. ఉ.5 నుంచి 6 వరకు స్వామివారికి తీర్థపు బిందె తెచ్చుట (రుద్రాభిషేకం). మ.12కు మహానివేదన (ద్వారబంధనం). ఉ.6 నుంచి రాత్రి 7 వరకు దైవదర్శనం. రాత్రి 7:30 స్వామి వారికి నిత్యాభిషేకం. రాత్రి 8:30 నిమిషాలకు ద్వార బంధనం.

ఆర్జిత సేవలు:
ఉ.6 నుంచి ఉ.10 వరకు అభిషేకాలు, ఉ.9 నుంచి సా.6 వరకు వాహనాల పూజలు, ఉ.10:30 నుంచి స్వామి వారి నిత్యకల్యాణం,
రాత్రి 8 గంటలకు ఒగ్గు ప్రార్థన (పవళింపు సేవ).

ఆలయంలో సోమవారం గదుల సమాచారం:
రూ.300 గదులు 72 ఖాళీగా ఉన్నాయి,
రూ.600 గదులు 28 ఖాళీగా ఉన్నాయి.
దేవస్థాన కార్యాలయ ఫోన్: 08710–226201
ఈఓ రామకృష్ణారావు ఫోన్: 94910 00652
గదుల విచారణ ఇన్‌చార్జి అధికారి
పోచయ్య ఫోన్: 95537 83488





Padi-Panta

సేంద్రియ వ్యవసాయమేదీ?

- కనిపించని సేంద్రియ ఎరువులు
- అవగాహన కల్పించని అధికారులు
- తగ్గని రసాయన ఎరువుల వాడకం
- రసాయన ఎరువులు ప్రమాదం అంటున్న వైద్యులు

కోహెడరూరల్(హుస్నాబాద్): రైతన్నలను అప్పుల ఊబిలోకి లాగుతున్న వాటిలో రసాయన ఎరువులు ప్రధానమైనవి. ఈ పరిస్థితిని గమనించిన ప్రభుత్వాలు.. వ్యవసాయ పరిశోధకులు సేంద్రియ ఎరువులు వేసిన సాగుతో మేలు జరుగుతుందని చెబుతున్నారు. రైతుల్లో కొంత మేర మార్పు కనబడుతున్నా ఆశించిన స్థాయిలో రైతులు సేంద్రియ వ్యవసాయం వైపు రైతన్నలు మొగ్గ చూపడం లేదు. సేంద్రియ వ్యవసాయంపై అధికారులు సరైన అవగాహన కల్పించకపోవడంతో వీటిపై రైతులు దష్టిసారించడం లేదు. ప్రస్తుతం మందు లేని పంట లేదు.. అహార ధాన్యాల నుంచి కూరగాయల వరకు అన్నీ రసాయన మందులతో పండించినవే. రసాయన ఎరవుల వాడకంతో అనతికాలంలోనే లేనిపోని రోగాలు వస్తున్నాయి. దీన్ని దష్టిలో ఉంచుకుని ప్రభుత్వాలు సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సాహిస్తున్నాయి. కానీ క్షేత్రస్థాయిలో సరైన ప్రచారం లేకపోవడంతో మండలంలోని రైతులు ఈ విధానం తెలియదంటున్నారు.కోహెడ మండలంలో అన్ని గ్రామాల్లో రసాయన ఎరువులతో సాగు చేసే వారి సంఖ్యే ఎక్కువగా ఉంటుంది. రసాయన ఎరువులతో ఏటా పెట్టుబడులు పెరిగి.. ఆశించిన స్థాయిలో దిగుబడులు రావడం లేదు. ఈ సమస్య నుంచి రైతులు బయటపడేందుకు సేంద్రియ ఎరువుల వినియోగం ఒక్కటే మార్గం.. అలాంటి వ్యవసాయం ఊసే కరువైంది. సేంద్రియ ఎరువుల తయారీ విధానం, వినియోగంవల్ల కలిగే ప్రయెజనాలపై రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించడంలో మండల వ్యవసాయ అధికారులు పూర్తిగా విఫలమయ్యారు. రసాయన ఎరువుల వాడకంతో భూసారం తగ్గుతోంది. సరైన దిగుబడులు రావడం లేదు. మరోవైపు సేంద్రియ ఎరువులు వేస్తే చీడపీడల బెడద తప్పడంతోపాటు తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు పొందవచ్చు. వ్యవసాయంలో సరైన సలహాలు, సూచనలు ఇస్తున్నామని అధికారులు చెబుతున్నా.. ఆచరణలో అందుకు భిన్నంగా ఉంది. దీంతో రైతులు పంటకు సోకిన రోగాలను ఏ దశలో ఏ మందులు వాడాలో తెలియక.. వ్యాపారులు ఇచ్చే చౌకబారు, నాణ్యత లేని ఎరువులు, నకిలీ మందులు వాడుతూ నష్టపోతున్నారు. సేంద్రియ ఎరువులు కూరగాయల సాగు, ఆరుతడి పంటలకు ఎంతో ఉపయోగపడుతాయి. సేంద్రియ ఎరువులతో పండించిన పంటలు ఆరోగ్యానికి సైతం మంచివని డాక్టర్లు సూచిస్తున్నారు.



పత్తి పంటకు రసాయన మందు పిచికారీ చేస్తున్న రైతు



తయారీ విధానం..

సేంద్రియ ఎరువుల తయారీ విధానం ప్రకతి సిద్ధంగా ఉంటుంది. ఆకులు, అలములు, చెత్త, చెదారంతో సేంద్రియ ఎరువు తయారు చేసుకోవచ్చు. ముందుగా తమకు ఆవసరమున్న కుండీలు ఏర్పాటు చేసుకుని ముడిసరుకును సేకరించి కొంతవరకు నీటిలో వేసి దాదాపు 45 రోజులు నిల్వ ఉంచితే సేంద్రియ ఎరువు తయారవుతుంది.

తెల్వకనే మందులు వాడుతున్నం..

సార్లు సేంద్రియ ఎరువులు ఎట్ల తయారు చేసుడో సెప్పలే. వాటితోని ఎట్లంటి ఉపయోగాలు ఉంటాయో కూడా నాకు తెల్వదు. తెల్వకనే రసాయన మందులు (మసాలాలు) వాడుతున్న. మా ఊర్లో వ్యవసాయ సార్లు చైతన్యయాత్ర, రైతుసదస్సుల పేరుతో ఏదో మొక్కుబడిగా వచ్చి ఎల్లిపోయింద్రు.

– బీనవేణి కనుకవ్వ, రాంచంద్రాపూర్

అవగాహన కల్పించాలి..

సేద్రియ ఎరువులు వివిధ గ్రామాల రైతులకు వివరిస్తే రసాయన ఎరువుల జోలికి వెళ్లకుండా సేంద్రియ ఎరువుల వైపు మొగ్గు చూపుతారు. ఆ దిశగా వ్యవసాయ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలి. అప్పుడే రైతు రసాయన ఎరువుల జోలికి వెళ్లకుండా ఉంటుంది.

– రాజయ్య, రైతు, శ్రీరాములపల్లి



చికెన్ (సుగుణ)

స్కిన్	స్కిన్‌లెస్
125	145

భవిష్యం

మేషం: పనులు సకాలంలో పూర్తి. సంఘంలో ఆదరణ. దూరప్రాంతాల నుంచి కీలక సమాచారం. భూలాభాలు. వృత్తి, వ్యాపారాలలో ఒత్తిడులు తొలగుతాయి.

వృషభం: చిన్ననాటి స్నేహితులను కలుసుకుని ఉత్సాహంగా గడుపుతారు. సేవలకు గుర్తింపు రాగలదు. ఆకస్మిక ధన, వస్తులాభాలు. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు హోదాలు.



మిథునం: మిత్రులతో మాటపట్టింపులు. ధనవ్యయం. పనులు ముందుకు సాగవు. ప్రయాణాలు వాయిదా. వ్యాపారాలు సాదాసీదాగా ఉంటాయి. ఉద్యోగులకు వివాదాలు.

కర్కాటకం: రుణయత్నాలు. ప్రయాణాలలో అవాంతరాలు. బంధువులతో విభేదాలు. అనుకోని ఖర్చులు. ఆరోగ్యభంగం. వృత్తి, వ్యాపారాలలో గందరగోళం.

సింహం: పరిస్థితులు అనుకూలిస్తాయి. సంఘంలో గౌరవం పెరుగుతుంది. ఆసక్తికర సమాచారం. ఇంటాబయటా అనుకూలం. వృత్తి, వ్యాపారాలలో నూతనోత్సాహం.

కన్య: కుటుంబసభ్యులతో స్వల్ప వివాదాలు. ఆర్థిక లావాదేవీలు మందగిస్తాయి. శ్రమాధిక్యం. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు నిరాశాజనకంగా ఉంటుంది.

తుల: పలుకుబడి పెరుగుతుంది. ఆస్తిలాభ సూచనలు. ప్రముఖులతో పరిచయాలు. బాకీలు వసూలవుతాయి. వ్యాపారాలలో కొత్త పెట్టుబడులు. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు.

వృశ్చికం: కొన్ని పనులు వాయిదా వేస్తారు. ఆర్థిక లావాదేవీలు మందకొడిగా సాగుతాయి. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో కొన్ని మార్పులు.

ధనుస్సు: పలుకుబడి పెరుగుతుంది. ఆర్థిక పరిస్థితి మెరుగ్గా ఉంటుంది. సన్నిహితుల నుంచి శుభవార్తలు. వ్యాపారాలు లాభిస్తాయి. ఉద్యోగులకు సంతోషకర సమాచారం.

మకరం: నూతన ఉద్యోగప్రాప్తి. చిన్ననాటి మిత్రుల కలయిక. కీలక నిర్ణయాలు. వ్యవహారాలలో విజయం. వ్యాపారాలు, ఉద్యోగాలలో అనుకూలత.

కుంభం: పనుల్లో ప్రతిబంధకాలు. రాబడికి మించిన ఖర్చులు. అనారోగ్యం. కుటుంబ సభ్యులతో విభేదాలు. వ్యాపారాలు నత్తనడకన సాగుతాయి. ఉద్యోగులకు పనిఒత్తిడులు.

మీనం: కుటుంబసభ్యులతో వైరం. శ్రమ పడ్డా ఫలితం కనిపించదు. అనారోగ్యం. ఆలయాలు సందర్శిస్తారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో నిరాశాజనకంగా ఉంటుంది.

– సింహంభట్ల సుబ్బారావు



బెజ్జంకి(నర్సాపూర్): బెజ్జంకి మండలం చిలాపూర్‌లో బోరు పంపులు పనిచేయక నీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. గ్రామంలోని మూడు చేతిపంపులూ పనిచేయడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9866553321

9 రోజులు.. నవరూపాలు

- వినాయకుడికి విశేష పూజలు
- పార్వతీమాత ఫ్యామిలీ యూత్ ప్రత్యేకత
- పట్టణవాసుల్లో విశేష ఆదరణ

సిద్దిపేట జోన్: రోజుకో వైవిధ్యంతో నవరాత్రులు జరిగినన్ని రోజులూ సిద్దిపేట పట్టణ ప్రజల దృష్టిని విశేషంగా ఆకర్షించేది పార్వతిమాత ఫ్యామిలీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపం. అందరిలా కాకుండా వినూత్నంగా నవరాత్రులు నిర్వహిస్తూ ప్రత్యేక గుర్తింపును పొందారు ఇక్కడి నిర్వాహకులు. సిద్దిపేట పట్టణంలోని కమాన్ దిగువ ప్రాంతంలో పార్వతీమాత ఆలయ సమీపంలోని కాలనీ వాసులు 2015లో ఫ్యామిలీ యూత్ అసోసియేషన్ ఏర్పాటు చేశారు. సుమారు రెండు వందల కుటుంబాలు అసోసియేషన్ ద్వారా ఏటా వినాయక చవితి వేడుకలు వైభవంగా నిర్వహిస్తారు. ఈయేడు కూడా వినాయక చవితి వేడుకలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. తొలి రోజు భక్తిశ్రద్ధలతో లక్ష బిల్వార్చన నిర్వహించి స్వామివారిని అందంగా అలంకరించారు. రెండో రోజు స్వామి వారి సన్నిధిలో పుస్తకాలు, పెన్నులు ఉంచి పూజలు చేస్తారు. అనంతరం రకరకాల నైవేద్యాలు సమర్పిస్తారు. ఆదివారం పెన్నులు, పుస్తకాలు, చప్పన్ బోగ్ నైవేద్యాలు స్వామికి సమర్పించి విశిష్ట పూజలు నిర్వహించారు.



లక్ష బిల్వార్చనలో గణేశుడు

- మూడోరోజు మంగళవారం వెజిటబుల్ గణేశుడిగా స్వామి దర్శనమిస్తాడు. పండ్లు, కూరగాయలలో గణేశుడి విగ్రహాన్ని అలంకరిస్తారు.
- నాలుగోరోజు జరిగే లక్ష పుష్పార్చన అత్యంత విశేషమైనది. మంగళవారం పుష్పార్చన వైభవంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు.
- ఐదో రోజు స్వామివారికి ప్రీతిపాత్రమైన గరికలతో ప్రత్యేక పూజలు చేశారు. లక్ష గరికలతో ప్రత్యేకంగా అలంకరించి విశిష్ట పూజలు చేస్తారు.
- ఆరో రోజు స్వామి విగ్రహాన్ని కొత్త కరెన్సీ నోట్లతో అందంగా అలంకరించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గతేడాది ఆరు లక్షల రూపాయలతో స్వామివారిని అలంకరించారు.
- వచ్చే నెల ఒకటో తేదీన ఏడోరోజు సామూహిక కుంకుమార్చనలు నిర్వహిస్తారు. కార్యక్రమంలో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొంటారు. అనంతరం స్వామివారికి ప్రత్యేకాలంకరణ చేస్తారు.
- ఎనిమిదో రోజు అన్నపూజ నిర్వహించనున్నారు.
- చివరి రోజు స్వామివారికి అత్యంత ప్రీతిపాత్రమైన ఉండ్రాళ్లతో మహా నైవేద్యం సమర్పిస్తారు.

తైక్వాండో పోటీలు ప్రారంభం

సిద్దిపేట ప్రశాంత్‌నగర్: విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలని జిల్లా ఎస్సీ కార్పొరేషన్ అభివృద్ధి అధికారి చరణ్‌దాస్ సూచించారు. ఆదివారం స్థానిక మినీ స్టేడియంలో పట్టణ స్థాయి తైక్వాండో పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. తైక్వాండో ఆత్మరక్షణతో పాటు శారీరక, మానసిక వికాసానికి దోహదం చేస్తుందన్నారు. అండర్ 14, 17 విభాగాల్లో పలువురు క్రీడాకారులు తలపడ్డారు. అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రాచకొండ శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు రామ్మోహన్, జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్ పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం

సిద్దిపేట జోన్: సిద్దిపేట 32వ వార్డులో భారత్ సేన యూత్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని కౌన్సిలర్లు చిప్ప ప్రభాకర్, బర్ల మల్లికార్జున్, బ్రహ్మం, శ్రీకాంత్ గౌడ్ శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో నరేశ్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

ప్రాజెక్ట్‌ల నిర్మాణానికి ప్రజల మద్దతు

ప్రతి పక్షాల రద్దాంతం అర్థరహితం

సిద్దిపేటఅర్బన్: ప్రాజెక్ట్‌ల నిర్మాణానికి అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా మద్దతు తెలుపుతున్నారని సిద్దిపేట ఆత్మకమిటీ డైరెక్టర్ కనకమల్లయ్య అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ జిల్లాలో కాళేశ్వరంపై పర్యావరణ అభిప్రాయ సేకరణకు ప్రజలు, రైతులు పెద్దసంఖ్యలో హాజరై ప్రాజెక్ట్‌లు కట్టాలని కోరారన్నారు. ప్రాజెక్ట్‌లు కడితేన మన ప్రాంతం సస్యశ్యామలం అవుతుందని ప్రజలు కోరుకుంటే ప్రతిపక్షాలు మాత్రం రైతులను రెచ్చగొట్టి తమ ఉనికి కోసం నిరసనలు, రాస్తారోకోలు చేయడం సిగ్గుచేటన్నారు. గోదావరి నీళ్లు సిద్దిపేటకు తెచ్చేందుకు మంత్రి హరీశ్‌రావు భగీరథ ప్రయత్నం చేస్తున్నారన్నారు. మంచి పనికి మద్దతు తెలుపాల్సింది పోయి రెచ్చగొట్టే రాజకీయాలు చేయడం పనికి మాలిన రాజకీయమన్నారు. ప్రతిపక్షాల తీరు మారకపోతే రాబోయే రోజుల్లో ప్రజలే వారికి బుద్ధి చెబుతారన్నారు. ఈ సమావేశంలో మిట్టపల్లి పీఏసీఎస్ డైరెక్టర్ కిట్టుగౌడ్ పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలపై పోరు

చిన్నకోడూరు(సిద్దిపేట): విద్యారంగ సమస్యలపై ఏబీవీపీ ఆధ్వర్యంలో నిరంతరం పోరాటాలు చేస్తామని ఏబీవీపీ జిల్లా నాయకుడు నారాయణరావుపేట లింగం అన్నారు. ఆదివారం చిన్నకోడూరులో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల హామీలను పూర్తిగా విస్మరిస్తోందన్నారు. కేజీ టు పీజీ ఉచిత విద్య ఇప్పటికీ అమలు కావడం లేదని విమర్శించారు. విద్యాహక్కు చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. సాంఘీక సంక్షేమ వసతి గృహాల్లో సమస్యలతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఖాళీగా ఉన్న పోస్టులు వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో..

పాపన్న జయంతిని అధికారికంగా నిర్వహించాలి

చేర్యాల(సిద్దిపేట): బహుజన విప్లవ యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని సర్వాయి పాపన్న గౌడ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం చేర్యాలలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బూరగోని శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీపీ మేడిశెట్టి శ్రీధర్, జిల్లా కన్వీనర్ నర్సింహులు, మండలాధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ ట్యాంక్ బండ్‌పై పాపన్న విగ్రహం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు రవిచందర్‌గౌడ్, రామస్వామిగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, నర్సింగరావు, నాయకులు కనకయ్యగౌడ్, చంద్రయ్యగౌడ్, అరుణ్‌కుమార్‌గౌడ్, సుదర్శన్‌గౌడ్, గోపాల్‌గౌడ్, సత్యనారాయణ గౌడ్, సత్యనారాయణగౌడ్, రాంచంద్రం, కృష్ణ, టీఆర్‌ఎస్ యూత్ అధ్యక్షుడు శివగారి అంజయ్య, యాదయ్య పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

వార్డు సమస్యలు పరిష్కరించాలి

చేర్యాల(సిద్దిపేట): చేర్యాల మండలం ఆకునూరులోని రెండో వార్డులో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలి. వార్డులో ముఖ్యంగా డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక పోవడంతో మురుగు నీరు రోడ్లపై ప్రవహిస్తోంది. సీసీ రోడ్లు, వీధి దీపాలు లేక వర్షాకాలం ప్రజలు బయటకు రావాలంటేనే జంకుతున్నారు. వెంటనే అధికారులు స్పందించి వార్డులో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి.



–నూనె జనార్దన్,
రెండోవార్డు, ఆకునూరు

సురేష్ రైనాను కలిసిన సిద్దిపేట క్రీడాకారుడు



సురేష్‌రైనాను కలిసిన సిద్దిపేట క్రికెట్ క్రీడాకారులు

సిద్దిపేటజోన్: సిద్దిపేటకు చెందిన క్రీడాకారుడు హైదరాబాద్‌లో ఇండియన్ క్రికెట్ క్రీడాకారుడు సురేష్ రైనాను కలిశాడు. సిద్దిపేట జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి మల్లికార్జున్, పవన్ తదితరులు కూడా రైనాను కలిసిన వారిలో ఉన్నారు.

సాంకేతిక పరిజ్ఞానాన్ని తెలిపేందుకు అవగాహన



కెమెరా గురించి వివరిస్తున్న సయ్యద్ అహ్మద్

సంగారెడ్డి టౌన్: ఫొటో, వీడియో గ్రాఫర్లకు పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని తెలియజేసేందుకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశామని ఫొటో, వీడియో గ్రాఫర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు కొండాపురం జగన్ అన్నారు. ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం జిల్లా ఫొటో, వీడియో గ్రాఫర్ల సంఘం ఆధ్వర్యంలో సంగారెడ్డి పట్టణంలోని బాలాజీ స్టూడియోలో జేవీసీ కంపెనీకి చెందిన కెమెరాల పని తీరుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, జనార్ధన్, వసి అహ్మద్, సభ్యులు రాజే ష్, ప్రభాకర్, షానవాజ్, సద్గురు, రాజేందర్, రవి, శేఖర్, తయ్యాబ్, జేవీసీ కెమెరా కంపెనీ ప్రతినిధి సయ్యద్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

పొలం గట్టు.. డబ్బు చెట్టు..

▶మొదటిపేజీ తరువాయి

పెంచుకునే నిమిత్తం ఉపాధి హామీ పథకం కింద అందించారు. వీటిని కూలీల చేత నాటించి, బిల్లులు చెల్లించారు. గతంలో నాటిన మొక్కలు ప్రస్తుతం ఏపుగా ఎదగగా, తాజాగా నాటినవి ఇటీవల కురిసిన వర్షాలతో పచ్చగా కళకళలాడుతున్నాయి. అలాగే ఆదాయ మార్గంగానూ మారుతున్నాయి. ఉదాహరణకు వంద టేకు మొక్కలు తన గట్టుపై ఒక రైతు నాటాడనుకుంటే, 15 ఏళ్లలో ఆ చెట్లపై రూ.10 లక్షల వరకు ఆదాయం సముపార్జించ వచ్చని అంచనా. పైగా వీటి సంరక్షణ, ఎరువులు రూపేణా పైసా కూడా ఖర్చు చేయనవసరం లేదు. సాగయ్యే పంటలకు అందించే నీళ్లు, ఎరువులే గట్టున ఉంటే ఈ చెట్లకూ అందుతుండటమే ఇందుకు కారణం.

అటవీ శాఖ అవగాహన..

టేకు మొక్కల పెంపకంపై జిల్లాలో రైతులకు అవగాహన కలిగించే యత్నాలు జరుగుతున్నాయి. హరిత హారంతో పాటుగా అటవీ శాఖ అధికారులు వీటిని అందిస్తున్నారు. అలాగే, గట్లపై టేకు మొక్కల పెంపకం వల్ల కలిగే ప్రయోజనాలపై అటవీ శాఖ అధికారులు రైతులకు అవగాహన కలిగిస్తున్నారు. ఈ క్రమంలోనే జిల్లాలో ఈ ఏడాది ఇప్పటి వరకు 3 వేల మందికి పైగా రైతుల పొలాల గట్లపై దాదాపు 7 లక్షల వరకు టేకు మొక్కలు నాటించారు.

పండ్ల తోటల గట్లపైనా..

నాబార్డు సహకారంతో సీడ్ స్వచ్ఛంద సంస్థ 'మా తోట' పథకం కింద గిరిజన రైతుల భూముల్లో 500 ఎకరాలలో పండ్ల తోటల పెంపకం చేపట్టింది. ఒక్కో రైతు చేత ఎకరం చొప్పున పండ్ల తోటలు సాగు చేయించి, వారి తోటల సరిహద్దు గట్లపై టేకు మొక్కలు నాటించింది. పండ్ల తోటలు ఏడేళ్లలో దిగుబడినిస్తే 15 ఏళ్లలో ఈ టేకు మొక్కల ద్వారా రూ.10 లక్షల వరకు అదనపు ఆదాయం సమకూరనుంది. ఇలా ఇప్పటి వరకు 108 మంది రైతుల పండ్ల తోటల సరిహద్దు గట్లపై 8 వేల టేకు మొక్కలను ఈ సంస్థ నాటించింది. ఒక్కో రైతుకు 100 మొక్కల చొప్పున అందిస్తున్నారు.

సాగయ్యే పంటలకు నష్టం ఉండదు

నిజానికి పొలం గట్లపై టేకు మొక్కలు పెంచడం వల్ల ఆ చెట్లపై పక్షులు నివాసం ఏర్పాటు చేసుకొంటాయి. పంట గింజలను తిని నష్టం కలిగిస్తాయి. అలాగే, పునాస పంటలకు గట్లపై ఉండే చెట్ల నీడ వల్ల ఎదుగుదల లోపిస్తుంది. కాబట్టి



గట్లపై పెంచే చెట్ల విషయంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయ అధికారులు చెబుతున్నారు. ఎప్పటికప్పుడు చెట్ల కొమ్మలను ఆకులు లేకుండా చేయాలని, దీంతోపాటు కొమ్మలను కత్తిరించడం వల్ల కాండం బలిష్టంగా పెరుగుతుందని, ఫలితంగా సాగయ్యే పంటలకు నష్టం ఉండదని అంటున్నారు. ఇంకా, తొలగించిన ఆకులను పొలంలో వేసి మురుగబెట్టి దుక్కి దున్నడం వల్ల పంటలకు సేంద్రియ ఎరువుగానూ ఉపయోగపడుతుంది.

8 ఏళ్ల కింద 500 చెట్లు పెట్టిన..



మా తమ్ముడు ఆమెరికాలో ఉంటాడు. అక్కడ టేకు చెట్లు బాగా పెంచుతారని చెప్పడంతో నేనూ ఇక్కడ ప్రయత్నించా. 8 ఏళ్ల క్రితం రూ.40కి ఒక మొక్క చొప్పున 500 మొక్కలు కొని నాటాను. ఇప్పుడు ప్రతి చెట్టుపై రూ.8 వేల వరకు ఆదాయం లభిస్తోంది. మరో ఐదేళ్లలో రూ.50 లక్షల ఆదాయం వస్తుంది. గట్లపై చెట్ల పెంపకం వల్ల పంటలకొచ్చే నష్టమేమీ లేదు. పంటల సాగు సమయంలో కొమ్మలను తీసివేస్తే ఎదిగే పంటపై నీడ పడదు.

– ఇటికాల సదయ్య, మీర్జాపూర్

200 మొక్కలు నాటిన..



మామిడి తోట చుట్టూ నా కొడుకు టేకు మొక్కలు తెచ్చి పెట్టిండు. 200 మొక్కలు పెడితే 20 మొక్కలు సచ్చిపోయి 180 చెట్లు మిగిలినయి. ఇప్పటికి 9 సంవత్సరాలయ్యింది. మరో ఆరేళ్లు ఆగితే రూ.18 లక్షల వరకు వస్తాయని అధికారులు చెబుతుండ్రు. చూడాలి ఎంత వత్తదో...

– గంగధారి దుర్గయ్య, చౌటపల్లి

రైతులకు అదనపు ఆదాయం

రైతులు పొలం గట్లపై టేకు మొక్కలు పెంచుకోవడం వల్ల పంటకు ఎలాంటి ఇబ్బందీ ఉండదు. పైగా ఉపాధి హామీ పథకంలో రైతులకు ఉచితంగా మొక్కలు ఇచ్చి కూలీల చేత నాటిస్తున్నాం. చెట్లను కొట్టేటప్పుడు మాత్రం అటవీ శాఖ అనుమతి తీసుకోవాలి.

– శ్యాంసుందర్‌రావు, అటవీశాఖ అధికారి

మూడేళ్ల పాటు నిర్వహణ ఖర్చులు



జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో టేకు మొక్కలను రైతులకు ఉచితంగా ఇచ్చి, కూలీల చేత నాటిస్తాం. తర్వాత మూడేళ్ల పాటు మొక్కల సంరక్షణకు రూ.190 చొప్పున చెల్లిస్తాం. రైతు పెట్టిన మొక్కలలో 50 శాతం బతికితేనే నిర్వహణ ఖర్చులు చెల్లిస్తాం. టేకు మొక్కల పెంపకవ వల్ల రైతులకు అదనపు ఆదాయం లభిస్తుంది.

– వేణుమాధవ్, ఏపీఓ

కేతకీ పాలకమండలి ఏర్పాటు ఎప్పుడో?




కేతకీ సంగమేశ్వర స్వామి ఆలయం

ఝరాసంగం రూరల్(జహీరాబాద్): మన రాష్ట్రంతో పాటు కర్ణాటక, మహారాష్ట్రల్లో కేతకీ సంగమేశ్వరస్వామి ఆలయ విశిష్టతకు ప్రత్యేక స్థానం ఉంది. సంవత్సరానికి కేతకీ ఆలయం ఆదాయం దాదాపు రూ.3 కోట్లు వస్తుండటంతో ఇక్కడి చైర్మన్ పదవి ఎంపికకు ప్రధాన్యత సంతరించుకుంటోంది. ఈ ఆలయ ధర్మకర్తల నియామకం కోసం గత సంవత్సరం ఆగస్టు 18వ తేదీన నోటిఫికేషన్ విడుదల చేశారు. దరఖాస్తు చేసుకున్న 50 మంది పూర్తి వివరాలు, వారి అలవాట్లు, ప్రవర్తన, కేసులు తదితర అంశాలను ఎండోమెంట్ అధికారులు, పోలీసులు దర్యాప్తు చేసి సంగారెడ్డిలోని అసిస్టెంట్ కమిషనర్ కార్యాలయం నుంచి హైదరాబాద్‌లోని దేవదాయ ధర్మదాయ శాఖ ప్రధాన కార్యాలయానికి పంపించారు.

14 మందితో పాలక మండలి

ధర్మకర్తల పాలక మండలిలో 14 మందిలో ఒకరిని చైర్మన్‌గా ఎన్నుకుంటారు. గత ప్రభుత్వ హయాంలో 9 మందితో పాలక మండలిని ఏర్పాటు చేశారు. టీఆర్‌ఎస్ ప్రభుత్వం మరో ఐదు మందిని పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో 33 శాతం మహిళలను ధర్మకర్తలుగా నియామించాలని ప్రభుత్వం ఉత్తర్వులో పేర్కొంది. జనరల్, బీసీ, ఎస్సీ, ఎస్టీలకు పాలక మండలిలో చోటు లభించనుంది. పాటు కర్ణాటక, మహారాష్ట్రలో కేతకీ సంగమేశ్వర స్వామి ఆలయం పేరుగాంచింది. అభివృద్ధిలో మాత్రం ఆలయం వెనుకబడింది. పాలక మండలి లేక పోవడంతో కార్యనిర్వహణాధికారి ఇష్టారాజ్యంగా నిర్వహిస్తున్నారనే ఆరోపణలున్నాయి. లక్షలాది రూపాయలు పక్కదారి పడుతున్నా అధికారులకు, పాలకులకు తెలిసినా ఏ మాత్రం పట్టించుకోవడం లేదని తెలుస్తోంది. గదులు, పూజలు, లడ్డు, పూలిహోరా, వాహనాల పార్కింగ్‌లకు ఎలాంటి రసీదులు లేకుండానే అడ్డగోలుగా అమ్ముకుంటున్నట్లు స్థానికులు పేర్కొంటున్నారు. ఆలయం ఎదుట వంతెన నిర్మాణం, దుకాణాల సముదాయం, గ్రానైట్ ఫ్లోరింగ్, మహిళా భక్తులకు మూత్రశాలలు, మరుగుదొడ్ల నిర్మాణం, కొబ్బరికాయల టెండర్, వాహనాల పార్కింగ్ టెండర్, ఆన్‌లైన్ వ్యవస్థ లేక ఆలయ అభివృద్ధి కుంటుపడుతోంది.



సింగూరు నుంచి నీటి కేటాయింపులు (టీఎంసీల్లో)

'సింగూరు' సంక్షిప్తంగా..

ఆయకట్టు : **40** వేల ఎకరాలు

ప్రయోజనం పొందే మండలాలు : **4** (పుల్కల్, అందోలు, సదాశివపేట, మునిపల్లి)

44 గ్రామాలకు ప్రయోజనం

కాల్వల పొడవు : **197** కి.మీ.

ఎడమ కాలువ పొడవు : **24.15** కి.మీ

ప్రధాన కాలువ పొడవు : **24.10** కి.మీ



సింగూరు పరవళ్లు

40 ఏళ్ల తర్వాత.. 40 వేల ఎకరాలకు.. - కాళేశ్వరం ద్వారా మరో 35వేల ఎకరాలకు నీరు

సంగారెడ్డి నుంచి కల్వల మల్లికార్జున్‌రెడ్డి :

ఉమ్మడి మెదక్ జిల్లా మీదుగా 120 కిలో మీటర్ల పొడవునా ప్రవహిస్తున్న గోదావరి ఉపనది మంజీరాపై 1976లో 'సింగూరు ప్రాజెక్టు' నిర్మించారు. మంజీర పరీవాహక ప్రాంతంలో నీటి పారుదల రంగాన్ని అభివృద్ధి చేసే లక్ష్యంతో ఈ ప్రాజెక్టు చేపట్టారు. నిజాం హయాంలో నిర్మితమైన ఘణపూర్, నిజాంసాగర్ పరిధిలోని ఆయకట్టును స్థిరీకరించడం కూడా ప్రాజెక్టు లక్ష్యాల్లో ఒకటి. ప్రాజెక్టు పూర్తయినా సాగునీటి కాలువలు తవ్వకుండా.. హైదరాబాద్ జంట నగరాల తాగునీటి అవసరాల కోసం ప్రాజెక్టు నీటిని వినియోగించారు. సింగూరు ప్రాజెక్టు నుంచి 40 వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు 1980 అక్టోబర్ 31న జీఓ 455ను విడుదల చేశారు. అయితే సాగునీరు ఇచ్చే దిశగా అప్పటి ప్రభుత్వాలు ఎలాంటి ప్రయత్నాలు చేయలేదు.

వైఎస్ చేతుల మీదుగా..!

సింగూరు నీళ్లను సాగునీటి అవసరాలకు విడుదల చేయాలని ఉమ్మడి మెదక్ జిల్లాలో పలు ఆందోళనలు జరిగాయి. ఎన్నికల హామీలో భాగంగా నాటి ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖరరెడ్డి 2006 జూన్ 7న రూ.88.99 కోట్ల అంచనాతో కాలువల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. దీంతోపాటుగా ఎత్తిపోతలకు రూ.32.68 కోట్లు కలుపుకుని మొత్తంగా 121.67 కోట్లు అవసరమవుతాయని అంచనా వేశారు. తొలి తెలంగాణ ప్రభుత్వంలో నీటి పారుదల శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన టి.హరీశ్‌రావు చొరవతో కాలువల పనులు పూర్తి కాగా.. ప్రస్తుతం గేట్ల మరమ్మతు పనులు పూర్తి కావొచ్చాయి.

తొలిసారిగా పంట పొలాలకు...

ప్రాజెక్టు చరిత్రలో తొలిసారి గత ఏడాది యాసంగిలో కాలువలు, చెరువుల ద్వారా పంట పొలాలకు నీటిని విడుదల చేశారు. ఈ ఏడాది కూడా నాలుగు మండలాల్లోని 44 గ్రామాల పరిధిలో 40వేల ఆయకట్టుకు నీరు అందించడం లక్ష్యంగా నీటిని విడుదల చేశారు. వరి, జొన్న, మొక్కజొన్న, కూరగాయల సాగుతో రైతుల ముఖాల్లో ఆనందం కనిపిస్తోంది. ఉపాధి వేటలో హైదరాబాద్ వలస వెళ్లిన కుటుంబాలు తిరిగొస్తున్నాయి. సింగూరు జలాశయంలో గతేడాది 59.06లక్షల చేప పిల్లలను వదిలారు.




'సింగూరు' ప్రత్యేకత

గోదావరికి ఉపనది అయిన మంజీరా నదిపై పుల్కల్ మండలం సింగూరు వద్ద 29.91 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యంతో 1976లో ఈ ప్రాజెక్టు నిర్మించారు. రూ.29.95 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన ఈ ప్రాజెక్టు నిర్మాణ వ్యయం పూర్తయ్యే నాటికి రూ.130 కోట్లకు చేరింది. ఎర్త్‌డ్యాం, స్పిల్‌వే, పవర్ హౌస్ నిర్మాణం పూర్తయిన తర్వాత.. 1999లో తొలిసారిగా ప్రాజెక్టులో పూర్తి స్థాయిలో నీటిని నిల్వ చేశారు. ఆ తర్వాత మంజీరాపై పుల్‌కుర్తి, సింగూరు వద్ద వంతెనలు నిర్మించారు. ఎర్త్‌డ్యాం మొత్తం పొడవు 7.11 కి.మీ.. గేట్లకు ఎడమవైపున 3.993 కిలోమీటర్లు, కుడివైపున 3.120 కిలోమీటర్ల పొడవు ఉంటుంది. 327 మీటర్ల పొడవున ఉన్న రాతి కట్టడంపై 17 గేట్లను ఏర్పాటు చేశారు.

ఐదేళ్లలో సింగూరు ఇన్‌ఫ్లో, ఔట్‌ఫ్లో (మిలియన్ ఘనపుటడుగుల్లో)

సంవత్సరం	ఇన్‌ఫ్లో	ఔట్‌ఫ్లో
2012-13	6,082	11,639
2013-14	27,516	8,798
2014-15	4,122	87,600
2015-16	2,061	5,854
2016-17	1,05,987	88,798



అత్యధిక జిల్లాల్లో జోరుతగ్గిన హరితహారం.. ఇప్పటికీ 'లక్ష్యం'లో సగమే పూర్తి

సూర్యాపేట నుంచి నాగరాజు కాకోళ్ల :

హరితహారం అనుకున్నంత వేగంగా సాగడం లేదు. మూడో విడత లక్ష్యంలో కేవలం 58 శాతం మాత్రమే పూర్తయింది. ఈ విడతలో అన్ని జిల్లాల్లో 37.90 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకోగా హైదరాబాద్ సహా 30 జిల్లాల్లో ఇప్పటివరకు 22.17 కోట్ల మొక్కలనే నాటగలిగారు. ఖమ్మం జిల్లాలో లక్ష్యం మేర మొక్కలు నాటగా సంగారెడ్డి జిల్లా హరితహారంలో బాగా వెనుకబడి ఉంది.

రాష్ట్ర వ్యాప్తంగా 24 శాతం మేర ఉన్న అటవీ విస్తీర్ణాన్ని 33 శాతానికి పెంచేందుకు హరితహారం కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ప్రభుత్వం.. మొత్తంగా 230 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకుంది. అటవీ ప్రాంతంలో 100 కోట్ల మొక్కలు, మరో 130 కోట్ల మొక్కలు పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో నాటాలని నిర్ణయించారు. మొదటి విడతలో 15.86 కోట్లు, రెండో విడతలో 31.67 కోట్ల మొక్కలను నాటారు.

లక్ష్యంలో 50 శాతమే..

సూర్యాపేట, మహబూబాబాద్, పెద్దపల్లి, నాగర్‌కర్నూల్, సిద్దిపేట, వనపర్తి, మహబూబ్‌నగర్, మెదక్, వికారాబాద్, నిర్మల్, భూపాలపల్లి, గద్వాల, సంగారెడ్డి జిల్లాల్లో ఇచ్చిన లక్ష్యంలో 50 శాతంలోపు మొక్కలు మాత్రమే నాటారు.


ఇంకా 15 కోట్ల మొక్కలు

ఇంకా 42 శాతం మొక్కలు.. అంటే 15.73 కోట్ల మొక్కలు నాటాల్సి ఉంది. సెప్టెంబర్ వరకు వర్షాకాలం పూర్తవుతుంది. అప్పటిలోగా మిగతా 15.73 కోట్ల మొక్కలు నాటడంలో అధికార యంత్రాంగం సఫలం అవుతుందా లేదా అనేది వేచి చూడాలి.


"వర్షాభావం కారణంగా డిసెంబర్ మాసాంతం వరకు మొక్కలు నాటే కార్యక్రమం కొనసాగించే అవకాశాలు ఉన్నాయని అటవీశాఖ అధికారులు చెబుతున్నారు.

హరితహారంలో ఖమ్మం జిల్లా తర్వాత జనగామ, ఆదిలాబాద్, కొత్తగూడెం, మేడ్చల్, నిజామాబాద్, మంచిర్యాల, సిరిసిల్ల, కరీంనగర్, రంగారెడ్డి జిల్లాలు ముందు వరుసలో ఉన్నాయి.

హరితహారం కార్యక్రమం ముందుకు సాగకపోవడానికి తీవ్ర వర్షాభావ పరిస్థితులే కారణంగా తెలుస్తోంది. రెండో విడతలో నాటిన చాలా వరకు మొక్కలు పరిరక్షణ లేక ఎండిపోయిన విషయం తెలిసిందే."



మూడో విడతలో ఇప్పటివరకు నాటిన మొక్కల శాతం | మొత్తం 31 జిల్లాల్లో నాటాల్సిన మొక్కల శాతం



13 50 శాతం లోపు మొక్కలు నాటిన జిల్లాలు రాష్ట్రంలో 13 ఉన్నాయి.

17 రాష్ట్రంలో 17 జిల్లాల్లో 50 శాతానికిపైగా మొక్కలు నాటారు.

హరితహారంలో వెనుకబడిన కొన్ని జిల్లాలు..

జిల్లా	లక్ష్యం	నాటినవి (లక్షల్లో)
సిద్దిపేట	200.00	78.29
వనపర్తి	80.00	41.10
మహబూబ్‌నగర్	200.00	59.77
మెదక్	130.00	70.94
వికారాబాద్	125.00	45.82
నిర్మల్	100.00	33.12
భూపాలపల్లి	115.00	72.40
గద్వాల	80.00	53.47

నేనూ రైతు బిడ్డనే..

నాకెంతో ఆనందంగా.. గర్వంగా ఉంది..

'సాక్షి' ఇంటర్వ్యూలో దాశరథి రంగాచార్య సాహిత్య పురస్కార గ్రహీత డాక్టర్ జయప్రకాశ్



డాక్టర్ దాశరథి రంగాచార్య దంపతులతో జయప్రకాశ్ (ఫైల్)



మహాప్రస్థానం గ్రంథాన్ని చదువుతున్న జయప్రకాశ్

రేగోడ్(మెదక్): నాడు అన్నదాతలకు రెక్కాడనిదే డొక్కాడని పరిస్థితి. పొద్దంతా కష్టం చేసినా ప్రతిఫలం దక్కేది కాదు. వేల రూపాయలు పెట్టబడులు పెట్టినా.. దిగుబడులు తగ్గడమే కాదు.. మద్దతు ధర కూడా వచ్చేది కాదు. తన తల్లిదండ్రులు పడుతున్న కష్టాలను చూసి వారికి చేదోడు వాదోడుగా నిలిచాడో వ్యక్తి.. తాను ఇప్పుడో గొప్ప రచయిత..

మహబూబ్‌నగర్ జిల్లా పెద్దకొత్తపల్లి మండలంలోని దేవుని తిర్మాలాపురం గ్రామానికి చెందిన డాక్టర్ వన్నోజ్ జయప్రకాశ్ తన గ్రామంలోనే పదో తరగతి పూర్తి చేసుకుని హైదరాబాద్ నగరానికి బయలుదేరాడు. పెద్దమ్మ, పెద్దనాన్నల ప్రోత్సాహంతో ముందుకు సాగాడు. ఎన్నో కష్టాలను ఓర్చుకుని తెలుగు పీజీటీగా ఉద్యోగ బాధ్యతలు స్వీకరించాడు. ఎన్నో వ్యాసాలు, కథలు, నవలలు రాశాడు. ఈ క్రమంలోనే డాక్టర్ జయప్రకాశ్‌కు సుప్రసిద్ధ రచయిత దాశరథి రంగాచార్య సాహిత్య పురస్కారం దక్కింది. ఈ పురస్కారాన్ని ఈనెల 24న సాయంత్రం హైదరాబాద్ బాగ్‌లింగంపలిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ సాహిత్య అకాడమీ అధ్యక్షుడు డాక్టర్ నందిని సిధారెడ్డి నుంచి ఆయన అందుకున్నారు. సుప్రసిద్ధ రచయిత డాక్టర్ దాశరథి రంగాచార్య స్మారక పురస్కారం దక్కడం రైతు బిడ్డగా తనకు ఎంతో ఆనందంగా ఉందని 'దాశరథి రంగాచార్య స్మారక పురస్కార గ్రహీత, డాక్టర్ వన్నోజ్ జయప్రకాశ్ ఆదివారం 'సాక్షి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

సాక్షి : మీ పూర్తి పేరు?

జేపీ : డాక్టర్ వన్నోజ్ జయప్రకాశ్

సాక్షి : మీ అమ్మానాన్న ఏం చేస్తుంటారు?

జేపీ : అమ్మా నాన్న అలివేలు, వేణుగోపాల్. నాకు ఓ తమ్ముడు, ఓ చెల్లి ఉంది. మాది పేద రైతు కుటుంబం.

ఐదెకరాల భూమి ఉంది. చిన్న వయస్సులో పంటలు బాగా పండేవి. కానీ ఆ తర్వాత పంటలు సరిగా పండ లేదు. పదో తరగతి వరకు నేనూ వ్యవసాయం పనులు చేశాను.

సాక్షి : మీరు ఎంత వరకు చదువుకున్నారు?

జేపీ : మాది మహబూబ్‌నగర్ జిల్లా పెద్దకొత్తపల్లి మండలంలోని దేవుని తిర్మాలాపురం గ్రామం. మా గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో, మండల కేంద్రమైన కొత్తపల్లిలో ఉన్నత విద్యను పూర్తి చేశా. హైదరాబాద్‌లోని చారిత్రాత్మకమైన తెలంగాణ సారస్వత పరిషత్తు ప్రాచ్యకళాశాలలో తెలుగు ప్రత్యేక అంశంగా ఇంటర్ నుంచి ఎంఏ కళాశాల విద్యను అభ్యసించా. సారస్వత పరిషత్‌లోనే తెలుగు పండిత శిక్షణ పూర్తి చేశా. ఆ తర్వాత 'డాక్టర్ దాశరథి రంగాచార్య సాహిత్య జీవిత ప్రస్థానం' అనే అంశంపై పరిశోధనా వ్యాసాన్ని సమర్పించి ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రాచ్యవిభాగం నుంచి డాక్టరేట్ పట్టా పొందాను.

సాక్షి : మీరు సాహిత్యంపై అభిమానం పెంచుకోవడానికి కారణాలు?

జేపీ : హైదరాబాద్‌లోని పరిషత్ సాయం కళాశాలలో చదువును పూర్తి చేశా. తెలుగు ప్రత్యేక అంశంగా చదువు కొనసాగించడం.. సారస్వత పరిషత్‌లో క్రమం తప్పకుండా తెలుగు సాహితీవేత్తల ప్రసంగాలు వినడం.. తెలుగు సాహిత్యానికి నిలయమైన విశాలాంధ్ర ప్రచురణాలయంలో తెలుగు సాహిత్యాన్ని చదవడం.. కవులను.. రచయితలను స్వయంగా కలుసుకుని మాట్లాడడం వంటి అంశాలు సాహిత్యంపై నేను అభిమానం పెంచుకోవడానికి కారణమయ్యాయి. నాడు విశాలాంధ్ర ప్రచురణాలయం సంపాదకవర్గంలో ఉన్న డాక్టర్ ఏటుకూరి ప్రసాద్, ఆచార్య ఎస్వీ సత్యనారాయణ, ఆచార్య కేతువిశ్వనాథరెడ్డి వంటి రచయితల నుంచి స్ఫూర్తితోనే పరిశోధన వైపుగా అడుగులు వేశాను. వ్యాసాలు, కథలు, కవితలు రాస్తున్నాను.

సాక్షి : మీకున్న అనుభవాలతో సాహిత్యంలో ఇంకెవరినైనా ప్రోత్సహిస్తున్నారా?

జేపీ : సాహిత్యంలో నాకున్న అనుభవంతో నా మిత్రులకు పీహెచ్‌డీ పరిశోధనలు చేసేందుకు ప్రోత్సహిస్తున్నాను. పరిశోధక మిత్రులకు వచ్చే సందేహాలను తీరుస్తూ.. నాకు తెలిసినంతలో మార్గనిర్దేశం చేస్తున్నాను.

సాక్షి : సాహిత్యంలో మీరు చేసిన కృషి ఏంటి?

జేపీ : డాక్టర్ దాశరథి రంగాచార్య సాహిత్య జీవిత ప్రస్థానం పరిశోధన గ్రంథాన్ని రాశాను. దీన్ని విశాలాంధ్ర ప్రచురణాలయం వారు విప్లవం నుంచి వేదం వరకు పేరుతో ప్రచురించారు. దాశరథి రంగాచార్య మరణించిన తర్వాత ఆయనకు అక్షర నీరాజనాలు అర్పిస్తూ 'దాశరథి రంగాచార్య నవలల పరిచయం–పరిశీలన, అనే గ్రంథాన్ని ప్రచురించాను. తెలుగు మహాసభల సందర్భంగా తెలుగు అకాడమి వారికి దాశరథి రంగాచార్య మోనోగ్రాఫ్‌ను రాశాను. ఆ తర్వాత వివిధ దినపత్రికలు, టీవీ చానళ్లలో పనిచేశాను.

సాక్షి : సాహిత్యంపరంగా మీకున్న అర్హతలు ఏంటి?

జేపీ : ఎంఏ తెలుగు, పీహెచ్‌డీ, తెలుగు పండిత శిక్షణ పూర్తి చేశాను. జాతీయ అర్హత పరీక్షలో పాసయ్యాను.

సాక్షి : మీ జీవితం ఎలా సాగింది?

జేపీ : మాకున్న కొద్దిపాటి భూమిలో పొద్దంతా పనిచేసినా.. మాకు సరిపోయేంత పని ఉండేది కాదు. ఉన్నత విద్య అనంతరం గ్రామం నుంచి అందరూ హైదరాబాద్‌కు వెళుతుండే వారు. నేనూ హైదరాబాద్ వచ్చేశా. ఇబ్బందులను అలవాటుగా చేసుకుని కాలం గడిపేవాళ్లం.

సాక్షి : మీ జీవితంలో మరిచిపోలేని ఏదైనా సంఘటన ఉందా?

జేపీ : పీహెచ్‌డీ రావడం నాకు గొప్ప విషయం. చాలామందికి రాదు. నా చిన్న వయస్సులో సాధించుకోవడం, గొప్పగొప్ప వాళ్లను కలిసే భాగ్యం కలిగింది. మీడియాలో పనిచేస్తున్నప్పుడు కూడా ఆనందంగా ఉండేది.

సాక్షి : మీరు ఈ స్థాయికి రావడానికి ఎవరి ప్రోత్సాహం లభించింది.

జేపీ : కష్టపడి చదివాను. స్వయంకృషి పట్టుదలతో ఎదిగాను. నేను ఈ స్థాయికి రావడానికి పెద్దమ్మలు, పెద్దనాన్నల ప్రోత్సాహం ఎంతో ఉంది. వాళ్లు లేనిది నేను లేను.

సాక్షి : సుప్రసిద్ధ రచయిత దాశరథి రంగాచార్య స్మారక పురస్కారం రావడంతో మీరు ఏవిధంగా ఫీలవుతున్నారు?

జేపీ : నాకు గుర్తింపు రావడం ఎంతో ఆనందంగా ఉంది. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో స్వయంగా డాక్టర్ దాశరథి రంగాచార్య పాల్గొన్నారు. ఎన్నో నవలలు రాసి ఈ తరం వారికి అందించారు. ఇలాంటి గొప్ప వ్యక్తి పేరుతో పురస్కారం రావడం ఆనందంగా ఉంది. ఆయన మార్గంలో నడిచేందుకు కృషి చేస్తాను.



సుప్రసిద్ధ రచయిత దాశరథి రంగాచార్య స్మారక పురస్కారాన్ని తెలంగాణ సాహిత్య అకాడమీ అధ్యక్షుడు డాక్టర్ నందిని సిధారెడ్డి నుంచి అందుకుంటున్న డాక్టర్ జయప్రకాశ్ (ఫైల్)

కళకళలాడుతున్న సింగూరు



సింగూరు ప్రాజెక్టులో నీటిమట్టం 521.5 మీటర్లు

పుల్‌కల్(అందోల్): గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో సింగూరు ప్రాజెక్టులో క్రమంగా నీటిమట్టం పెరుగుతోంది. ఇప్పటివరకు కురిసిన వర్షంతో ప్రాజెక్టులోకి వచ్చే వరద నీరంతా ఈ జిల్లాకు చెందిన వివిధ ప్రాంతాలదే కావడంతో పెద్దమొత్తంలో వరదనీరు చేరలేదు. తాజాగా శనివారం కర్నాటక నుంచి నీటి ప్రవాహం మొదలైంది. శనివారం ఒక్క రోజే 10.820 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చింది. ప్రస్తుతం ప్రాజెక్టులో 521.450 నీటిమట్టానికి చేరింది. 19.90 టీఎంసీల నీటిమట్టం ఉంది. మరో రెండు రోజులు భారీ వర్షాలతో పాటు ఎగువప్రాంతం నుంచి వరదనీరు ఉధృతంగా రావడంతో రెండు మూడు రోజుల్లో ప్రాజెక్టులోకి మరో ఐదు టీఎంసీల నీరు వచ్చే అవకాశం ఉందని ప్రాజెక్టు డీఈ బాలగణేశ్ తెలిపారు.



సింగూరు ప్రాజెక్టులోకి పెరుగుతున్న నీటి మట్టం

ఏక దంతాయ.. బహురూపాయ..

విభిన్న రూపాలతో ప్రత్యేకంగా వివిధ రంగులతో అలంకరించిన మండపాల్లో భక్తులు ప్రతిష్ఠించిన వినాయకుడి విగ్రహాలు ఉమ్మడి మెదక్ జిల్లా ప్రజలను ఆకట్టుకుంటున్నాయి. పర్యావరణ పరిరక్షణ కోసం పరితపించే భక్తులు గణపతి ప్రతిమలను తమ తమ మండపాల్లో నెలకొల్పారు. మూడో రోజూ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

– 'సాక్షి' నెట్‌వర్క్



సంగారెడ్డి ఐబీ గెస్ట్‌హౌస్ ఎదుట యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో..



జహీరాబాద్ టౌన్: జహీరాబాద్ పట్టణంలోని ఆర్యనగర్‌లో పూజలందుకుంటున్న భారీ వినాయకుడు



నర్సాపూర్: ఛత్రపతి యువసేన సంఘం సభ్యులు ప్రతిష్ఠించిన వినాయకుడు

జహీరాబాద్ టౌన్: రాచన్నపేట వినాయకుడి సన్నిధిలో తెలంగాణ తల్లి విగ్రహం





సంగారెడ్డిలోని గంజ మైదాన్‌లో వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో 18 అడుగుల వినాయకుడు



సంగారెడ్డి ఫలపరిశోధన కేంద్రం ఎదుట



దుబ్బాకరూరల్: దుబ్బాకలో శ్రీరామసేన యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి విగ్రహం



నారాయణఖేడ్: శాస్త్రీనగర్‌లో విభిన్న రూపుడు

ప్రకృతికి దగ్గరగా ఉండమన్నది నీ పూజ..
ఫల, పుష్ప, పత్రాదుల పూజకి అదే అర్థం..
కృత్రిమ రసాయనాల సమ్మేళనం.. నీ ప్రతిమ నిర్మాణం
స్వచ్ఛ జలాలను చేస్తున్నారు కలుషితం..
ముందుతరాలకు మిగులుస్తున్నారు.. ప్రదూషిత పర్యావరణం..




పటాన్‌చెరు టౌన్: సింఫనీ హోమ్స్‌లో మట్టి వినాయకుడు



నారాయణఖేడ్: బజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విగ్రహం




మెదక్‌రూరల్: మెదక్‌లో ఫ్రెండ్స్ యూత్ మట్టి గణపతి




కోలిగడ్డ హనుమాన్ ఆలయంలో..



ముత్యాలమ్మ ఆలయ గణేశ్ మండలి



బారాహిమామ్‌లోని బ్రహ్మంగారి ఆలయంలో..



చమన్‌లోని హనుమాన్ ఆలయంలో..

అర్ధాకలితో అలమటిస్తున్న విద్యార్థులు

- ఉప్మాలో పురుగులు
- కుళ్లిన కూరగాయలు
- వార్డెన్ల ఇష్టారాజ్యం
- హాస్టల్ విద్యార్థులకు శాపం
- పట్టించుకోని అధికారులు





మెదక్ బీసీ వసతి గృహంలో పెట్టిన ఉప్మాలో పురుగులు, ఆవేదన వ్యక్తం చేస్తున్న విద్యార్థులు(ఫైల్)

మెదక్‌జోన్: నిరుపేద విద్యార్థులకు వసతి గృహాలే దేవాలయాలు. వార్డెన్ల కక్కుర్తితో సరైన భోజనం అందక విద్యార్థులు అర్ధాకలితో అలమటిస్తున్నా పట్టించుకునే వారే కరువయ్యారనే ఆరోపణలున్నాయి. ఓ వసతి గృహంలో ఇటీవల పురుగుల ఉప్మాతో టిఫిన్ పెట్టారు. మరో వసతి గృహంలో కుళ్లిన కూరగాయాలు, విద్యార్థులకు చాలీచాలని భోజనం పెట్టి వారి కడుపులు మాడ్చుతున్నారు. ఇటీవల జరిగిన ఈ రెండు సంఘటనలు వసతి గృహాల్లో పేద విద్యార్థుల కష్టాలకు అద్దం పడుతున్నాయి. మెదక్ జిల్లా కేంద్రంలోని బీసీ వసతి గృహంలో విద్యార్థులకు ఇటీవల ఉదయం పూట పెట్టిన ఉప్మాలో పురుగులు వచ్చాయి. విద్యార్థులు బీసీ విద్యార్థి సంఘం నాయకులకు సమాచారం అందించారు. విద్యార్థి సంఘం నాయకులు సంబంధిత జిల్లా అధికారికి సమాచారం ఇచ్చినా ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. హవేళిఘణాపూర్ మండల కేంద్రంలోని బీసీ గురుకుల పాఠశాలలో సైతం కుళ్లిన కూరగాయలు, చాలీచాలని మెనూతో విద్యార్థులకు బోజనం పెడుతుండటంతో అర్ధాకలితో అలమటిస్తున్నారు. కుళ్లిన కూరగాయలతో భోజనం పెట్టడంతో చాలా మంది విద్యార్థులు తమ ఇళ్ల నుంచి తెచ్చుకున్న పచ్చళ్లతో భోజనం చేస్తున్నారని తెలిసింది. విషయం తెలుసుకున్న టీజీవీపీ విద్యార్థి నాయకులు జిల్లా బీసీ సంక్షేమశాఖ అధికారికి తెలియజేశారు. జిల్లా అధికారి హాస్టల్‌కు చేరుకొని సంబంధిత వార్డెన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ వార్డెన్ స్థానంలో మరో వ్యక్తిని నియమిస్తామని అధికారి తెలిపారు. వార్డెన్లు స్థానికంగా ఉండకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని విద్యార్థి సంఘాల నాయకులు ఆరోపించారు. అక్రమాలకు పాల్పడే వార్డెన్లపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

టీఆర్‌ఎస్ ప్రభుత్వం హయాంలో

45 సహకార బ్యాంకుల ఏర్పాటు

ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎంపీ ప్రభాకర్‌రెడ్డి

చేగుంట(తూప్రాన్): టీఆర్‌ఎస్ ప్రభుత్వం ఏర్పాటైన మూడేళ్లలో రాష్ట్రంలో 45 సహకార బ్యాంకులను ఏర్పాటు చేసినట్లు మెదక్ ఎంపీ కొత్తప్రభాకర్‌రెడ్డి తెలిపారు. మండలంలోని ఇబ్రహీంపూర్‌లో రూ.10 లక్షల ఎంపీ నిధులతో నిర్మించిన సహకార సంఘ భవనాన్ని ఆదివారం స్థానిక ఎమ్మెల్యే రామలింగారెడ్డితో కలిసి ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలిపారు. సహకార బ్యాంకులన్నీ ప్రస్తుతం లాభాల బాటలోనే ఉన్నాయని అన్నారు. టీఆర్‌ఎస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలని కోరారు. ఎమ్మెల్యే రామలింగారెడ్డి మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గం టీఆర్‌ఎస్ హయాంలోనే అభివృద్ధి జరుగుతోందన్నారు. ఇబ్రహీంపూర్ గ్రామంలో నిర్మించిన సహకార భవనానికి ఆఫీస్, అదనపు నిర్మాణాలకు ఎమ్మెల్యే నిధులను మంజూరు చేసినట్లు తెలిపారు. త్వరలోనే రైతులకు పెట్టుబడి పథకం కింద ఎకరాకు రూ.4 వేలు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ నాగభూషణం, సహకార సంఘం చైర్మన్ నారాయణరెడ్డి, జిల్లా సహకార అధికారి, డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశం, ఏఎంసీ చైర్మన్ సుజాత, నాయకులు రాజేందర్‌రెడ్డి, మంచుకట్ల శ్రీను, టీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ నిర్మాణం కుట్రలో భాగమే

మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి



మెదక్‌జోన్: కనీసం స్థానిక మీడియాకు సమాచారం లేకుండా కుట్రలో భాగంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ భవనం నిర్మించేందుకు స్థానిక ఎమ్మెల్యే శంకుస్థాపన కోసం సిద్ధం కావడం విడ్డూరంగా ఉందని మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి ఆరోపించారు. ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఆర్డీఓ కార్యాలయం ప్రాంగణంలోని శిథిలావస్థకు చేరిన ఇరిగేషన్, ఫారెస్ట్, ఆర్డీఓ కార్యాలయాలను తొలగించి వాటి స్థానంలో కలెక్టరేట్ భవనాన్ని నిర్మించాలని మెజార్టీ జిల్లా ప్రజలతో పాటు ప్రతిపక్షాలు కోరుకుంటున్నాయని తెలిపారు. ఫారెస్ట్ కార్యాలయం ఆవరణలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నిర్మించేందుకు ఎవరికీ సమాచారం ఇవ్వకుండా రాత్రి వేళలో స్థానిక ఎమ్మెల్యే, డిప్యూటీ స్పీకర్ శంకుస్థాపనకు చర్యలు తీసుకోవడం విచారకరమన్నారు. కలెక్టరేట్ భవన నిర్మాణానికి స్థలం సరిపోదని కుట్ర చేసి... రాత్రి వేళలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు సిద్ధమయ్యారని ఆరోపించారు. మెజార్టీ జిల్లా ప్రజల కోరిక మేరకు ఆర్డీఓ కార్యాలయ ప్రాంగణంలోని శిథిల భవనాలను తొలగించి కలెక్టరేట్ భవనం నిర్మిస్తే అందరికీ అందుబాటులో ఉంటుందన్నారు. ఈ ప్రాంతంలో బస్సుడిపో, రైల్వేస్టేషన్, చర్చి, కోర్టు తదితర అతి ముఖ్యమైన ప్రదేశాలకు చేరువలో ఉంటుందన్నారు. కుట్ర చేసి కలెక్టరేట్ భవనాన్ని రాజ్‌పల్లి ప్రాంతంలో నిర్మిస్తామంటే మరో ఉద్యమం తప్పదని హెచ్చరించారు. ఇందుకోసం అన్ని పార్టీలతో కలిసి పోరాటం చేసేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.

టీఆర్‌ఎస్ నేతలకు సబ్సిడీ ట్రాక్టర్లా?

బీజేపీ కిసాన్‌మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సింహనాయుడు



సమావేశంలో మాట్లాడుతున్న కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సింహనాయుడు

మెదక్ రూరల్: ప్రభుత్వం రైతులకు అందించే వ్యవసాయ సబ్సిడీ ట్రాక్టర్లను టీఆర్‌ఎస్ నేతలకు అందించడం ఎంతవరకు సమంజసమని బీజేపీ కిసాన్‌మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సింహనాయుడు పేర్కొన్నారు. ఆదివారం మెదక్ జిల్లా కేంద్రంలోని మాయాగార్డెన్స్‌లో కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షుడు నందారెడ్డి ఆధ్వర్యంలో జిల్లాస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నర్సింహనాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి ఫసల్ బీమాకు రాష్ట్ర ప్రభుత్వం ఇన్సూరెన్స్ కంపెనీలకు తన వాటా చెల్లించకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. వచ్చే ఏడాది నుంచి రైతులకు ఇస్తామన్న ఎకరాకు రూ.4 వేలను ఈ ఏడాది నుంచే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు ఇవ్వాల్సిన వ్యవసాయ ట్రాక్టర్లను టీఆర్‌ఎస్ నాయకులు ఇవ్వడం బాధాకరమన్నారు. కేంద్రం విడుదల చేస్తున్న సంక్షేమ నిధుల గురించి రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడా ప్రస్తావించకపోవడం సరికాదన్నారు. కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు నందారెడ్డి మాట్లాడుతూ మెదక్ మండలంలోని కోంటూర్ చెర్వును హల్దీవాగు నుంచి లిఫ్ట్‌రిగేషన్ ద్వారా నింపుతామంటూ రెండుసార్లు సర్వేలు చేసి పనుల గురించి ప్రస్తావించకపోవడం బాధాకరమన్నారు. మెదక్ ప్రాంతానికే తలమానికంగా ఉన్న ఎన్డీఎస్ఎల్ ఫ్యాక్టరీని మూసివేసి అటు రైతులను, ఇటు కార్మికులను రోడ్డుపాలు చేశారన్నారు. ఎన్డీఎస్ఎల్‌ను పున:ప్రారంభించకపోతే రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టనున్నట్లు హెచ్చరించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గడ్డం శ్రీనివాస్, జాతీయ కౌన్సిల్ సభ్యుడు సుభాష్‌గౌడ్, బీజేవైఎం జిల్లా నాయకుడు విజయ్, జిల్లా ఇన్‌చార్జి లింగం, గోపాల్, రాజశేఖర్, శంకర్, శ్రీను, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

ధర్నా వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ



వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

మెదక్‌జోన్: మెదక్ జిల్లా కేంద్రంలోని చిల్డ్రన్స్‌పార్కు వద్ద టీసీపీఎస్ఈఏ ధర్నా వాల్‌పోస్టర్లను ఆసంఘం నాయకులు ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జిడ్డి ఎల్లం మాట్లాడుతూ కొత్త పెన్షన్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1న రాష్ట్ర వ్యాప్తంగా ధర్నా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఉద్యోగ, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు మంగ నర్సింలు, రాష్ట్ర కార్యదర్శి చేగూరి దేవరాజ్, పీఆర్టీయూ నాయకులు తాళ్ల శ్రీనివాస్, ఆంజనేయులు, నరేందర్, నర్సింలు వెంకటయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నేడు సర్టిఫికెట్ల అందజేత

వెల్దుర్తి(తూప్రాన్): మండల కేంద్రమైన వెల్దుర్తి ఉన్నత పాఠశాలలో సోమవారం పదో తరగతిలో మొదటి స్థానంలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ప్రైజ్‌మనీతో పాటు సర్టిఫికెట్లు అందజేయనున్నట్లు వీజెఎన్ ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టర్ మహేష్‌రెడ్డి తెలిపారు. తమ ఫౌండేషన్ ద్వారా ప్రతి సంవత్సరం జిల్లాలో ఐదు మండలాల్లోని ఉన్న ఉన్నత పాఠశాల టాపర్లకు బహుమతులు అందజేస్తున్నామని చెప్పారు. వెల్దుర్తి మండలం, జిల్లాలోని మెదక్, చేగుంట, చిన్నశంకరంపేట, రామాయంపేట మండలాల్లోని ఉన్నత పాఠశాలల్లో పదో తరగతిలో టాపర్లుగా నిలిచిన విద్యార్థులందరికీ వెల్దుర్తి ఉన్నత పాఠశాలలో సన్మానించి ప్రైజ్‌మనీ, సర్టిఫికెట్లు అందజేస్తామన్నారు. కార్యక్రమానికి జిల్లా ఎస్పీ చందనదీప్తి, డీఈఓ సరోజినీదేవి హాజరవుతున్నారని తెలిపారు.

నేటి ర్యాలీని జయప్రదం చేయండి



మాట్లాడుతున్న జాక్టో నాయకులు

మెదక్ మున్సిపాలిటీ: 'సీపీఎస్ అంతం- జాక్టో పంతం' పేరిట సోమవారం మెదక్ పట్టణంలో భారీ ఎత్తున నిర్వహించనున్న నిరసన ర్యాలీలో ఉపాధ్యాయులు పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఉపాధ్యాయ సంఘాల నాయకులు పేర్కొన్నారు. ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యాచరణ సమితి(జాక్టో) నాయకులు ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. ర్యాలీ అనంతరం డీఈఓకు వినతిపత్రం అందజేస్తామన్నారు. కార్యక్రమంలో ఆయా ఉపాధ్యాయ సంఘాల నాయకులు ప్రణిద్‌కుమార్, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఫొటో, వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం



మెదక్ మున్సిపాలిటీ: మెదక్ పట్టణంలోని ఫొటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. స్థానిక ద్వారకా గార్డెన్స్‌లో జరిగిన కార్యక్రమంలో పట్టణంలోని ఫొటో, వీడియో గ్రాఫర్లంతా పాల్గొన్నారు. నూతన కార్యవర్గాన్ని ఓటింగ్ పద్ధతిలో ఎన్నుకున్నారు. అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా ఏ.రామకృష్ణ, కార్యదర్శిగా ఆనంద్, కోశాధికారిగా శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా ప్రభుగౌడ్, చందు, అఖిల శ్రీనివాస్, చంద్రశేఖర్, నాగరాజు, నర్సింలు, ఈశ్వర్, వంశీ, గిరి, శ్రీనివాస్‌ను ఎన్నుకున్నారు.

కుంట కట్టకు గండి.. పొంచి ఉన్న ప్రమాదం



కట్టకు గండి పడిన దృశ్యం

హుస్నాబాద్‌రూరల్‌: మండలంలోని గాంధీనగర్‌ తక్కళ్లకుంటకు మిషన్‌ కాకతీయ 3వ విడతలో రూ.26 లక్షల వ్యయంతో కుంట మర్మమతు పనులు చేపట్టారు. సదరు కాంట్రాక్టర్‌ కట్టపై మట్టి పోయకుండానే ఉపాధి హామీలో కూలీలు చేసిన పనులకు మెరుగులు దిద్ది.. పనులు ముగించాడని గ్రామస్తులు బొనగిరి రాజు ఆదివారం ఆరోపించారు. కుంటకు నిర్మించిన తూము వద్ద కట్టకు గండిపడి భారీవర్షాలకు వరద నీళ్లు వస్తే కట్ట తెగిపోయే ప్రమాదం ఉందన్నారు. మామూలు వర్షాలకు కట్టకు అక్కడక్కడా గండ్లు పడ్డాయని వాటిని పునర్నిర్మాణం చేసి.. కట్ట గండ్లు పూడ్చేయాలని డిమాండ్‌ చేశారు.

449వ రోజుకు చేరిన వేములఘాట్‌ దీక్షలు



దీక్షలో కూర్చున్న వేములఘాట్‌ గ్రామస్తులు

తొగుట(దుబ్బాక): కొమురవెల్లి మల్లన్నసాగర్‌ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ వేములఘాట్‌ గ్రామస్తులు చేపట్టిన నిరసన దీక్షలు నేటితో 449వ రోజుకు చేరాయి. ఆదివారం నాటి దీక్షలో హెచ్‌.నవీన్‌, కె.భాను, జి.సాయి, బి.మహేష్‌ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ.. సిద్దిపేటలో నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణకు తమను రాకుండా అడ్డుకుని, టీఆర్‌ఎస్‌ నాయకులతో నిర్వహించడం దుర్మార్గమన్నారు. భూనిర్వాసితులకు న్యాయం చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్‌ చేశారు.

ధర్నా జయప్రదం చేద్దాం: టీపీటీఎఫ్‌



సమావేశంలో మాట్లాడుతున్న తిరుపతిరెడ్డి

సిద్దిపేట ఎడ్యుకేషన్‌: కాంట్రిబ్యూటరీ పెన్షన్‌ స్కీమ్‌ (సీపీఎస్‌) రద్దు కోసం సెప్టెంబర్‌ ఒకటో తేదీన కలెక్టరేట్‌ ఎదుట ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ధర్నాను విజయవంతం చేయాలని టీపీటీఎఫ్‌ జిల్లా అధ్యక్షుడు తిరుపతిరెడ్డి పిలుపునిచ్చారు. ఉపాధ్యాయ భవన్‌లో ఆదివారం నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. 2004 సెప్టెంబర్‌ ఒకటో తేదీ నుంచి వర్తింపచేయనున్న సీపీఎస్‌ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్‌ విధానాన్ని అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి, నాయకులు రాఘవేందర్‌రెడ్డి, సత్యనారాయణ, జానకిరాములు తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌ఎంపై చర్యలు తీసుకోవాలి

పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు అశోక్‌

సిద్దిపేట ఎడ్యుకేషన్‌: హుస్నాబాద్‌ ప్రభుత్వ బాలికల పాఠశాల హెచ్‌ఎం రవీందర్‌పై చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు అశోక్‌ ఒక ప్రకటనలో డిమాండ్‌ చేశారు. విద్యార్థులను కులం పేరుతో దూషిస్తూ.. మీకు చదువెందుకని చితక బాదుతున్నాడని ఆరోపించారు. పక్షం రోజుల క్రితం ఓ దళిత విద్యార్థిని చితకబాదినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం కేటాయించిన యూనిఫారాలను కాదని తాను నిర్ణయించిన దుస్తులనే కుట్టించుకోవాలని ఆంక్షలు విధిస్తున్నాడని తెలిపారు. వెంటనే ఉన్నతాధికారులు స్పందించి హెచ్‌ఎంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్‌ చేశారు.

కేసీఆర్‌ గారడీకి కాలం చెల్లింది



సభలో మాట్లాడుతున్న శ్రవణ్‌కుమార్‌రెడ్డి



కార్యక్రమానికి హాజరైన కార్యకర్తలు

- టీపీసీసీ కార్యదర్శి డాక్టర్‌ శ్రవణ్‌కుమార్‌రెడ్డి
- రాయపోలులో భారీగా యువగర్జన

రాయపోలు(దుబ్బాక): తెలంగాణ సీఎం కేసీఆర్‌ గారడీ మాటలకు ఇక కాలం చెల్లిపోయినట్లేనని, రానున్న ఎన్నికల్లో ఆయనను, టీఆర్‌ఎస్‌ పార్టీని ప్రజలు విశ్వసించబోరని తెలంగాణ పీసీసీ కార్యదర్శి, మెదక్‌ పార్లమెంటు కాంగ్రెస్‌ ఇన్‌చార్జి డా.శ్రవణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. రాయపోలులో ఆదివారం ఏర్పాటు చేసిన దుబ్బాక నియోజకవర్గస్థాయి యువగర్జన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఇంటికో ఉద్యోగం ఇస్తానని చెప్పి గద్దెనెక్కిన కేసీఆర్‌.. ఎన్ని ఉద్యోగాలిచ్చారో చెప్పాలన్నారు. కేవలం ఆయన కుటుంబంలోని నలుగురికి మాత్రమే రాజకీయ ఉద్యోగాలు వచ్చాయని ఆరోపించారు. కేసీఆర్‌ మాయమాటలకు మోసపోయిన ప్రజలు ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్‌ను కాదని, టీఆర్‌ఎస్‌కు పట్టం కట్టారని, కానీ ఆ ప్రజలకు సర్కారు చేసిందేమీ లేదన్నారు. అర్హులందరికీ డబుల్‌ బెడ్‌రూం ఇళ్లు నిర్మించి ఇస్తామని చెప్పిన ప్రభుత్వం మూడేళ్లలో ఎంతమందికి ఇళ్లు ఇచ్చారో జవాబు చెప్పాలన్నారు. ప్రభుత్వంలో హైదరాబాద్‌ నుంచి ఆదిలాబాద్‌ వరకు కేవలం నలుగురు వ్యక్తులపైనే పాలన కొనసాగుతోందని, కేబినెట్‌లోని ఒక్క మంత్రి కూడా కాంగ్రెస్‌ ప్రభుత్వంలోని మహిళా మంత్రులకు సాటిరారన్నారు. తెలంగాణ సాధించేందుకు పోరాటం చేసిన యువత, విద్యార్థులే రాబోయే ఎన్నికల్లో కేసీఆర్‌కు గుణపాఠం చెబుతారన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు గ్రామాలకు చెందిన వివిధ పార్టీలకు చెందిన యువకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. అంతకుముందుకు దౌల్తాబాద్‌, కోనాపూర్‌, గోవిందాపూర్‌, ఉప్పర్‌పల్లి, తిమ్మక్కపల్లి, రాయపోలు గ్రామాల్లో పార్టీ జెండాలను ఆవిష్కరించారు. అక్కడి నుంచి రాయపోలు వరకు బైక్‌ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ మెదక్‌ జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, దౌల్తాబాద్‌, రాయపోలు, తొగుట, చేగుంట మండల పార్టీల అధ్యక్షుడు దశరథరెడ్డి, రాజిరెడ్డి, లక్ష్మణ్‌గౌడ్‌, వెంకటరెడ్డి, నాయకులు మల్లారెడ్డి, భూపతిరావు, కిష్టారెడ్డి, దార సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సామూహిక సెలవులు పెడదాం: తపస్‌



మాట్లాడుతున్న తపస్‌ నేతలు

సిద్దిపేట ఎడ్యుకేషన్‌: ఏకీకృత సర్వీస్‌ రూల్స్‌కు రాష్ట్రపతి ఆమోదం లభించినందున ప్రభుత్వం వెంటనే నూతన సర్వీస్‌ రూల్స్‌ను రూపొందించి ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్‌) రాష్ట్ర కార్యదర్శి సింగోజు జనార్దన్‌ డిమాండ్‌ చేశారు. శిశుమందిర్‌లో ఆదివారం జరిగిన సంఘం జిల్లా కార్యవర్గ సమావేశానికి ఆయన హాజరయ్యారు. అనంతరం ఆయన మట్లాడుతూ.. సీపీఎస్‌ విధానంతో ఎంతోమంది ఉద్యోగుల కుటుంబాలు రోడ్డు పాలవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సంఘం జిల్లా అధ్యక్షుడు రిక్కల రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ.. కాంట్రిబ్యూటరీ పెన్షన్‌ స్కీమ్‌ను నిరసిస్తూ సెప్టెంబర్‌ ఒకటో తేదీన ఉపాధ్యాయులంతా సామూహిక సెలవుపెట్టి కలెక్టరేట్‌ ఎదుట జరగనున్న ధర్నాలో పాల్గొనాలన్నారు. దసరా పండుగలోగా రాష్ట్ర ప్రభుత్వం సీపీఎస్‌ను రద్దు చేయకపోతే దశల వారీగా ఉద్యమాలు, రిలే దీక్షలు ప్రారంభిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు వంగ నర్సిరెడ్డి, మహేందర్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్‌రెడ్డి, నవీన్‌, రవీందర్‌రెడ్డి, శ్రీకాంత్‌, వీరేశం, బాలభాస్కర్‌, రవి, శివకుమార్‌ తదితరులు పాల్గొన్నారు.

బూర విజయకు సన్మానం

ప్రశాంత్‌నగర్‌(సిద్దిపేట): సిద్దిపేట, జనగాం జిల్లా స్త్రీ,శిశు సంక్షేమశాఖ రీజినల్‌ కన్వీనర్‌ బూర విజయను ఆదివారం పద్మశాలి చేనేత తెలంగాణ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు సత్యనారాయణ మాట్లాడుతూ.. చేనేత కార్మికులకు అండగా ఉండాలని, పేదకార్మికులకు డబుల్‌ బెడ్‌రూం ఇండ్లు, పింఛన్‌ లేని వారికి పింఛన్లు ఇప్పించాలని కోరారు. కార్యక్రమంలో సత్యనారాయణ, తుమ్మ వెంకటేశం, రఘునందన్‌, బాలకిషన్‌, రాజు రవీందర్‌, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు అండగా ఉంటాం

టీఆర్‌ఎస్‌ కార్మిక విభాగం రాష్ట్ర కార్యదర్శి నర్సింలు



సమావేశంలో మాట్లాడుతున్న నర్సింలు

సిద్దిపేటఅర్బన్‌: అటవీశాఖలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్‌, కాంట్రాక్టు కార్మికులకు అండగా ఉంటామని టీఆర్‌ఎస్‌ కార్మిక విభాగం రాష్ట్ర కార్యదర్శి నర్సింలు స్పష్టం చేశారు. పట్టణంలోని పద్మశాలి భవనంలో ఆదివారం అటవీశాఖ కార్మికుల జిల్లా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఇన్‌చార్జి రూప్‌సింగ్‌తో కలిసి ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం కార్మికుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతోందన్నారు. 365 రోజులు పనిచేస్తున్న కార్మికులకు జీఓ.3 ప్రకారం వేతనాలు చెల్లించాలన్నారు. కొన్ని జిల్లాలో జీఓ.3 ప్రకారంగానే చెల్లిస్తున్నారని తెలిపారు. అధికశాతం జిల్లాలో రూ.6,500 వేతనాలు చెలిస్తున్నారన్నారు. కొందరు ఫారెస్ట్‌ అధికారులు ప్రభుత్వానికి సరైన నివేదిక ఇవ్వకుండా కార్మికుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారన్నారు. అటవీ ప్రాంతంలో రాత్రి, పగలు పనిచేసే కార్మికుల పరిస్థితి దుర్భరంగా మారుతున్నాయన్నారు. ప్రమాదవశాత్తు కార్మికుడు మృతి చెందితే వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయన్నారు. కార్మికులకు కనీస వేతనం రూ.18,500 ఇచ్చి.. ఆ వేతనాన్ని బ్యాంక్‌ ద్వారా చెల్లించాలన్నారు. కార్మికులందరికీ పీఎఫ్‌, ఈఎస్‌ఐ, ఇన్సూరెన్స్‌తోపాటు ఉద్యోగ భద్రత కల్పించాలని తీర్మానించారు. కార్యక్రమంలో ఐలారెడ్డి, సత్యనారాయణగౌడ్‌, మధు, నర్సింలు, సిద్దేశ్వర్‌, రవి పాల్గొన్నారు.

జిల్లా కార్యవర్గం ఎన్నిక..

టీఆర్‌ఎస్‌ కార్మిక విభాగం జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా గౌరవ అధ్యక్షుడిగా మంచె నర్సింలు, అధ్యక్షుడిగా నల్ల మల్లేశం, ఉపాధ్యక్షులుగా అంకుష్‌, శంకర్‌, ప్రధాన కార్యదర్శిగా హరిశంకర్‌, కార్యదర్శిగా బాల పోచయ్య, కోశాధికారిగా భూపతి, సభ్యులుగా మహేష్‌ ఎన్నికయ్యారు.

పాడిరైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్‌ రసమయి బాలకిషన్‌



గుండారంలో డెయిరీ భవన నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న రసమయి బాలకిషన్‌

బెజ్జంకి(సిద్దిపేట): రాష్ట్ర ప్రభుత్వం పాడి రైతుల సంక్షేమానికి కృషి చేస్తోందని రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్‌ రసమయి బాలకిషన్‌ పేర్కొన్నారు. మండలంలోని గుండారంలో కరీంనగర్‌ డెయిరీ పాల ఉత్పత్తిదారుల భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. రైతులకు పాడిగేదెలతో అదనపు ఆదాయం సమకూరుతుందన్నారు. మహిళా సంఘ భవనం పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. జెడ్పీటీసీ సభ్యుడు తన్నీరు శరత్‌రావు, ఎంపీపీ ఒగ్గు దామోదర్‌, ఏఎంసీ చైర్మన్‌ శ్రీనివాస్‌రెడ్డి, డైరీ చైర్మన్‌ గంగామోహన్‌, టీఆర్‌ఎస్‌ మండల అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్‌ తిరుపతి, ఎంపీటీసీ మాజీ సభ్యుడు మల్లేశం, మాజీ ఉప సర్పంచ్‌ శ్రీనివాస్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, డైరెక్టర్‌ పోచయ్య, రామలింగారెడ్డి, రాములు, రాంనరేశ్‌, రాజయ్య, అజీజ్‌ తదితరులు పాల్గొన్నారు. గ్రామంలో చేపట్టే కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులను విస్మరించడం తగదని, ఫ్లెక్సీల్లో మా ఫొటోలు లేకుండా ముద్రించినందుకు గైర్హాజరయినట్లు సర్పంచ్‌ నర్సయ్య, ఎంపీటీసీ సభ్యుడు గురువారెడ్డి తెలిపారు.

వెండితెర



సిద్దిపేటలో..

నిన్ను కోరి
వెంకటేశ్వరా కళామందిర్
11.15, 2.15, 6.00,9.00.

శమంతకమణి
శ్రీనివాస్ డీలక్స్
11.15, 2.15, 6.00,9.00

పటేల్ ఎస్ఐఆర్
బాలాజీ డీలక్స్ 11.00, 2.00, 6.00, 9.15.

దువ్వాడ జగన్నాథం
సీతారామాంజనేయ

కాళేశ్వరంతోనే బంగారు తెలంగాణ

సిద్దిపేట జోన్: కాళేశ్వరం ప్రాజెక్ట్‌తోనే తెలంగాణ సస్యశ్యామలమవుతుందని, బంగారు తెలంగాణ సాకారమవుతుందని టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కిషన్ రావు పేర్కొన్నారు. ఆదివారం సిద్దిపేటలో విలేకరులతో మాట్లాడారు. పోరాటాలతో సాధించుకున్న రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా తీర్చిదిద్దుకోవాలన్నారు. ఈ ప్రాంత రైతాంగానికి సాగు నీరు అందేంచేందుకు కాళేశ్వరం ప్రాజెక్ట్ ద్వారా కొండపోచమ్మ, మల్లన్నసాగర్, రంగనాయకసాగర్, అనంతగిరి ప్రాజెక్ట్‌లు నిర్మించి కోటి ఎకరాలకు నీరు అందించే దిశగా కృషి జరుతోందన్నారు. ప్రతిపక్షాలు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు చంద్రశేఖర్, శ్రీనివాస్‌వర్మ తదితరులు పాల్గొన్నారు.

'మిషన్ భగీరథ' ప్రజలకు వరం

చిన్నకోడూరు(సిద్దిపేట): ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ పథకం ప్రజలకు వరం లాంటిదని ఎంపీపీ కూర మాణిక్యరెడ్డి అన్నారు. ఆదివారం పలు గ్రామాల్లో పనులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ పథకానికి శ్రీకారం చుట్టారన్నారు. ఇప్పటికే అన్ని గ్రామాల్లో ట్యాంకుల నిర్మాణాలు పూర్తయ్యాయని, పైప్‌లైన్ పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. పేద ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

పరామర్శ

బెజ్జంకి(సిద్దిపేట): బెజ్జంకి మండలం కల్లెపెల్లిలో ఇటీవల మృతిచెందిన ఇరుముల్ల ఐలయ్య, వెగ్గలం అనంతవ్వ కుటుంబాలను మాజీ ప్రభుత్వ విప్, పీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ ఆరెపల్లె మోహన్ ఆదివారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడిన కాంగ్రెస్ సీనియర్ నేత చెలుకల నర్సింహారెడ్డిని పరామర్శించారు. ఆయనవెంట కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ రవీందర్‌రెడ్డి, నాయకులు శ్రీనివాస్, మోహన్‌రెడ్డి, కల్లెపెల్లి ఎంపీటీసీ కచ్చు రాజయ్య, గుగ్గిల్ల సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్, సహకార సంఘం డైరెక్టర్ మహిపాల్‌రెడ్డి, శంకర్ తదితరులు ఉన్నారు.



మరమ్మతులు చేయరూ..!

బెజ్జంకి(సిద్దిపేట): బెజ్జంకి నుంచి వివిధ గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారులపై కల్వర్టులకు మరమ్మతులు చేయించకపోవడంతో ప్రయాణానికి అసౌకర్యం కలుగుతోంది. వర్షాకాలం ఇబ్బందులు రెట్టింపవుతున్నాయి. పోతారం, కల్లెపెల్లి, గూడెం, బేగంపేట, వడ్లూర్ గ్రామాల మధ్య శిథిలావస్థకు చేరిన కల్వర్టులకు మరమ్మతులు చేయించాలని స్థానికులు కోరుతున్నారు.

వడ్డెర కుటుంబాలను ఆదుకోవాలి

చిన్నకోడూరు(సిద్దిపేట): రంగనాయకసాగర్ ప్రాజెక్టు నిర్మాణంతో కులవృత్తులతోపాటు జీవనోపాధి కోల్పోతున్న తమ కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని మండలంలోని చంద్లాపూర్‌కు చెందిన వడ్డెర కులస్తులు కోరారు. ఆదివారం వారు విలేకరులతో మాట్లాడారు. సర్వే నం. 223, 224లో పదెకరాల విస్తీర్ణంలో యాభై ఏళ్లుగా బండ కొట్టుకుంటూ జీవనం సాగిస్తున్నామన్నాని, రిజర్వాయర్‌లో ముంపునకు గురికావడంతో తమ ఉపాధి అవకాశాలు కోల్పోయి కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదముందని ఆవేదన వ్యక్తంచేశారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జంగిటి శ్రీనివాస్ మాట్లాడుతూ బండలు కొట్టుకుంటూ జీవిస్తున్న వడ్డెరలను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలన్నారు. ముంపు బాధితులతో పాటు కులవృత్తుల వారికి న్యాయం చేస్తామని చెప్పిన ప్రభుత్వం వడ్డెరలను విస్మరించడం బాధాకరమన్నారు. ప్రభుత్వం వడ్డెర కుటుంబాలకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు ప్రతి కుటుంబానికి మూడెకరాల భూమి పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో వడ్డెర సంఘం నాయకులు వల్లెపు రంగయ్య, కనకయ్య, ధర్మరాజు, మల్లేశం, స్వామి, రామచంద్రం, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న వడ్డెర కులస్తులు

విఘ్నేశ్వరుడి పూజలో సీఐ దంపతులు



చేర్యాల(సిద్దిపేట): వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం చేర్యాల శ్రీనగర్ కాలనీలో ఏర్పాటు చేసిన మండపంలో సీఐ వై.చంద్రశేఖర్‌గౌడ్ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు.

రాఘవాపూర్‌లో...

సిద్దిపేట రూరల్: మండల పరిధిలోని రాఘవాపూర్‌లో సిద్ధి వినాయక యూత్ ఆధ్వర్యంలో ఎనిమిదేళ్లుగా ఉత్సవాలు జరుగుతున్నాయని నిర్వాహకులు తెలిపారు. ఆరోరోజు హోమం, అన్నదానం నిర్వహించనున్నట్లు అధ్యక్షుడు స్వామి పేర్కొన్నారు. ఆదివారం ప్రత్యేకపూజలు నిర్వహించారు.

లక్ష్మీపూర్‌లో కుంకుమార్చన

బెజ్జంకి(సిద్దిపేట): బెజ్జంకి మండలం లక్ష్మీపూర్‌లో శ్రీగణేశ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో ఆదివారం కుంకుమ పూజలు నిర్వహించారు. 11మంది దంపతులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

రేపు రెడ్డి ఐక్యవేదిక సమావేశం

కొమురవెల్లి(సిద్దిపేట): కొమురవెల్లిలో మంగళవారం రెడ్డి ఐక్యవేదిక, యువజన విభాగాల మండల కమిటీ సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా సలహాదారుడు దండ్యాల లక్ష్మారెడ్డి తెలిపారు. ఆదివారం మండల కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ ప్రధాన కార్యదర్శి జక్కిరెడ్డి నరేందర్‌రెడ్డి, జిల్లా కన్వీనర్ పుర్మ రాంరెడ్డి, ముఖ్య సలహదారు మహిపాల్‌రెడ్డి, జిల్లా కోకన్వీనర్ వెంకట్‌రెడ్డి హాజరవుతారన్నారు. అనంతరం గ్రామ కమిటీలు నియమించనున్నట్లు తెలిపారు.

విశ్వబ్రాహ్మణ సంఘం కార్యవర్గం

బెజ్జంకి(సిద్దిపేట): విశ్వబ్రాహ్మణ సంఘం బెజ్జంకి మండల నూతన కార్యవర్గాన్ని ఆదివారం సత్యార్జున గార్డెన్‌లో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నర్సింహాచారి, ప్రధాన కార్యదర్శిగా వెగ్గలం రాము, కోశాధికారిగా వనపర్తి నర్సింహాచారి ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా రాజగోపాలాచారి, సహాయ అధికారిగా సూర్యప్రకాశ్ వ్యవహరించారు.

చేర్యాల పట్టణ కమిటీ

చేర్యాల(సిద్దిపేట): మండలాధ్యక్షుడు పరిపూర్ణం అధ్యక్షతన జరిగిన ఎన్నికల్లో చేర్యాల పట్టణాధ్యక్షుడిగా రాళ్లబండి గురుమూర్తి, ప్రధాన కార్యదర్శిగా కుమారస్వామి, కోశాధికారిగా చిన్నశ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా వెంకటాచారి, సహాయ కార్యదర్శులుగా శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, గౌరవాధ్యక్షుడిగా నారాయణ, వెంకటనర్సయ్య, సభ్యులుగా సాంబయ్య, మహేశ్, ముత్తిలింగం, వెంకటేశ్వర్లు, రామాచారి, యాదగిరి, సలహాదారులుగా రమేశ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

Zone Guide

నేడు గాగిల్లాపూర్‌లో ఎమ్మెల్యే పర్యటన

బెజ్జంకి(సిద్దిపేట): బెజ్జంకి మండలం గాగిల్లాపూర్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించేందుకు మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ సోమవారం పర్యటిస్తారని టీఆర్ఎస్ నాయకుడు అన్నాడి సత్యనారాయణరెడ్డి, సర్పంచ్ మాచం శ్రీనివాస్ తెలిపారు. సీసీ రోడ్లు ప్రారంభించిన అనంతరం పంచాయతీ, మహిళా సంఘం భవనాలకు ఆయన శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు.

నేడు సిద్దిపేటలో 2కె రన్

ప్రశాంత్ నగర్(సిద్దిపేట): ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా సిద్దిపేటలో వ్యాయామ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో సోమవారం 2కె రన్ నిర్వహిస్తున్నట్లు తోట సతీశ్ తెలిపారు. పట్టణంలో ఉదయం ఏడు గంటలకు ముస్తాబాద్ సర్కిల్ నుంచి పరుగు ప్రారంభమవుతుందని తెలిపారు. విద్యార్థులు, క్రీడాకారులు హాజరు కావాలని కోరారు.

నేడు ఉపాధ్యాయుల నిరసన ర్యాలీ

చిన్నకోడూరు(సిద్దిపేట): సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో సోమవారం చిన్నకోడూరులో నిరసన ర్యాలీ నిర్వహిస్తున్నట్లు జాక్టో నేత నర్సింహాచారి తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ వచ్చేనెల ఒకటో తేదీన విద్రోహదినంగా పాటించాలని కోరారు. నిరసనల్లో ఉద్యోగ, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. సమావేశంలో నాయకులు లక్ష్మయ్య, రవీందర్ రెడ్డి, సత్యం తదితరులు పాల్గొన్నారు.

ఎంఎస్ఎఫ్ డివిజన్ ఇన్‌చార్జిగా నర్సింలు

సిద్దిపేట ఎడ్యుకేషన్: మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్(ఎంఎస్ఎఫ్) డివిజన్ ఇన్‌చార్జిగా సుంద నర్సింలు మాదిగ నియమితులయ్యారు. జాతీయ ఉపాధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాస్ ఆదివారం ఆయన పేరును ప్రకటించారు. ఎస్సీ వర్గీకరణ కోసం మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో పోరాడతామని ఆయన అన్నారు.

ఇంటర్వ్యూ

ముస్త్యాల అరుణ
అంశం: తాగునీటి సరఫరా
సర్పంచ్, చేర్యాల



సాక్షి: గ్రామంలో ఎన్ని వార్డులు, హాబిటేషన్లు ఉన్నాయి?

సర్పంచ్: చేర్యాల గ్రామంలో 20 వార్డులు, 16 హాబిటేషన్లు ఉన్నాయి. 22వేల పైచిలుకు జనాభా.

సాక్షి: తాగునీటి సమస్య అధిగమించేందుకు ఎలాంటి చర్యలు తీసుకున్నారు?

సర్పంచ్: గత వేసవిలో తాగునీటి సమస్యను అధిగమించేందుకు ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి సహకారంతో నాలుగు బోర్లు వేశాం. పంచాయతీ నిధుల నుంచి నాలుగు బోర్లు వేసి మోటార్లు బిగించాం. పాత బోర్లలోనూ మోటార్లు బిగించి నీటిసమస్య కలగకుండా చర్యలు తీసుకున్నాం. ప్రస్తుతం మిషన్ భగీరథతో నీటి సమస్య తీరింది. ఇప్పటికీ యాభై శాతం పనులు పూర్తయ్యాయి.

సాక్షి: మిషన్ భగీరథ ద్వారా ఎన్ని నల్లా కనెక్షన్లు ఇచ్చారు?

సర్పంచ్: హాబిటేషన్లలో కనెక్షన్లు జరుగుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో గల్లీలు చిన్నగా ఉండడంతో సమయం ఎక్కువ తీసుకుంటోంది. త్వరలోనే గ్రామంలోని అన్ని గృహాలకూ నల్లా కనెక్షన్లు ఇస్తాం.

సాక్షి: ప్రజలకు మీరిచ్చే సలహాలు?

సర్పంచ్: నీటిని పొదుపుగా వినియోగించుకోవాలి. అనవసరంగా వృథా చేయొద్దు.

–చేర్యాల(సిద్దిపేట)

సాక్షి
సిద్దిపేట | సోమవారం |
ఆగస్టు | 28 | 2017

Portal Updates:
www.sakshieducation.com
→ IBPS PO & RRBs Officers Material and Online Practice Tests
→ IB ACIO Success tips, Material, Solved Papers & Online Tests
→ UPSC: CDS Exam (II) 2016 Final Result Released

విద్య
శ్రద్ధావాన్ లభతే జ్ఞానం

Sakshi Vidya Online Edition www.sakshieducation.com/Vidya.aspx
Send your Feedback to..sakshieducation@gmail.com

భూమధ్యరేఖకు దగ్గరగా ఉన్న భారతదేశ దీవి?



ముల్కల రమేష్
సబ్జెక్టు నిపుణులు



జనరల్ స్టడీస్
ఇండియన్ జాగ్రఫీ
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. న్యూమూర్ దీవులు ఏ ప్రాంతంలో ఉన్నాయి?
   1) మన్నార్ సింధుశాఖ
   2) చిలకా సరస్సు
   3) గంగా-బ్రహ్మపుత్ర డెల్టా
   4) గోదావరి డెల్టా
2. దీవులు, అవి ఉన్న ప్రాంతాలకు సంబంధించి కింది వాటిలో సరికానిది ఏది?
   1) ఫిరం దీవులు – కథియవార్ తీరం
   2) నౌరా దీవులు – కచ్ తీరం
   3) ఆలియా బెట్ దీవులు – నర్మద, తపతి ముఖద్వారం
   4) ఎలిఫెంటా – కొచ్చిన్ తీరం
3. 'బాలాసోర్' దీవి ఏ ప్రాంతంలో ఉంది?
   1) చిలక సరస్సు 2) కొల్లేరు సరస్సు
   3) పులికాట్ సరస్సు
   4) మన్నార్ సింధుశాఖ
4. దీవులు, అవి ఉన్న ప్రాంతాలకు సంబంధించి కింది వాటిని జతపరచండి.
   i) వైఫిన్ a) మన్నార్ సింధుశాఖ
   ii) సాగర్ b) కథియవార్ తీరం
   iii) పాంబన్ c) కొచ్చిన్ తీరం
   iv) బైసాలా d) గంగాడెల్టా
   1) i-b, ii-c, iii-d, iv-a
   2) i-c, ii-d, iii-a, iv-b
   3) i-b, ii-d, iii-a, iv-c
   4) i-c, ii-a, iii-d, iv-b
5. 'అబ్దుల్ కలాం దీవి' ఏ రాష్ట్రంలో ఉంది?
   1) తమిళనాడు 2) కేరళ
   3) గుజరాత్ 4) ఒడిశా
6. 'కరంజ' దీవి ఏ రాష్ట్రంలో ఉంది?
   1) ఒడిశా 2) పశ్చిమ బెంగాల్
   3) మహారాష్ట్ర 4) కర్ణాటక
7. కింది వాటిలో సరికానిది ఏది?
   1) వైడా, డయ్యు దీవులు కచ్ తీరంలో ఉన్నాయి
   2) సాల్‌సెట్టి దీవులు కథియవార్ తీరంలో ఉన్నాయి
   3) సాగర్ దీవులు పశ్చిమ బెంగాల్‌లో ఉన్నాయి
   4) క్రొకడైల్ దీవులు మన్నార్ సింధు శాఖలో ఉన్నాయి
8. 8° చానల్ ఏ దీవి ద్వారా వెళుతోంది?
   1) మినికాయ్ దీవి 2) సుహేలి దీవి
   3) న్యూమూర్ దీవి 4) పాంబన్ దీవి
9. కింది వాటిలో సరికానిది ఏది?
   1) 'డంకన్ పాసేజ్' అనేది దక్షిణ అండమాన్, లిటిల్ అండమాన్ దీవుల మధ్య ఉంది
   2) సుహేలి దీవికి, మినికాయ్ దీవులకు మధ్య 9° చానల్ ఉంది
   3) కోకో దీవికి, అండమాన్ దీవులకు మధ్య 'కోకో చానల్' ఉంది
   4) అమీన్ దీవులు గుజరాత్ రాష్ట్రంలో ఉన్నాయి
10. 'మాజులీ' దీవి ఏ నది మూలంగా ఏర్పడింది?
    1) గంగా 2) కృష్ణా
    3) సింధూ 4) బ్రహ్మపుత్ర
11. 'గల్ఫ్ ఆఫ్ మన్నార్' ఎక్కడ ఉంది?
    1) గుజరాత్‌కు పశ్చిమం వైపు
    2) తమిళనాడుకు తూర్పు వైపు
    3) పశ్చిమబెంగాల్‌కు ఉత్తరం వైపు
    4) ముంబైకి దక్షిణం వైపు
12. మినికాయ్, మాల్దీవులను వేరు చేసే జలమార్గం ఏది?
    1) 9° జలమార్గం 2) 8° జలమార్గం
    3) కోకస్ జలమార్గం
    4) సెయింట్ జార్జెస్ జలమార్గం
13. మినికాయ్ దీవి ఏ ప్రాంతంలో ఉంది?
    1) అండమాన్ 2) నికోబార్
    3) లక్షదీవులు 4) మన్నార్ సింధుశాఖ
14. కింది వాటిలో భారత్, శ్రీలంక మధ్య ఉన్న ద్వీపాలు ఏవి?
    1) ఎలిఫెంటా 2) నికోబార్
    3) రామేశ్వరం 4) సాల్సెట్టి
15. కింది వాటిలో సరైంది ఏది?
    1) లక్షదీవులు 'ప్రవాళ భిత్తిక'లతో ఏర్పడ్డాయి
    2) లక్షదీవుల మొత్తం విస్తీర్ణం 32 చ.కి.మీ.
    3) లక్షదీవుల్లో అతి పెద్ద దీవి 'కచ్చల్' దీవి
    4) లక్షదీవుల్లో జనాభా లేని దీవి – పిట్లీ
16. పాంబన్ దీవి ఏ రెండు దేశాల మధ్య ఉంది?
    1) భారత్, పాకిస్తాన్
    2) భారత్, శ్రీలంక 3) భారత్, బంగ్లాదేశ్
    4) భారత్, మయన్మార్
17. 'కపిలధార' జలపాతం ఏ నదిపై ఉంది?
    1) నర్మద 2) తపతి
    3) కృష్ణా 4) ఇంద్రావతి
18. దేశంలోని జలపాతాలు, అవి ఉన్న నదులకు సంబంధించి కింది వాటిలో సరికానిది?
    1) పైకారా జలపాతం – కావేరి నది
    2) కుంతాల జలపాతం – కడెం నది
    3) డుడుమా జలపాతం – వంశధార నది
    4) చిత్రకూట్ జలపాతం – ఇంద్రావతి నది
19. ధువన్‌ధార జలపాతం ఏ నదిపై ఉంది?
    1) మహానది 2) కావేరి
    3) కృష్ణా 4) నర్మద
20. జలపాతాలు, అవి ఉన్న నదులకు సంబంధించి కింది వాటిని జతపరచండి.
    జలపాతం నదులు
    i) జోగ్ a) సువర్ణరేఖ
    ii) యెన్నా b) కావేరి
    iii) శివసముద్రం c) కృష్ణా
    iv) హుంద్రు d) శరావతి
    1) i-d, ii-a, iii-b, iv-c
    2) i-d, ii-c, iii-b, iv-a
    3) i-d, ii-b, iii-a, iv-c
    4) i-b, ii-a, iii-d, iv-c
21. హుంద్రు జలపాతం ఏ రాష్ట్రంలో ఉంది?
    1) మధ్యప్రదేశ్ 2) బిహార్
    3) జార్ఖండ్ 4) కర్ణాటక
22. జలపాతాలు, అవి ఉన్న రాష్ట్రాలకు సంబంధించి సరికానిది ఏది?
    1) ధువన్‌ధార – మధ్యప్రదేశ్
    2) శివసముద్రం – పశ్చిమ బెంగాల్
    3) జొరసొప్పా – కర్ణాటక
    4) చిత్రకూట్ – ఛత్తీస్‌గఢ్
23. 'తలకోన' జలపాతం ఏ రాష్ట్రంలో ఉంది?
    1) తెలంగాణ 2) ఆంధ్రప్రదేశ్
    3) కర్ణాటక 4) మహారాష్ట్ర
24. కపిలధార జలపాతం ఏ రాష్ట్రంలో ఉంది?
    1) పశ్చిమ బెంగాల్
    2) హిమాచల్‌ప్రదేశ్ 3) మధ్యప్రదేశ్
    4) కర్ణాటక
25. 'గహిర్మాత' బీచ్ ఏ రాష్ట్రంలో ఉంది?
    1) పశ్చిమ బెంగాల్ 2) ఒడిశా
    3) మహారాష్ట్ర 4) కేరళ
26. కింది వాటిలో సరికానిది ఏది?
    1) మెరీనా బీచ్ – తమిళనాడు
    2) మైపాడు బీచ్ – ఆంధ్రప్రదేశ్
    3) కోవలం బీచ్ – మహారాష్ట్ర
    4) గంగాసాగర్ బీచ్ – పశ్చిమ బెంగాల్
27. దేశంలోని బీచ్‌లు, అవి ఉన్న రాష్ట్రాలను జతపరచండి.
    i) అర్జున a) కేరళ
    ii) చెరాయ్ b) గోవా
    iii) శంకరపూర్ c) గుజరాత్
    iv) గోపినాథ్ d) పశ్చిమ బెంగాల్
    1) i-c, ii-d, iii-b, iv-a
    2) i-d, ii-a, iii-b, iv-c
    3) i-c, ii-a, iii-d, iv-b
    4) i-b, ii-a, iii-d, iv-c
28. దిగా బీచ్ ఏ రాష్ట్రంలో ఉంది?
    1) తమిళనాడు 2) గోవా
    3) పశ్చిమ బెంగాల్ 4) కర్ణాటక
29. 'జహు' బీచ్ ఏ రాష్ట్రానికి చెందింది?
    1) మహారాష్ట్ర 2) గుజరాత్
    3) ఒడిశా 4) పశ్చిమ బెంగాల్
30. 'బారెన్' అగ్ని పర్వతం ఎక్కడ ఉంది?
    1) అండమాన్ దీవులు
    2) నికోబార్ దీవులు
    3) లక్షదీవులు 4) మాల్దీవులు
31. 'రాస్' దీవి ఎక్కడ ఉంది?
    1) గంగా డెల్టా 2) లక్షదీవులు
    3) అండమాన్ దీవులు
    4) ముంబైకి దక్షిణంగా
32. 'వీలర్ ఐలాండ్' ఏ రాష్ట్రానికి చెందింది?
    1) తమిళనాడు 2) కేరళ
    3) ఒడిశా 4) పశ్చిమ బెంగాల్
33. కింది వాటిలో ఏ దీవులను మొదటిసారిగా సూర్యకిరణాలు తాకుతాయి?
    1) సుహేళి దీవులు 2) మినికాయ్ దీవి
    3) కమోటా దీవి 4) కచ్చల్ దీవులు
34. మహారాష్ట్రలోని తీర ప్రాంతాన్ని ఏమని పిలుస్తారు?
    1) కొంకణ్‌తీరం 2) కెనరాతీరం
    3) మలబార్ తీరం
    4) కోరమాండల్ తీరం
35. కింది వాటిలో సరికాని జత ఏది?
    1) కెనరాతీరం – కర్ణాటక
    2) మలబార్ తీరం – కేరళ
    3) ఉత్కల్‌తీరం – పశ్చిమ బెంగాల్
    4) సర్కార్‌తీరం – ఆంధ్రప్రదేశ్
36. 'వంగ తీరం' అని ఏ రాష్ట్ర తీర ప్రాంతాన్ని పిలుస్తారు?
    1) ఒడిశా 2) పశ్చిమ బెంగాల్
    3) గోవా 4) తమిళనాడు
37. తూర్పు తీరంలో ఆంధ్రప్రదేశ్ తర్వాత అత్యధిక తీర ప్రాంతం ఉన్న రాష్ట్రం ఏది?
    1) పశ్చిమ బెంగాల్ 2) ఒడిశా
    3) తమిళనాడు 4) పుదుచ్చేరి
38. కింది వాటిలో సరైన జత ఏది?
    1) కళింగ తీరం – ఒడిశా
    2) కోరమాండల్ తీరం – తమిళనాడు
    3) రాణా ఆఫ్ కచ్ తీరం – గుజరాత్
    4) పైవన్నీ సరైనవే
39. 'ఉత్కళ్' తీర మైదానం అని ఏ రాష్ట్ర తీరాన్ని పిలుస్తారు?
    1) ఒడిశా 2) పశ్చిమ బెంగాల్
    3) ఆంధ్రప్రదేశ్ 4) తమిళనాడు
40. దేశంలో ఎన్ని రాష్ట్రాలు తీర ప్రాంతాన్ని కలిగి ఉన్నాయి?
    1) 8 2) 9 3) 10 4) 11
41. దేశంలో అత్యధిక తీర ప్రాంతం ఉన్న రాష్ట్రం ఏది?
    1) ఆంధ్రప్రదేశ్ 2) తమిళనాడు
    3) మహారాష్ట్ర 4) గుజరాత్
42. దేశంలో అతి తక్కువ తీర ప్రాంతం ఉన్న రాష్ట్రం ఏది?
    1) కర్ణాటక 2) కేరళ
    3) గోవా 4) పశ్చిమ బెంగాల్
43. మనదేశంలో 'లాగూన్'లు అత్యధికంగా ఉన్న రాష్ట్రం ఏది?
    1) గుజరాత్ 2) మహారాష్ట్ర
    3) పశ్చిమ బెంగాల్ 4) కేరళ
44. 'ఆలివ్ రిడ్లే' తాబేళ్లకు ప్రసిద్ధి చెందిన చిలక సరస్సు ఏ రాష్ట్రంలో ఉంది?
    1) ఒడిశా 2) తమిళనాడు
    3) కేరళ 4) గోవా
45. 'సరస్సుల నగరం' అని దేన్ని పిలుస్తారు?
    1) శ్రీనగర్ 2) ఉదయ్‌పూర్
    3) జైపూర్ 4) అజ్మీర్
46. భారతదేశంలో అతిపెద్ద మంచినీటి సరస్సు ఏది?
    1) సాంబర్ 2) దాల్
    3) లూనార్ 4) ఊలార్
47. భారత్‌లో అతి పొడవైన ఉప్పునీటి సరస్సు ఏది?
    1) సాంబార్ 2) చిలకా
    3) పులికాట్ 4) పుష్కర్
48. లక్షదీవుల్లో దక్షిణంగా ఉన్న దీవి?
    1) రాస్ 2) సుహేళి
    3) పిట్లీ 4) మినికాయ్
49. న్యూమూర్ దీవులు ఏ రెండు దేశాల మధ్య వివాదస్పదమైనవి?
    1) భారత్, మయన్మార్
    2) భారత్, మాల్దీవులు
    3) భారత్, బంగ్లాదేశ్
    4) భారత్, శ్రీలంక
50. భారతదేశ ప్రాదేశిక జలాల పరిధి ఎంత?
    1) 12 నాటికల్ మైళ్లు
    2) 120 నాటికల్ మైళ్లు
    3) 200 నాటికల్ మైళ్లు 4) 12 కి.మీ.
51. భారతదేశ దక్షిణాగ్ర ప్రాంతమైన 'పిగ్మోలియన్ పాయింట్' లేదా 'ఇందిరా పాయింట్' ఎక్కడ ఉంది?
    1) ఉత్తర అండమాన్ దీవులు
    2) లిటిల్ అండమాన్ దీవులు
    3) గ్రేట్ నికోబార్ దీవులు
    4) లక్షదీవులు
52. అండమాన్ నికోబార్ దీవుల రాజధాని 'పోర్టు బ్లెయిర్' ఏ ప్రాంతంలో ఉంది?
    1) ఉత్తర అండమాన్
    2) మధ్య అండమాన్
    3) దక్షిణ అండమాన్
    4) కార్ నికోబార్
53. భూమధ్య రేఖకు దగ్గరగా ఉన్న భారతదేశ దీవి ఏది?
    1) గ్రేట్ నికోబార్ 2) కార్ నికోబార్
    3) దక్షిణ అండమాన్
    4) మధ్య అండమాన్
54. 'నార్కొండం' అగ్ని పర్వతం ఎక్కడ ఉంది?
    1) మినికాయ్ దీవులు 2) లక్షదీవులు
    3) ఉత్తర అండమాన్ 4) గ్రేట్ నికోబార్

సమాధానాలు

1) 3	2) 4	3) 1	4) 2	5) 4
6) 3	7) 2	8) 1	9) 4	10) 4
11) 2	12) 2	13) 3	14) 3	15) 3
16) 2	17) 1	18) 3	19) 4	20) 2
21) 3	22) 2	23) 2	24) 3	25) 2
26) 3	27) 4	28) 3	29) 1	30) 1
31) 3	32) 3	33) 4	34) 1	35) 3
36) 2	37) 3	38) 4	39) 1	40) 2
41) 4	42) 3	43) 4	44) 1	45) 2
46) 4	47) 2	48) 4	49) 3	50) 1
51) 3	52) 3	53) 1	54) 3	

What price should the dealer..



N. Vinaykumar Reddy
Director, IACE,
Hyderabad.

Model Questions

Directions (Q.No.1-5): Data related to the number of visitors in two museums (A&B) during 4 day's.

Days	Museum A		Museum B	
	Number of visitors (male+female)	% of male visitors out of the number of visitors	Number of visitors (male+ female)	% of male visitors out of the number of visitors
Monday	190	30%	480	40%
Tuesday	280	40%	188	50%
Wednesday	350	60%	200	60%
Thursday	400	35%	120	75%

1. In Museum A, on Wednesday 30% of male visitors and 70% of female visitors were from school X. What was the number of visitors (male + female) in Museum A from school X on Wednesday?
a) 161 b) 183 c) 181
d) 153 e) 157

2. The number of visitors (male + female) in Museum A and B increased by 50% and 15% respectively from Thursday to Saturday. If the total number of female visitors in Museum A and B together was equal on Thursday and Saturday, what was the total number of male visitors in Museum A and B together on Saturday?
a) 458 b) 438 c) 442
d) 448 e) 452

3. In Museum B, the ratio of female visitors on Tuesday to Friday was 2:3. If female visitors constituted 50% of the number of visitors (male+female) on Friday, what was the number of visitors (male + female) to Museum B on Friday?
a) 288 b) 296 c) 294
d) 282 e) 276

4. In Museum A, what is the difference between the total number of male visitors on Monday and Tuesday together and that on Wednesday and Thursday together?
a) 183
b) 177
c) 185
d) 187
e) 181

5. What is the average number of male visitors in Museum B on Monday, Wednesday and Thursday?
a) 134 b) 188 c) 185
d) 175 e) 184

Directions (Q.No. 6-10): In each of the following questions two equations I and II are given. You have to solve both the equations and Give answer.
a) If $x > y$ b) If $x \le y$
c) If $x < y$ d) If $x \ge y$
e) $x = y$ or relationship between x and y cannot be established

6. I. $14x^2 + 29x - 18 = 0$
II. $8y^2 - 25y - 28 = 0$

7. I. $6x^2 + 23x - 35 = 0$
II. $7y^2 - 9y - 46 = 0$

8. I. $x^2 = 6889$
$y = \sqrt{7142 - 253}$


IBPS RRB Special
Quantitative Aptitude

9. I. $6x - 11y = 132$
II. $8x + 9y = 34$


10. I. $6x^2 - 21x + 18 = 0$
II. $7y^2 - 46y - 21 = 0$

Directions (Q.No. 11 - 15): Study the following pie-charts carefully to answer the questions.

The following pie-charts show the regional distribution of aid from DAC member.



Year 2011



Year 2016

11. If the total aid received by all the countries in 2011 and 2016 was Rs. 740 billion and Rs. 1150 billion respectively, then which group of region show the maximum difference between 2016 and 2011?
a) South and Central Asia
b) Unspecified c) Europe
d) South of Sahara
e) Latin America and Caribbean

12. The aids received by South and Central Asia in 2011 and by South of Sahara in 2016 are Rs. 192.4 billion and Rs. 552 billion respectively. What is the difference between the total aid received by them in 2016 and that in 2011? (in Rs. billion)
a) 780 b) 820
c) 815 d) 860
e) 845

13. If Europe gets Rs. 74 billion aid in 2011, then the amount of aid received by South and Central Asia and East Asia and Pacific together is how much percentage less than that by South of Sahara and Middle East and North Africa together in the same year?
a) 31.12% b) 39.82%
c) 24.28% d) 34.28%
e) 36.78%

14. If the ratio of aids received by Unspecified region in 2011 to that in 2016 is 22 : 23 and the Unspecified regions get Rs. 264.5 billion in 2016 then what is the ratio of the aids received by Latin America and Caribbean in 2011 to that in 2016?
a) 1687 : 4025 b) 1683 : 4031
c) 4031 : 1683 d) 4025 : 1686
e) None of these

15. If Middle East and North Africa get Rs. 148 billion in 2011, then the aids received by Unspecified regions is what percent more than that received by South of Sahara?
a) 33.33% b) 23.33%
c) 16.66% d) 24.68%
e) None of these

Directions (Q.No.16-20): What value should come in place of question mark (?) in the following questions?

16. $8.6 \times 4.5 \times 30.2 = ?$
a) 1168.74 b) 1248.24
c) 1186.74 d) 1824.14
e) None of these

17. $\frac{17}{9}$ of 1638 of $\frac{19}{7}$ of $\frac{27}{13} = ?$
a) 12442 b) 18462
c) 19628 d) 17442
e) None of these

18. $25897 - 2434 + 3246 - 2642 = 7456 + ?$
a) 26421 b) 15211
c) 16611 d) 14211
e) None of these

19. $23^{2.3} \times 23^{2.6} \times 23^{475.2} = 23^{345+?}$
a) 126.1 b) 135.1
c) 145.1 d) 129.1
e) None of these

20. $7\frac{2}{3} + 8\frac{7}{9} + 2\frac{8}{9} + 4\frac{7}{12} = ?$
a) $39\frac{5}{12}$ b) $26\frac{7}{12}$ c) $23\frac{11}{12}$
d) $40\frac{7}{12}$ e) None of these

Key & Solutions

1. Number of (male + female) visitors in Museum A from School X on Wednesday
$= 350 \times \frac{60}{100} \times \frac{30}{100} + 350 \times \frac{40}{100} \times \frac{70}{100}$
= 63 + 98 = 161 ***Ans: a***

2. Total number of visitors in Museum A on Saturday
$= 400 \times \frac{150}{100} = 600$
Total number of visitors in Museum B on Saturday
$= 120 \times \frac{115}{100} = 138$
Now, total number of female visitors in Museum A and B together on Thursday
$= \left(400 \times \frac{65}{100} + 120 \times \frac{25}{100}\right) = 290$
∴Total number of male visitors in Museum A and B together on Saturday = (600 + 138) – 290
= 738 – 290 = 448 ***Ans: d***

3. Number of female visitors on Friday in Museum B = 50% of
$188 \times \frac{3}{2} = \frac{1}{2} \times 188 \times \frac{3}{2} = 47 \times 3 = 141$
Number of (male + female) visitors in Museum B on Friday
∴50% ⟹ 141
∴100% ⟹141×2=282 ***Ans: d***

4. Required difference = (60% of 350 + 35% of 400) – (30% of 190 + 40% of 280) = (210 + 140) – (57 + 112) = 181 ***Ans: e***

5. Required average
$= \frac{40\% \text{ of } 480 + 60\% \text{ of } 200 + 75\% \text{ of } 120}{3}$
$= \frac{192 + 120 + 90}{3} = \frac{402}{3} = 134$
Ans: a

6. $14x^2 - 7x + 36x - 18 = 0$
$(2x-1)(7x + 18) = 0$
$x = \frac{1}{2}, \frac{-18}{7}$
$8y^2 + 32y - 7y - 28 = 0$
$(y + 4)(8y - 7) = 0$
$y = -4, \frac{7}{8}$
Hence relation cannot be established ***Ans: e***

7. $6x^2 + 30x - 7x - 35 = 0$
$(x + 5)(6x - 7) = 0$
$x = -5, \frac{7}{6}$
$7y^2 + 14y - 23y - 46 = 0$
$(y + 2)(7y - 23) = 0$
$y = -2, \frac{23}{7}$
Hence, relation cannot be established ***Ans: e***

8. I. $x^2 = 6889$
$\therefore x = \sqrt{6889} = \pm 83$
II. $y = \sqrt{7142 - 253} = \sqrt{6889} = 83$
Hence $x \le y$ ***Ans: b***

9. I. $6x - 11y = 132$ ——— (i)
II. $8x + 9y = 34$ ——— (ii)
Equation (i) × 4 – (ii) × 3 gives
$24x - 44y = 528$
$24x + 27y = 102$
$-71y = 426$ $\therefore y = -6$
Putting the value of y in equation (i), we get $x = 11$
Hence, $x > y$. ***Ans: a***

10. I. $2x^2 - 4x - 3x + 6 = 0$
$(x - 2)(2x - 3) = 0$
$x = 2, \frac{3}{2}$
$7y^2 - 49y + 3y - 21 = 0$
$(y - 7)(7y + 3) = 0$
$y = 7, \frac{-3}{7}$
Hence, relation can't be established ***Ans: e***

11.

Country	2016	2011	Difference
Latin America & caribbean	11.50× 14 = 161	7.4× 8 = 59.2	101.8
Middle East & North Africa	11.50 × 8 = 92	7.4×10 =74	18
Europe	11.50 × 10 = 115	7.4 × 4 =29.6	85.4
Unspecified	11.50 × 23 =264.5	7.4 × 30 =222	42.5
South of Sahara	11.50 × 24 = 276	7.4 × 25 =185	91
South and Central Asia	11.50 × 15 = 172.5	7.4 × 13 96.2	76.3

Hence the maximum difference is Rs. 101.8 billion ***Ans: e***

12. Required difference
$= \frac{552}{24} \times 100 - \frac{192.4}{13} \times 100 = \text{Rs. } 820$
Ans: b

13. Required % =
$= \frac{(25 + 10) - (13 + 10)}{(25 + 10)} \times 100$
$= \frac{35 - 23}{35} \times 100 = 34.28\%$
Ans: d

14. The aids received by Unspecified region in 2011 = Rs. 253 billion
Required Ratio
$= \frac{\frac{253}{30} \times 8}{\frac{264.5}{23} \times 14} \Rightarrow \frac{67.47}{161}$
$\Rightarrow \frac{1686.75}{4025} \Rightarrow \frac{1687}{4025}$ ***Ans: a***

15. Req.% $= \frac{30 - 25}{25} \times 100 = 20\%$ ***Ans: e***

16. $8.6 \times 4.5 \times 30.2 = 1168.74$
Ans: a

17. $\frac{17}{9} \times 1638 \times \frac{19}{7} \times \frac{27}{13} = 17442$ ***Ans: d***

18. 25897 – 2434 + 3246 – 2642 = 7456 + ? Or, ? = 24067 – 7456 = 16611 ***Ans: c***

19. 345 + ? = 2.3 + 2.6 + 475.2
? = 135.1 ***Ans: b***

20. $? = (7 + 8 + 2 + 4)\left(\frac{2}{3} + \frac{7}{9} + \frac{8}{9} + \frac{7}{12}\right)$
$= 21 + \left(\frac{24 + 28 + 32 + 21}{36}\right) = 23\frac{11}{12}$
Ans: c

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి



కనుక్కోండి

కింద ఉన్న బొమ్మల్లో రెండు బొమ్మలు ఒకేలా ఉన్నాయి. అవేమిటో కనుక్కోండి.



మీకు తెలుసా?



జింకలు పుట్టిన అరగంటకే నడుస్తాయి



డైనోసార్లు భూమ్మీద 150 మిలియన్ సంవత్సరాలు బతికాయి

నాన్నా చెప్పవా?

ఎక్స్‌రే టెలిస్కోపులు దేనికోసం ఉపయోగిస్తారు


కాంతితాలూకు విభిన్న రూపాలలో కేవలం మన కంటికి కనిపించే కాంతి మాత్రమేగాక రేడియో తరంగాలు, సూక్ష్మతరంగాలు, పరారుణ కాంతి, అతినీలలోహిత కాంతి, ఎక్స్-కిరణాల కాంతి, గామా కిరణాల కాంతి ఉన్నాయి. విశ్వంలోని వివిధ ఖగోళ పదార్థాల ధర్మాలను, వాటి ఉష్ణోగ్రతలనుబట్టి వేర్వేరు రకాలకు చెందిన కాంతి వాటి నుంచి ఉద్గారమవుతుంది. ఉదాహరణకు సున్నా డిగ్రీ సెల్సియస్ కన్నా కొన్ని వందల డిగ్రీలు తక్కువ ఉష్ణోగ్రతతో ఉండే వస్తువుల నుంచి చాలా తక్కువ శక్తితో కూడిన రేడియో, ఇంకా



మైక్రోవేవ్ కాంతి కణాలు విడుదలవుతుంటాయి. సున్నా డిగ్రీ కన్నా ఎగువన కొన్ని వందల డిగ్రీల ఉష్ణోగ్రతతో ఉండే వస్తువులనుంచి ఎక్కువగా పరారుణ కాంతి విడుదలవుతుంటుంది. లక్షలాది డిగ్రీల ఉష్ణోగ్రతతో ఉండే ఖగోళ రాశుల నుంచి వెలువడే శక్తి ప్రధానంగా ఎక్స్-రే కిరణాల వంటి వాటి రూపంలో ఉంటుంది. ఉదాహరణకు నక్షత్ర మండలాల్లో చోటుచేసుకునే భారీ విస్ఫోటనాలు, తీవ్రంగా ఉండే అయస్కాంత క్షేత్రాలు, అతి శక్తివంతమైన గురుత్వాకర్షణ క్షేత్రాలు, న్యూట్రాన్ తారలు, కృష్ణ బిలాలు (బ్లాక్ హోల్స్) ఎక్స్-రే కిరణాల వంటి శక్తినే ఎక్కువగా విడుదల చేస్తుంటాయి. అయితే ఈ తరహా కాంతిని మనం మామూలు టెలిస్కోపులతో గ్రహించి, విశ్లేషించడానికి వీలు కాదు. మనకంటికి కనపించే కాంతి దర్పణాలపై పడినప్పుడు పరావర్తనం చెందితే, ఎక్స్-రే కిరణాలు మాత్రం అందులోంచి చొచ్చుకుని ముందుకు సాగిపోతాయి. అందుకని విశ్వంలోని సుదూర ప్రాంతాల నుంచి వచ్చే ఎక్స్ కిరణాలను సేకరించి, ఆయా ఖగోళ పదార్థాలకు సంబంధించిన సమాచారాన్ని తెలుసుకొనేందుకు మామూలు టెలిస్కోపులకు బదులుగా ప్రత్యేకంగా రూపొందించే ఎక్స్-రే టెలిస్కోపులను ఉపయోగిస్తారు.

దారి కనుక్కోండి

మధ్యలో ఉన్న తాళంచెవితో ఒక డోర్ ఓపెన్ చేసుకుని బయటికి వచ్చే మార్గం కనుక్కోండి. తాళంచెవితో ఒక డోర్ మాత్రమే ఓపెన్ అవుతుంది.



గుర్తించండి


కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి

mango
onion
ladder
bamboo
peanut
lolipop
compost
apricot


e	u	t	u	n	a	e	p	l
e	e	f	e	z	i	t	r	o
t	j	p	s	j	u	o	e	l
s	r	o	t	s	g	c	d	i
o	k	n	s	j	w	i	d	p
p	a	i	z	o	e	r	a	o
m	w	o	b	f	s	p	l	p
o	e	n	o	g	n	a	m	v
c	c	b	a	m	b	o	o	o

నీడను గుర్తించండి

కింద ఇచ్చిన 5 నీడల్లో పైన ఉన్న డైనోసార్ అసలైన నీడ ఏదో గుర్తించండి



కింద ఇచ్చిన చేప బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



రంగులు వేయండి



భక్తజనసంద్రంగా కొమురవెల్లి



రాజగోపురం వద్ద భక్తుల సందడి



పూనకంతో దీవిస్తున్న శివసత్తులు

మల్లన్న నామస్మరణతో మారుమోగిన ఆలయాలు

కొమురవెల్లి(సిద్దిపేట): ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొముర వెల్లి శ్రీమల్లికార్జునస్వామిని దర్శించుకోవడాని ఆదివారం భక్తులు భారీగా తరలిరావడంతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. ఆదివారం తెలంగాణ లోని పలు జిల్లాల నుంచి భక్తులు భారీగా వచ్చారు. ఆలయంలోని గంగిరేగు చెట్టు ప్రాంగణం, ఆలయ ముఖమండపం, రాతిగీరలు, రాజగోపురం, కోడేల స్థంబం వద్ద భక్తుల సందడి నెలకొంది. ఉదయం స్వామికి భక్తులు బోనాలు తీసి పట్నాలు వేసి మొక్కులు చెల్లించుకున్నారు.

కొంతమంది భక్తులు మల్లికార్జునస్వామి, బలిజమేడలాదేవికి, గొల్లకేతమ్మలకు ఓడిబియ్యం పోశారు. మరికొంత మంది భక్తులు స్వామివారికి అభిషేకాలు చేశారు. స్వామిని దర్శించుకోవడానికి సూమారు రెండు గంటల సమయం పట్టింది. ఆలయ అధికారులు భక్తుల సౌకర్యాలను పర్యవేక్షించారు.

బుడిబుడి అడుగులతో 'శోభాయాత్ర'



శోభాయాత్ర నిర్వహిస్తున్న చిన్నారులు

సిద్దిపేట జోన్ : సిద్దిపేట మున్సిపల్ పరిధిలోని 29 వార్డు ఇమాంబాద్‌లో ఆదివారం వినూత్న పద్దతిలో గణేశ్ నిమజ్జనం కొనసా గింది. ఈ వార్డుకు చెందిన చిన్న పిల్లలు తాము ఆడుకునే సైకిల్‌పై వినా యకున్ని ఊరేగించి నిమజ్జనం చేశారు. వినాయక నవరాత్రుల్లో భాగం గానే వార్డుకు చెందిన దుర్గామాతా కాలనీలో చిన్న పిల్లల ఆధ్వర్యంలో చిన్న గణపతిని ప్రతిష్ఠించారు. మూడు రోజుల్లో భాగంగా వినాయకుడి నిమజ్జనాన్ని చేపట్టారు. తల్లిదండ్రుల సమక్షంలో రెండు, మూడేళ్ల వయసు గల చిన్నారులు తాము ఆడుగునే బ్యాండ్ మేళాలను చేతపట్టి చిన్న సైకిల్‌పై వినాయకుడిని ఊరేగించి నిమజ్జనం చేశారు.

రేపు గెజిటెడ్ హెచ్‌ఎంల సంఘం సమావేశం

సిద్దిపేటఅర్బన్: సిద్దిపేట జిల్లా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం సమావేశాన్ని ఈ నెల 29న సాయంత్రం 5గంటలకు పట్టణంలోని ప్రతిభ డిగ్రీ కళాశాలలో నిర్వహించనున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి గన్నె రాజిరెడ్డి, వెంకట్‌రాములు ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సమావేశానికి జిల్లాలోని గజిటెడ్ ప్రధానోపాధ్యాయులంతా హాజరుకావాలని కోరారు.

కరాటేలో జగదేవ్‌పూర్ విద్యార్థుల ప్రతిభ



గోల్డ్ మెడల్స్‌తో విద్యార్థులు

జగదేవ్‌పూర్(గజ్వేల్): హైదరాబాద్‌లోని 33వ నేషనల్ షాటోకాన్ కరాటే టోర్నమెంట్‌లో జగదేవ్‌పూర్‌కు చెందిన విద్యార్థులు తమ ప్రతిభాను చాటారు. షోటోకాన్ కరాటే ఛాంపియన్ షిప్ 2017 హైదరాబాద్‌లోని ఇండోర్ స్టేడియం అంబర్‌పేట్‌లో వివిధ రాష్ట్రాల నుంచి సుమారు 1500 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో జగదేవ్‌పూర్ చెందిన ఎస్‌వీఎన్, సెంట్‌విన్సెంట్ పాఠశాలల విద్యార్థులు వివేక్, రాజులు ఈ పోటీల్లో ప్రతిభను చాటి గోల్డ్ మెడల్ సాధించారు. అలాగే నవదీప్, స్వాదిక్, సిల్వర్ గోల్డ్ మోడల్ సాధించినట్లు పీఈటీ ఆంజనేయులు తెలిపారు. వీరందరికి ఎంపీ ఆంజన్‌కుమార్‌యాదవ్ చేతుల మీదుగా బహుమతులు అందుకున్నారు. జాతీయస్థాయి పోటీల్లో ప్రతిభా చాటడంతో పాఠశాల ప్రిన్సిపాల్ నర్సింలు విద్యార్థులను అభినందించారు.

పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా అశోక్



సిద్దిపేట జోన్ : జిల్లాలోని పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా సిద్దిపేట సీఎస్ఐ చర్చి ఫాదర్ రేవ.అశోక్ ఎన్నికైనట్లు ప్రతినిధి ప్రసాద్ తెలిపారు. ఇటీవల జిల్లాలోని వివిధ చర్చిల పాస్టర్ల సమావేశంలో క్రైస్తవ సంఘ ఎన్నికలను నిర్వహించారు. అందులో అశోక్‌తో పాటు సంఘ ప్రతినిధి ప్రసాద్‌కు వేర్వేరు విభాగాల్లో జిల్లా కమిటీల అధ్యక్షులుగా నియమితులైనట్లు వారు తెలిపారు.

కరపత్రం ఆవిష్కరణ

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): పరీక్షల పేరుతో ఆస్పత్రుల్లో అధిక ఫీజులు వసూలు చేసే సంస్కృతిని నియంత్రించాలని కోరుతూ ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఆదివారం కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి శంకర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆస్పత్రులను మెరుగు పర్చాలని కోరుతూ ఈనెల 28 నుంచి జిల్లాలో అక్టోబర్ 10 వరకు ర్యాలీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో అందె రాజు, బోయిని సంపత్, దానబోయిన నవీన్, సుదర్శన్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడిగా ఇంద్రసేనారెడ్డి



అధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి



ప్రధాన కార్యదర్శి నరేందర్‌రెడ్డి

సిద్దిపేట ఎడ్యుకేషన్ : పీఆర్టీయూ జిల్లా కార్యవర్గాన్ని ఆదివారం స్థానిక కొండమల్లయ్య గార్డెన్‌లో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా మల్లు గారి ఇంద్రసేనారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కొత్త నరేందర్‌రెడ్డి, అసోసియేట్ అధ్యక్షులుగా హనుమారెడ్డి, శివకుమార్‌లతో పాటు మరో 13 మందిని కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

డిజిటల్ లైబ్రరీ ప్రారంభం



పుస్తకాలు చదువుతున్న ప్రిన్సిపాల్

సిద్దిపేట ఎడ్యుకేషన్ : సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆదివారం కళాశాల లైబ్రరీలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి డిజిటల్ లైబ్రరీని ప్రారంభించారు. అనంతరం డిజిటల్ లైబ్రరీలో పలు పుస్తకాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ విద్యార్థులు డిజిటల్ లైబ్రరీని ఉపయోగించుకుని పోటీ పరీక్షల్లో రాణించాలని సూచించారు. వేల సంఖ్యలో పుస్తకాలను డిజిటల్ లైబ్రరీ ద్వారా పొందే వీలుంటుందన్నారు. ప్రతి విద్యార్థి దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రవికుమార్, లైబ్రేరియన్ దుర్గాప్రసాద్, ఉపన్యాసకులు హరినాథశర్మ, హుస్సేన్, భవాని తదితరులు పాల్గొన్నారు.

టీచర్ల సమస్యలను పరిష్కరిస్తాం

- పీఆర్సీ ఏరియర్స్ దశలవారిగా విడుదల
- ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్దన్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న జనార్దన్‌రెడ్డి



సమావేశానికి హాజరైన పీఆర్టీయూ నాయకులు

సిద్దిపేటఎడ్యుకేషన్:

ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం చిత్తశుద్ధితో పరిష్కరిస్తుందని, సీఎంతో సమావేశమై మిగిలిన సమస్యలను పరిష్కరించేందుకు ప్రయత్నిస్తానని ఎమ్మెల్సీ కాటెపల్లి జనార్దన్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని కొండమల్లయ్య గార్డెన్‌లో ప్రొగ్రెస్సీవ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ (పీఆర్‌టీయూ)జిల్లా సర్వసభ్య సమావేశం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ జనార్ధన్‌రెడ్డి హాజరయ్యారు. ఉద్యోగుల సౌకర్యార్థం ప్రభుత్వం వెల్‌నెస్ సెంటర్‌ను ఏర్పాటు చేసిందన్నారు. 90రోజుల చైల్డ్‌కేర్ సెలవులు, భాషాపండితులు, పీఈటీల అప్‌గ్రెడేషన్ సాధనలో రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖా మంత్రి తన్నీరు హరీశ్‌రావు కీలక పాత్రపోశించాడన్నారు. 9నెలల పీఆర్సీ ఏరియర్స్ రూ. 4500ల కోట్లను దశల వారిగా చెల్లించేందుకు సీఎం కేసీఆర్ నిర్ణయించినట్లు చెప్పారు. సీసీఎస్ విధానం రద్దు కోసం అన్ని రాష్ట్రాల నాయకులతో మాట్లాడి జాతీయ స్థాయిలో ఉద్యమించేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు చెప్పారు.

సీపీఎస్‌తో తప్పని ఇబ్బందులు

పీఆర్టీయూ సంఘానికి జాతీయ, అంతర్జాతీయంగా గొప్ప పేరుందని మాజీ ఎమ్మెల్సీ మోహన్‌రెడ్డి అన్నారు. సీపీఎస్ విధానంతో చాలా ఇబ్బందులు ఉన్నాయని దాని రద్దు కోసం జాతీయ స్థాయిలో ఉద్యమించేందుకు కార్యచరణను సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. సెప్టెంబర్ 1న నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలపాలని రాష్ట్ర శాఖ నిర్ణయించినట్లు చెప్పారు. అంతకు ముందు సంఘం జిల్లా అధ్యక్షులు మల్లుగారి ఇంద్రసేనారెడ్డి 9నెలల కాలంలో నిర్వహించిన కార్యక్రమాలు, సభ్యత్వ నమోదు, సాధించిన విజయాలను గూర్చి వివరించారు. ప్రధాన కార్యదర్శి కొత్త నరేందర్‌రెడ్డి కార్యదర్శి నివేదిక, ఆర్థిక నివేదికలను చదివి వినిపించారు. కార్యక్రమంలో పత్రిక సంపాదకవర్గ సభ్యులు కూర రఘోత్తంరెడ్డి, రాష్ట అసోసియేట్ అధ్యక్షులు సత్యనారాయణరెడ్డి, రామిరెడ్డి, నారాయణ రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, భాగ్యారెడ్డి, రవీంద్రకుమార్, మహేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు కరీమొద్దిన్, రవీందర్ రెడ్డి, హన్మారెడ్డి, శ్రీనివాస్, ఆసలక్ష్మణ్, విజయ, కార్యదర్శులు జగన్నాథరెడ్డి, అనీల్‌కుమార్, మల్లారెడ్డి, శ్రీదేవిలతో పాటు ఆయా మండలాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

హలో సాక్షి..
సిద్దిపేట: 98665 53321
సిద్దిపేట రూరల్: 90109 09073
సిద్దిపేట అర్బన్: 99859 16666
చిన్నకోడూరు: 97054 44264
నంగునూరు: 97053 47326
బెజ్జంకి: 94405 01027
చేర్యాల: 80961 45250
కొమురవెల్లి: 95055 07605

సాక్షి సిద్దిపేట
మన సిద్దిపేట
సోమవారం I ఆగస్టు I 28 I 2017



బెజ్జంకి(నర్సాపూర్): బెజ్జంకి మండలం చిలాపూర్‌లో బోరు పంపులు పనిచేయక నీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. గ్రామంలోని మూడు చేతిపంపులూ పనిచేయడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 9866553321

9 రోజులు.. నవరూపాలు

- వినాయకుడికి విశేష పూజలు
- పార్వతీమాత ఫ్యామిలీ యూత్ ప్రత్యేకత
- పట్టణవాసుల్లో విశేష ఆదరణ

సిద్దిపేట జోన్: రోజుకో వైవిధ్యంతో నవరాత్రులు జరిగినన్ని రోజులూ సిద్దిపేట పట్టణ ప్రజల దృష్టిని విశేషంగా ఆకర్షించేది పార్వతిమాత ఫ్యామిలీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపం. అందరిలా కాకుండా వినూత్నంగా నవరాత్రులు నిర్వహిస్తూ ప్రత్యేక గుర్తింపును పొందారు ఇక్కడి నిర్వాహకులు. సిద్దిపేట పట్టణంలోని కమాన్ దిగువ ప్రాంతంలో పార్వతీమాత ఆలయ సమీపంలోని కాలనీ వాసులు 2015లో ఫ్యామిలీ యూత్ అసోసియేషన్ ఏర్పాటు చేశారు. సుమారు రెండు వందల కుటుంబాలు అసోసియేషన్ ద్వారా ఏటా వినాయక చవితి వేడుకలు వైభవంగా నిర్వహిస్తారు. ఈయేడు కూడా వినాయక చవితి వేడుకలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. తొలి రోజు భక్తిశ్రద్ధలతో లక్ష బిల్వార్చన నిర్వహించి స్వామివారిని అందంగా అలంకరించారు. రెండో రోజు స్వామి వారి సన్నిధిలో పుస్తకాలు, పెన్నులు ఉంచి పూజలు చేస్తారు. అనంతరం రకరకాల నైవేద్యాలు సమర్పిస్తారు. ఆదివారం పెన్నులు, పుస్తకాలు, చప్పన్ భోగ్ నైవేద్యాలు స్వామికి సమర్పించి విశిష్ట పూజలు నిర్వహించారు.



లక్ష బిల్వార్చనలో గణేశుడు

- మూడోరోజు మంగళవారం వెజిటబుల్ గణేశుడిగా స్వామి దర్శనమిస్తాడు. పండ్లు, కూరగాయలతో గణేశుడి విగ్రహాన్ని అలంకరిస్తారు.
- నాలుగోరోజు జరిగే లక్ష పుష్పార్చన అత్యంత విశేషమైనది. మంగళవారం పుష్పార్చన వైభవంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు.
- ఐదో రోజు స్వామివారికి ప్రీతిపాత్రమైన గరికలతో ప్రత్యేక పూజలు చేశారు. లక్ష గరికలతో ప్రత్యేకంగా అలంకరించి విశిష్ట పూజలు చేస్తారు.
- ఆరో రోజు స్వామి విగ్రహాన్ని కొత్త కరెన్సీ నోట్లతో అందంగా అలంకరించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గతేడాది ఆరు లక్షల రూపాయలతో స్వామివారిని అలంకరించారు.
- వచ్చే నెల ఒకటో తేదీన ఏడోరోజు సామూహిక కుంకుమార్చనలు నిర్వహిస్తారు. కార్యక్రమంలో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొంటారు. అనంతరం స్వామివారికి ప్రత్యేకాలంకరణ చేస్తారు.
- ఎనిమిదో రోజు అన్నపూజ నిర్వహించనున్నారు.
- చివరి రోజు స్వామివారికి అత్యంత ప్రీతిపాత్రమైన ఉండ్రాళ్లతో మహా నైవేద్యం సమర్పిస్తారు.

తైక్వాండో పోటీలు ప్రారంభం

సిద్దిపేట ప్రశాంత్‌నగర్: విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలని జిల్లా ఎస్సీ కార్పొరేషన్ అభివృద్ధి అధికారి చరణ్‌దాస్ సూచించారు. ఆదివారం స్థానిక మినీ స్టేడియంలో పట్టణ స్థాయి తైక్వాండో పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. తైక్వాండో ఆత్మరక్షణతో పాటు శారీరక, మానసిక వికాసానికి దోహదం చేస్తుందన్నారు. అండర్ 14, 17 విభాగాల్లో పలువురు క్రీడాకారులు తలపడ్డారు. అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రాచకొండ శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు రామ్మోహన్, జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్ పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం

సిద్దిపేట జోన్: సిద్దిపేట 32వ వార్డులో భారత్ సేన యూత్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని కౌన్సిలర్లు చిప్ప ప్రభాకర్, బర్ల మల్లికార్జున్, బ్రహ్మం, శ్రీకాంత్ గౌడ్ శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో నరేశ్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

ప్రాజెక్టుల నిర్మాణానికి ప్రజల మద్దతు

ప్రతి పక్షాల రద్ధాంతం అర్థరహితం

సిద్దిపేటఅర్బన్: ప్రాజెక్టుల నిర్మాణానికి అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా మద్దతు తెలుపుతున్నారని సిద్దిపేట ఆత్మకమిటీ డైరెక్టర్ కనకమల్లయ్య అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ జిల్లాలో కాళేశ్వరంపై పర్యావరణ అభిప్రాయ సేకరణకు ప్రజలు, రైతులు పెద్దసంఖ్యలో హాజరై ప్రాజెక్టులు కట్టాలని కోరారన్నారు. ప్రాజెక్టులు కడితేన మన ప్రాంతం సస్యశ్యామలం అవుతుందని ప్రజలు కోరుకుంటే ప్రతిపక్షాలు మాత్రం రైతులను రెచ్చగొట్టి తమ ఉనికి కోసం నిరసనలు, రాస్తారోకోలు చేయడం సిగ్గుచేటన్నారు. గోదావరి నీళ్ల సిద్దిపేటకు తెచ్చేందుకు మంత్రి హరీశ్‌రావు భగీరథ ప్రయత్నం చేస్తున్నారన్నారు. మంచి పనికి మద్దతు తెలుపాల్సింది పోయి రెచ్చగొట్టి రాజకీయాలు చేయడం పనికి మాలిన రాజకీయమన్నారు. ప్రతిపక్షాల తీరు మారకపోతే రాబోయే రోజుల్లో ప్రజలే వారికి బుద్ధి చెబుతారన్నారు. ఈ సమావేశంలో మిట్టపల్లి పీఏసీఎస్ డైరెక్టర్ కిట్టుగౌడ్ పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలపై పోరు

చిన్నకోడూరు(సిద్దిపేట): విద్యారంగ సమస్యలపై ఏబీవీపీ ఆధ్వర్యంలో నిరంతరం పోరాటాలు చేస్తామని ఏబీవీపీ జిల్లా నాయకుడు నారాయణ రావుపేట లింగం అన్నారు. ఆదివారం చిన్నకోడూరులో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల హామీలను పూర్తిగా విస్మరిస్తోందన్నారు. కేజీ టు పీజీ ఉచిత విద్య ఇప్పటికీ అమలు కావడం లేదని విమర్శించారు. విద్యాహక్కు చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో సమస్యలతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఖాళీగా ఉన్న పోస్టులు వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో..

పాపన్న జయంతిని అధికారికంగా నిర్వహించాలి

చేర్యాల(సిద్దిపేట): బహుజన విప్లవ యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని సర్వాయి పాపన్న గౌడ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం చేర్యాలలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బూరగోని శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీపీ మేడిశెట్టి శ్రీధర్, జిల్లా కన్వీనర్ నర్సింహులు, మండలాధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ ట్యాంక్ బండ్‌పై పాపన్న విగ్రహం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు రవిచందర్‌గౌడ్, రామస్వామిగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, నర్సింగరావు, నాయకులు కనకయ్యగౌడ్, చంద్రయ్యగౌడ్, అరుణ్‌కుమార్‌గౌడ్, సుదర్శన్‌గౌడ్, గోపాల్‌గౌడ్, సత్యనారాయణగౌడ్, సత్యనారాయణగౌడ్, రాంచంద్రం, కృష్ణ, టీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు శివగారి అంజయ్య, యాదయ్య పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

వార్డు సమస్యలు పరిష్కరించాలి

చేర్యాల(సిద్దిపేట): చేర్యాల మండలం ఆకునూరులోని రెండో వార్డులో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలి. వార్డులో ముఖ్యంగా డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక పోవడంతో మురుగు నీరు రోడ్లపై ప్రవహిస్తోంది. సీసీ రోడ్లు, వీధి దీపాలు లేక వర్షాకాలం ప్రజలు బయటకు రావాలంటేనే జంకుతున్నారు. వెంటనే అధికారులు స్పందించి వార్డులో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి.



–నూనె జనార్దన్, రెండోవార్డు, ఆకునూరు

వెండితెర



సిద్దిపేటలో..
నిన్ను కోరి
వెంకటేశ్వరా కళామందిర్
11.15, 2.15, 6.00,9.00.
శమంతకమణి
శ్రీనివాస్ డీలక్స్
11.15, 2.15, 6.00,9.00
పటేల్ ఎస్ఐఆర్
బాలాజీ డీలక్స్ 11.00, 2.00, 6.00, 9.15.
దువ్వాడ జగన్నాథం
సీతారామాంజనేయ

కాళేశ్వరంతోనే బంగారు తెలంగాణ

సిద్దిపేట జోన్: కాళేశ్వరం ప్రాజెక్ట్‌తోనే తెలంగాణ సస్యశ్యామలమవుతుందని, బంగారు తెలంగాణ సాకారమవుతుందని టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కిషన్ రావు పేర్కొన్నారు. ఆదివారం సిద్దిపేటలో విలేకరులతో మాట్లాడారు. పోరాటాలతో సాధించుకున్న రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా తీర్చిదిద్దుకోవాలన్నారు. ఈ ప్రాంత రైతాంగానికి సాగు నీరు అందించేందుకు కాళేశ్వరం ప్రాజెక్ట్ ద్వారా కొండపోచమ్మ, మల్లన్నసాగర్, రంగనాయకసాగర్, అనంతగిరి ప్రాజెక్టులు నిర్మించి కోటి ఎకరాలకు నీరు అందించే దిశగా కృషి జరుగుతోందన్నారు. ప్రతిపక్షాలు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు చంద్రశేఖర్, శ్రీనివాస్‌వర్మ తదితరులు పాల్గొన్నారు.

'మిషన్ భగీరథ' ప్రజలకు వరం

చిన్నకోడూరు(సిద్దిపేట): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ పథకం ప్రజలకు వరం లాంటిదని ఎంపీపీ కూర మాణిక్యరెడ్డి అన్నారు. ఆదివారం పలు గ్రామాల్లో పనులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ పథకానికి శ్రీకారం చుట్టారన్నారు. ఇప్పటికే అన్ని గ్రామాల్లో ట్యాంకుల నిర్మాణాలు పూర్తయ్యాయని, పైప్‌లైన్ పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. పేద ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

పరామర్శ

బెజ్జంకి(సిద్దిపేట): బెజ్జంకి మండలం కల్లెపెల్లిలో ఇటీవల మృతిచెందిన ఇరుమల్ల ఐలయ్య, వెగ్గలం అనంతవ్వ కుటుంబాలను మాజీ ప్రభుత్వ విప్, పీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ ఆరెపల్లె మోహన్ ఆదివారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడిన కాంగ్రెస్ సీనియర్ నేత చెలుకల నర్సింహారెడ్డిని పరామర్శించారు. ఆయనవెంట కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ రవీందర్‌రెడ్డి, నాయకులు శ్రీనివాస్, మోహన్‌రెడ్డి, కల్లెపెల్లి ఎంపీటీసీ కప్పు రాజయ్య, గుగ్గిల్ల సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్, సహకార సంఘం డైరెక్టర్ మహిపాల్‌రెడ్డి, శంకర్ తదితరులు ఉన్నారు.



మరమ్మతులు చేయరూ..!

బెజ్జంకి(సిద్దిపేట): బెజ్జంకి నుంచి వివిధ గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారులపై కల్వర్టులకు మరమ్మతులు చేయించకపోవడంతో ప్రయాణానికి అసౌకర్యం కలుగుతోంది. వర్షాకాలం ఇబ్బందులు రెట్టింపవుతున్నాయి. పోతారం, కల్లెపెల్లి, గూడెం, బేగంపేట, వడ్లూర్ గ్రామాల మధ్య శిథిలావస్థకు చేరిన కల్వర్టులకు మరమ్మతులు చేయించాలని స్థానికులు కోరుతున్నారు.

వడ్డెర కుటుంబాలను ఆదుకోవాలి

చిన్నకోడూరు(సిద్దిపేట): రంగనాయకసాగర్ ప్రాజెక్టు నిర్మాణంతో కులవృత్తులతోపాటు జీవనోపాధి కోల్పోతున్న తమ కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని మండలంలోని చంద్లాపూర్‌కు చెందిన వడ్డెర కులస్తులు కోరారు. ఆదివారం వారు విలేకరులతో మాట్లాడారు. సర్వే నం. 223, 224లో పదెకరాల విస్తీర్ణంలో యాభై ఏళ్లుగా బండ కొట్టుకుంటూ జీవనం సాగిస్తున్నామన్నాని, రిజర్వాయర్‌లో ముంపునకు గురికావడంతో తమ ఉపాధి అవకాశాలు కోల్పోయి కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదముందని ఆవేదన వ్యక్తంచేశారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జంగిటి శ్రీనివాస్ మాట్లాడుతూ బండలు కొట్టుకుంటూ జీవిస్తున్న వడ్డెరలను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలన్నారు. ముంపు బాధితులతో పాటు కులవృత్తుల వారికి న్యాయం చేస్తామని చెప్పిన ప్రభుత్వం వడ్డెరలను విస్మరించడం బాధాకరమన్నారు. ప్రభుత్వం వడ్డెర కుటుంబాలకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు ప్రతి కుటుంబానికి మూడెకరాల భూమి పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో వడ్డెర సంఘం నాయకులు వల్లెపు రంగయ్య, కనకయ్య, ధర్మరాజు, మల్లేశం, స్వామి, రామచంద్రం, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న వడ్డెర కులస్తులు

విఘ్నేశ్వరుడి పూజలో సీఐ దంపతులు



చేర్యాల(సిద్దిపేట): వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం చేర్యాల శ్రీనగర్ కాలనీలో ఏర్పాటు చేసిన మండపంలో సీఐ వై.చంద్రశేఖర్‌గౌడ్ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు.

రాఘవాపూర్‌లో...

సిద్దిపేట రూరల్: మండల పరిధిలోని రాఘవాపూర్‌లో సిద్ది వినాయక యూత్ ఆధ్వర్యంలో ఎనిమిదేళ్లుగా ఉత్సవాలు జరుగుతున్నాయని నిర్వాహకులు తెలిపారు. ఆరోరోజు హోమం, అన్నదానం నిర్వహించనున్నట్లు అధ్యక్షుడు స్వామి పేర్కొన్నారు. ఆదివారం ప్రత్యేకపూజలు నిర్వహించారు.

లక్ష్మీపూర్‌లో కుంకుమార్చన

బెజ్జంకి(సిద్దిపేట): బెజ్జంకి మండలం లక్ష్మీపూర్‌లో శ్రీగణేశ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో ఆదివారం కుంకుమ పూజలు నిర్వహించారు. 11మంది దంపతులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

రేపు రెడ్డి ఐక్యవేదిక సమావేశం

కొమురవెల్లి(సిద్దిపేట): కొమురవెల్లిలో మంగళవారం రెడ్డి ఐక్యవేదిక, యువజన విభాగాల మండల కమిటీ సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా సలహాదారుడు దండ్యాల లక్ష్మారెడ్డి తెలిపారు. ఆదివారం మండల కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ ప్రధాన కార్యదర్శి జక్కిరెడ్డి నరేందర్‌రెడ్డి, జిల్లా కన్వీనర్ పుర్మ రాంరెడ్డి, ముఖ్య సలహాదారు మహిపాల్‌రెడ్డి, జిల్లా కోకన్వీనర్ వెంకట్‌రెడ్డి హాజరవుతారన్నారు. అనంతరం గ్రామ కమిటీలు నియమించనున్నట్లు తెలిపారు.

విశ్వబ్రాహ్మణ సంఘం కార్యవర్గం

బెజ్జంకి(సిద్దిపేట): విశ్వబ్రాహ్మణ సంఘం బెజ్జంకి మండల నూతన కార్యవర్గాన్ని ఆదివారం సత్యార్జున గార్డెన్‌లో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నర్సింహాచారి, ప్రధాన కార్యదర్శిగా వెగ్గలం రాము, కోశాధికారిగా వనపర్తి నర్సింహాచారి ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా రాజగోపాలాచారి, సహాయ అధికారిగా సూర్యప్రకాశ్ వ్యవహరించారు.

చేర్యాల పట్టణ కమిటీ

చేర్యాల(సిద్దిపేట): మండలాధ్యక్షుడు పరిపూర్ణం అధ్యక్షతన జరిగిన ఎన్నికల్లో చేర్యాల పట్టణాధ్యక్షుడిగా రాళ్లబండి గురుమూర్తి, ప్రధాన కార్యదర్శిగా కుమారస్వామి, కోశాధికారిగా చిన్నశ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా వెంకటాచారి, సహాయ కార్యదర్శులుగా శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, గౌరవాధ్యక్షుడిగా నారాయణ, వెంకటనర్సయ్య, సభ్యులుగా సాంబయ్య, మహేశ్, ముత్తిలింగం, వెంకటేశ్వర్లు, రామాచారి, యాదగిరి, సలహాదారులుగా రమేశ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

Zone Guide

నేడు గాగిల్లాపూర్‌లో ఎమ్మెల్యే పర్యటన

బెజ్జంకి(సిద్దిపేట): బెజ్జంకి మండలం గాగిల్లాపూర్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించేందుకు మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ సోమవారం పర్యటిస్తారని టీఆర్ఎస్ నాయకుడు అన్నాడి సత్యనారాయణరెడ్డి, సర్పంచ్ మాచం శ్రీనివాస్ తెలిపారు. సీసీ రోడ్లు ప్రారంభించిన అనంతరం పంచాయతీ, మహిళా సంఘం భవనాలకు ఆయన శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు.

నేడు సిద్దిపేటలో 2కె రన్

ప్రశాంత్ నగర్(సిద్దిపేట): ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా సిద్దిపేటలో వ్యాయామ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో సోమవారం 2కె రన్ నిర్వహిస్తున్నట్లు తోట సతీశ్ తెలిపారు. పట్టణంలో ఉదయం ఏడు గంటలకు ముస్తాబాద్ సర్కిల్ నుంచి పరుగు ప్రారంభమవుతుందని తెలిపారు. విద్యార్థులు, క్రీడాకారులు హాజరు కావాలని కోరారు.

నేడు ఉపాధ్యాయుల నిరసన ర్యాలీ

చిన్నకోడూరు(సిద్దిపేట): సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో సోమవారం చిన్నకోడూరులో నిరసన ర్యాలీ నిర్వహిస్తున్నట్లు జాక్టో నేత నర్సింహాచారి తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ వచ్చేనెల ఒకటో తేదీన విద్రోహదినంగా పాటించాలని కోరారు. నిరసనల్లో ఉద్యోగ, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. సమావేశంలో నాయకులు లక్ష్మయ్య, రవీందర్ రెడ్డి, సత్యం తదితరులు పాల్గొన్నారు.

ఎంఎస్ఎఫ్ డివిజన్ ఇన్‌చార్జిగా నర్సింలు

సిద్దిపేట ఎడ్యుకేషన్: మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్(ఎంఎస్ఎఫ్) డివిజన్ ఇన్‌చార్జిగా సుందు నర్సింలు మాదిగ నియమితులయ్యారు. జాతీయ ఉపాధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాస్ ఆదివారం ఆయన పేరును ప్రకటించారు. ఎస్సీ వర్గీకరణ కోసం మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో పోరాడతామని ఆయన అన్నారు.

ఇంటర్వ్యూ

ముస్త్యాల అరుణ
అంశం: తాగునీటి సరఫరా
సర్పంచ్, చేర్యాల



సాక్షి: గ్రామంలో ఎన్ని వార్డులు, హాబిటేషన్లు ఉన్నాయి?
సర్పంచ్: చేర్యాల గ్రామంలో 20 వార్డులు, 16 హాబిటేషన్లు ఉన్నాయి. 22వేల పైచిలుకు జనాభా.
సాక్షి: తాగునీటి సమస్య అధిగమించేందుకు ఎలాంటి చర్యలు తీసుకున్నారు?
సర్పంచ్: గత వేసవిలో తాగునీటి సమస్యను అధిగమించేందుకు ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి సహకారంతో నాలుగు బోర్లు వేశాం. పంచాయతీ నిధుల నుంచి నాలుగు బోర్లు వేసి మోటార్లు బిగించాం. పాత బోర్లలోనూ మోటార్లు బిగించి నీటిసమస్య కలగకుండా చర్యలు తీసుకున్నాం. ప్రస్తుతం మిషన్ భగీరథతో నీటి సమస్య తీరింది. ఇప్పటికే యాభై శాతం పనులు పూర్తయ్యాయి.
సాక్షి: మిషన్ భగీరథ ద్వారా ఎన్ని నల్లా కనెక్షన్లు ఇచ్చారు?
సర్పంచ్: హాబిటేషన్లలో కనెక్షన్లు జరుగుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో గల్లీలు చిన్నగా ఉండడంతో సమయం ఎక్కువ తీసుకుంటోంది. త్వరలోనే గ్రామంలోని అన్ని గృహాలకూ నల్లా కనెక్షన్లు ఇస్తాం.
సాక్షి: ప్రజలకు మీరిచ్చే సలహాలు?
సర్పంచ్: నీటిని పొదుపుగా వినియోగించుకోవాలి. అనవసరంగా వృథా చేయొద్దు.

–చేర్యాల(సిద్దిపేట)

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో...



మిరుదొడ్డి(దుబ్బాక): మండల పరిధిలోని చెప్యాలలో మిషన్ భగీరథ కింద ఇంటింటికీ తాగు నీటిని అందించడానికి సీసీ రోడ్లను ధ్వంసం చేసి పైపులైన్లు వేశారు. కానీ ధ్వంసం అయిన రోడ్లను యథా విధిగా మార్చడంలో కాంట్రాక్టర్లు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఫలితంగా ధ్వంసమైన సీసీ రోడ్లపై రాత్రి పూట నడవాలంటే ఇబ్బందిగా ఉంది. అధికారులు తక్షణమే సమస్యను పరిష్కరించాలి.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9989066762

కొత్తపల్లి.. కొంగొత్త కళ

- ప్రగతి దిశగా పరుగులు
- స్వచ్ఛత వైపు అడుగులు వేస్తున్న గ్రామం

రాయపోలు(దుబ్బాక):కొత్తపల్లి.. రాయపోలు మండల కేంద్రానికి అతి సమీపంలోని ఈ గ్రామం ప్రగతి దిశగా పయనిస్తోంది. చాలాకాలంగా అభివృద్ధికి అమడ దూరంలో నిలిచిన కొత్తపల్లి.. కొంగొత్త కళను సంతరించుకుంటుంది. నలువైపులా రహదారులు.. రహదారులకిరువైపులా పచ్చని మొక్కలు.. ఊరు చుట్టూ చెరువులు.. చెరువుల నిండా నీళ్లు.. అబ్బురపరిచేలా దర్శనమిస్తున్నాయి. గ్రామంలోని వీధుల్లో సిమెంటు రోడ్లు.. ఇంటింటికీ మరుగుదొడ్లు స్వచ్ఛత వైపు పరుగులు తీయిస్తున్నాయి. 'మన ఊరు'లో భాగంగా 'సాక్షి' ఆదివారం గ్రామంలో పర్యటించింది. ఆ వివరాలిలా..

ప్రధాన జీవానాధారం వ్యవసాయం..

రాయపోలు మండల పరిధిలోని కొత్తపల్లి, మధిర గ్రామం కిష్టసాగర్‌తో కలిసి 333 కుటుంబాలు జీవిస్తున్నాయి. ఇక్కడి ప్రజల ప్రధాన జీవనాధారం వ్యవసాయం. దాదాపు 95 శాతం వరకు ప్రజలు వ్యవసాయాన్ని నమ్ముకుని జీవిస్తున్నారు. ప్రధానంగా పత్తి, మొక్కజొన్న, వరి పంటలు సాగవుతాయి. వర్షాధారం, బోరుబావులే ఆధారంగా పంటలు వేస్తుంటారు

ప్రగతి పథంలో..

కొత్తపల్లిలో ఇటీవల కాలంలో ప్రగతి దిశగా పరుగులు పెడుతోంది. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాకారమయ్యాక గ్రామంలో మురుగుకాల్వలు, సీసీరోడ్లు నిర్మితమయ్యాయి. ఇటీవల రూ.30లక్షలతో సిమెంటు రోడ్లు నిర్మించారు. ఇంటింటికీ నల్లా కనెక్షన్, మిషన్ కాకతీయ ఫలాలు గ్రామంలో కన్పిస్తున్నాయి. అలాగే దౌల్తాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ రణం జ్యోతి.. కొత్తపల్లి గ్రామాన్ని దత్తత తీసుకోని అభివృద్ధికి సహాయ పడుతున్నారు. స్వచ్ఛ కొత్తపల్లి దిశగా అడుగులు వేస్తుంది. మధిర గ్రామం కిష్టసాగర్‌తో పాటు కొత్తపల్లిలో సర్పంచ్ మౌనికతో కలిసి ఏఎంసీ చైర్మన్ పలుమార్లు గ్రామంలో పర్యటించి మరుగుదొడ్ల ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. ఈ మేరకు కిష్టసాగర్‌లో వందశాతం నిర్మాణం పూర్తికాగా.. కొత్తపల్లిలోనూ మరో 30 మరుగుదొడ్లు నిర్మిస్తే శతశాతం పూర్తయినట్లవుతుంది.



గ్రామపంచాయతీ కార్యాలయం



గ్రామంలోని పెద్ద చెర్వు

దత్తత తీసుకున్నా..



ఎమ్మెల్యే రామలింగారెడ్డి సూచనలమేరకు కొత్తపల్లిని దత్తత తీసుకున్నాం. స్వచ్ఛ కొత్తపల్లి సాధించేందుకు కృషిచేస్తున్నాం. ఇప్పటికే దాదాపు లక్ష్యాన్ని చేరుకున్నాం. గ్రామస్తులు సహకరించడంతో ఇంటింటా మరుగుదొడ్లు నిర్మించగలిగాం. సీసీరోడ్లకు నిధులు సమకూర్చి ఊరంతా వేయించేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

– రణం జ్యోతి, ఏఎంసీ చైర్మన్, దౌల్తాబాద్

సమష్టి కృషితో..



గ్రామస్తుల సహకారంతో పనులు చేపడుతున్నాం. ఎమ్మెల్యే, ఏఎంసీ చైర్మన్లు మా గ్రామాన్ని ప్రత్యేకంగా తీర్చిదిద్దేందుకు కృషిచేస్తున్నారు. వారి సహకారాన్ని సద్వినియోగం చేసుకుంటున్నాం. ఇప్పటికే చాలావరకు సీసీరోడ్లు వేశాం. మరికొన్ని వీధుల్లో వేయాల్సి ఉంది.

– మిద్దెల మౌనిక, సర్పంచ్, కొత్తపల్లి

న్యూస్ బాక్స్

దళిత విద్యార్థిని చితకబాదిన హెచ్‌ఎంను సస్పెండ్ చేయాలి



దుబ్బాక:సిద్దిపేట జిల్లా మండల కేంద్రమైన హుస్నాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న దళిత విద్యార్థిని చితకబాదిన హెడ్మాస్టర్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఆకుల భరత్ డిమాండ్ చేశారు. ఆదివారం దుబ్బాక విలేకరులతో ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు విద్యా బుద్ధులు నేర్పాల్సిన ఉపాధ్యాయులే చితక బాదడం, విద్యార్థులపై కుల వివక్షను ప్రదర్శించడంపై మండిపడ్డారు. బాధ్యుడైన హెడ్మాస్టర్‌పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పేద విద్యార్థుల చదువు పేరుతో లక్షలకు లక్షల జీతాలు తీసుకుంటూ దళిత విద్యార్థులను అంటరానితనం పేరుతో వేధించడం సరికాదన్నారు. హెడ్మాస్టర్‌పై చర్యలు తీసుకోకుంటే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు రాము, సాయి, చింటు, ఎల్లం, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహించాలి

మిరుదొడ్డి(దుబ్బాక): సెప్టెంబర్ 17ను రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహించాలని బీజేవైఎం జిల్లా ప్రదాన కార్యదర్శి గంజి కొండల్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం మిరుదొడ్డిలో ఆయన మాట్లాడుతూ... నిజాం నవాబుల నుంచి విముక్తి పొందిన తెలంగాణ విమోచన దినాన్ని ప్రభుత్వం జాతీయ పతాకాన్ని ఎగుర వేయాలన్నారు. తెలంగాణ విమోచన దినాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించకుంటే బీజేవైఎం ఆధ్వర్యంలో ప్రభుత్వ కార్యాలయాలతో పాటు వాడ వాడలా త్రివర్ణ పతాకాలను ఎగురవేసి జాతీయ గీతాలు ఆలపిస్తామని స్పష్టం చేశారు.

నిధుల మంజూరుపై హర్షం



ఎంపీపీ పద్మ

దుబ్బాకరూరల్ (దుబ్బాక):నియోజకవర్గ కేంద్రమైన దుబ్బాక పట్టణంలో అంబేడ్కర్ భవన నిర్మాణానికి ప్రభుత్వం రూ.50లక్షల నిధులు మంజూరు చేయడంపై ఎంపీపీ ర్యాకం పద్మ హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం దుబ్బాకలో విలేకరులతో మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీల అభివృద్ధి కోసం ప్రభుత్వం భారీగా నిధులు కేటాయిస్తుందన్నారు. ఎమ్మెల్యే కృషితో నియోజకవర్గంలోని ప్రతి మారుమూల గ్రామం అభివృద్ధిలో ముందుకు దూసుకు పోతుందన్నారు. నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే రామలింగారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

లోకల్ వాయిస్

గ్రాట్యుటీ ఇప్పించాలి



మిరుదొడ్డి(దుబ్బాక): తపాలా శాఖలో బీపీఎం (బ్రాంచ్ పోస్టు మాస్టర్)గా 34 ఏళ్లుగా సర్వీస్ చేసి రిటైరయ్యాను. రిటైరయ్యి ఇంచుమించు ఐదేళ్లు కావస్తుంది. కానీ తపాలా డిపార్టుమెంట్ నుంచి నాకు రావాల్సిన గ్రాడ్యూటీ డబ్బులు రావడం లేదు. మెదక్ సూపరింటెండెంట్ పోస్టల్ ఆఫీసు చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నా . ఎవరూ పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు కలగజేసుకుని తనకు రావాల్సిన గ్రాడ్యూటీ డబ్బులు ఇప్పించాలని మనవి చేకుంటున్నాను.

–లింగం గౌడ్, రిటైర్డ్ బ్రాంచి పోస్టు మాస్టర్, అందె, మిరుదొడ్డి

వెండితెర



దుబ్బాక:జయ జానకి నాయక (శ్రీనివాస11.00,2.00,6.009.00
గజ్వేల్:జయ జానకి నాయక 11.00,2.00,6.0,9.0 –సంతోష్
గజ్వేల్: 11.00,2.00,6.00, 9.00
నేనేరాజు నేనే మంత్రి(యాదగిరి)

న్యూస్ బాక్స్

దుబ్బాక యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా భూపాల్ గౌడ్

మిరుదొడ్డి(దుబ్బాక): దుబ్బాక అసెంబ్లీ యువజన కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా చెన్నై భూపాల్ గౌడ్ (మిరుదొడ్డి) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాయపోల్ మండల కేంద్రంలో ఆదివారం జరిగిన కాంగ్రెస్ యువజన గర్జన కార్యక్రమంలో మెదక్ పార్లమెంట్ పార్టీ ఇన్‌చార్జి డా. శ్రావణ్ కుమార్ రెడ్డి భూపాల్ గౌడ్‌ను నియమిస్తూ ఈ మేరకు నియామక పత్రం అందించారు. ఈ సందర్భంగా దుబ్బాక అసెంబ్లీ యువజన కాంగ్రెస్ వర్కింగ్ నూతన ప్రెసిడెంట్‌గా నియమితులైన భూపాల్ గౌడ్ మాట్లాడుతూ నియోజక వర్గంలో యువజన కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకంతో వర్కింగ్ ప్రెసిడెంట్ పదవిని అప్పగించిన మెదక్ పార్లమెంట్ పార్టీ ఇన్‌చార్జి శ్రావణ్‌కుమార్‌రెడ్డికి, మెదక్ పార్లమెంట్ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంతోష్‌రెడ్డిలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

సర్పంచ్‌కు నేతల పరామర్శ



మోహన్‌రావును పరామర్శిస్తున్న ఎంపీ, ప్రభాకర్‌రెడ్డి ఎమ్మెల్యే రామలింగారెడ్డి



పరామర్శిస్తున్న మాజీ మంత్రి ముత్యంరెడ్డి

రాయపోలు(దుబ్బాక):దౌల్తాబాద్ మండలం దొమ్మాట సర్పంచ్ మోహన్‌రావును పలువురు నేతలు పరామర్శించారు. నాలుగురోజుల క్రితం మోహన్‌రావు తల్లి గంగమ్మ గుండెపోటుతో మృతిచెందింది. కాగా ఆదివారం మోహన్‌రావును మాజీ మంత్రి ముత్యంరెడ్డి పరామర్శించారు. అనంతరం మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే రామలింగారెడ్డి పరామర్శించి వివరాలు తెలుసుకున్నారు. ఆ తర్వాత టీపీసీసీ కార్యదర్శి డా.శ్రవణ్‌కుమార్‌రెడ్డి మోహన్‌రావును పరామర్శించి ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.

జెర.. జాగ్రత్త సుమీ..!



మండల పరిధిలోని వీరారెడ్డిపల్లిలో హరిత హారంలో నాటిన ఓ మొక్కకు అమర్చిన ట్రీగార్డు పై భాగంలో ఓ పాము చిక్కుకుని నానా తంటాలు పడింది. గమనిస్తే తప్ప కనిపించనంతగా ఇమిడి పోయింది. ఎవరైనా గమనించకుండా చేయి వేశారో గుండె గుభేలే. ఈ దృశ్యాన్ని 'సాక్షి' కెమెరా క్లిక్‌మనిపించింది. మొక్కలను సరి చేయడానికి వెళ్లే పర్యావరణ ప్రేమికులు ముందు జెర నిశితంగా ట్రీగార్డులను పరిశీలించడం ఉత్తమమేమో... ఇలాంటి పాములు పొంచి ఉంటున్నాయి. జెర జాగ్రత్త సుమీ....!

Zone Guide

మల్లన్నకు ప్రత్యేక పూజలు

దుబ్బాకరూరల్(దుబ్బాక):మండలంలోని చౌదర్ పల్లిలో శ్రీదుబ్బరాజేశ్వరస్వామి దేవాలయంలో ప్రతి సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. దేవాలయానికి మండలంలోని ప్రజలే కాకుండా ఇతర జిల్లాలకు చెందిన ప్రజలు వచ్చి మొక్కులు తీర్చుకుంటారు.

నేడు ప్రజావాణి

దుబ్బాకరూరల్(దుబ్బాక):దుబ్బాక తహసీల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తారు. ఏవైన సమస్యలు ఉంటే మండలంలోని ప్రజలు ప్రజావాణిలో దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ అరుణ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు వినియోగించుకోవాలని ఆమె తెలిపారు.

బొజ్జ గణపయ్యకు పూజలు

మిరుదొడ్డి(దుబ్బాక): మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో కొలువుదీరిన బొజ్జ గణపయ్యలు ఘనంగా పూజలందుకుంటున్నారు. వివిధ యువజన సంఘాల ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాథులకు భక్తులు ఉదయం సాయంత్రం పూట ప్రత్యేక పూజలు నిర్వహించి తమ తమ మొక్కులు చెల్లించుకుంటున్నారు. పూజల్లో చిన్నారులు సైతం భక్తిశ్రద్ధలతో పాల్గొంటున్నారు. భక్తుల చేత ఘనంగా పూజలందుకుంటున్నాయి.



దుబ్బాక:హిందు సేవా సమితి ఆధ్వర్యంలో..

దుబ్బాకరూరల్(దుబ్బాక):వినాయక నవరాత్రి ఉత్సవాలు ఆదివారం మూడవ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా మండలంలోని ప్రజలు, వివిధ సంఘాలు, యూత్ అసోసియేషన్‌ల ఆధ్వర్యంలో గణనాథులకు ప్రత్యేక పూజలు చేస్తున్నారు.



మిరుదొడ్డి:పూజల్లో పాల్గొన్న చిన్నారులు

హిందు సేవా సమితి ఆధ్వర్యంలో ..

హిందు సేవా సమితి ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ప్రతి సంవత్సరం ఆటపాటలతో ఉత్సవాలు జరుపుతారు. పట్టణంలోని ప్రతి ఒక్కరూ వచ్చి గణనాథునికి ప్రత్యేక పూజలు చేస్తారు. కార్యక్రమంలో హిందు సేవా సమితి అధ్యక్షుడు ఆస రాజశేఖర్, ఉపాధ్యక్షుడు జగ్గారి శ్రీకాంత్, సభ్యులు అనిల్, బాను, సుమన్, నవకాంత్ పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

పూజారి నాగరాణి
అంశం :తాగునీటి సమస్య
రామేశ్వరం పల్లి సర్పంచ్



ప్రశ్న: గ్రామ జనాభా ఎంత, గ్రామంలో ఎన్ని కుటుంబాలు ఉన్నాయి?

జవాబు: గ్రామ జనాభా 1020, కుటుంబాలు 216 ఉన్నాయి.

ప్రశ్న: మీ గ్రామంలో తాగునీటి సమస్య ఉందా?

జవాబు: ఉమ్మడి రాష్ట్ర పాలనలో గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉండేది.

ప్రశ్న: తీవ్రంగా ఉన్న తాగు నీటి సమస్యను ఎలా అధిగమించారు?

జవాబు: గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యకు మొదటి ప్రాధాన్యత ఇచ్చాం.ఎమ్మెల్యే కృషితో బోరు బావులను తవ్వించగా వాటిలో సమృద్ధిగా నీటి సౌకర్యం లభించింది. వాటికి విద్యుత్ మోటార్లను బిగించి తాగు నీటి సమస్యను తీర్చాం.

ప్రశ్న: మీ గ్రామంలో మిషన్ భగీరథ పనులు ప్రారంభమయ్యాయ?

జవాబు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ పథకం పనులు గ్రామంలో ఇప్పటికే పూర్తయ్యాయి. గోదావరి జలాలను కూడా గ్రామస్తులకు అందజేస్తున్నాం.

ప్రశ్న: మిషన్ భగీరథ పథకం కింద ఎన్ని కుటుంబాలకు నల్లా కనెక్షన్లు ఇచ్చారు?

జవాబు: మిషన్ భగీరథ పథకం కింద 216 పైగా నల్లా కనెక్షన్లు ఇచ్చాం.

ప్రశ్న: ప్రతి ఇంటికి ఎన్ని లీటర్ల నీరు ఇస్తున్నారు?

జవాబు: ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమందికి ఒక్కొక్కరి పేరున వంద లీటర్ల నీటిని మిషన్ భగీరథ పథకం కింద అందిస్తున్నాం.

ప్రశ్న: మిషన్ భగీరథ పథకం కింద గోదావరి జలాలను ఎప్పటి నుంచి అందిస్తున్నారు?

జవాబు: మిషన్ భగీరథ పథకం పైపులైన్లను మూడు నెలల కిందనే పూర్తి చేశాం. అప్పటి నుంచే గ్రామస్తులకు 24 గంటల పాటు గోదావరి జలాలను నిరంతరాయంగా అందిస్తున్నాం.

ప్రశ్న: తాగు నీటిపై గ్రామ ప్రజకిచ్చే మీ సలహా?

జవాబు: వందల కిలో మీటర్ల దూరంలో ఉన్న స్వచ్ఛమైన గోదావరి నీటిని అందించడానికి కృషి చేస్తున్నారు. ప్రతి నీటి బొట్టును వృథా చేయకుండా ఒడిసి పట్టుకోవాలి. ఇంటి అవసరాలకు జాగ్రత్తగా వాడుకోవాలి. –దుబ్బాక

పనులు ఇలాగేనా?

తొగుట(దుబ్బాక):అధికారుల పర్యవేక్షణలోపం. .కాంట్రాక్టర్ స్వార్ధంతో సీసీ రోడ్డు నిర్మించి పక్కన మోరం వేయక పోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మండల పరిధిలోని వెంకట్రావుపేటలో రెండు నెలల క్రితం సీసీ రోడ్డు నిర్మించేందుకు రోడ్లు మరియు భవనాల శాఖ నిధులు మంజూరు చేసింది. గ్రామంలోని నిమ్మతోట(బీసీ కాలనీ)లో సీసీ రోడ్డు నిర్మించేందుకు ప్రభుత్వం సుమారు రూ 22 లక్షలు మంజూరుచేసింది. దీంతో పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ సీసీ రోడ్డు నిర్మించారు. సీసీ రోడ్డు ఎత్తుగా ఉండటంతో పక్కన మోరంపోసి భూమిని సమాంతరంగా చేయాలి. అలాకాకుండా కాంట్రాక్టర్ సీసీ రోడ్డు నిర్మించి వదిలేశాడు. దీంతో రోడ్డుకు ఇరుపక్కల వర్షపు నీరు చేరి నడవలేని పరిస్థితి నెలకొందని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇళ్ల ముందుకు వర్షపునీరు చేరడంతో దోమలకు నిలయంగా తయారయ్యాయి. దోమలతో ఇళ్లలో ఉండలేకపోతున్నామని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేగాకుండా ఇళ్ల ముందు నీరు నిలిచి నడవలేని పరిస్థితి. సైకిల్, ద్విచక్ర వాహనదారులు రోడ్డు పైకి వెళ్లాలన్నా దిగాలన్నా వాహనాలు అదుపుతప్పి కిందపడిపోతున్నాయి. సంబంధిత అధికారుల నిర్లక్షంతో తాము ఇబ్బందులకు గురవుతున్నామని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. సీసీ రోడ్డు నిర్మించే సమయంలో కాంట్రాక్టర్, సంబందిత శాఖ ఏఈలకు సమస్య వివరించినా పట్టించుకోలేదని వారు ఆరోపించారు. ప్రజా ప్రతినిధులు కూడా తమ సమస్యపై నిర్లక్షంగా వ్యవహరించడం ఎంతవరకు సమంజసమన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సీసీ రోడ్డుకు ఇరువైపులా మొరంవేసి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.



వెంకట్రావుపేటలో నిర్మించిన సీసీ రోడ్డు

ప్రగతిపథంలో 'జప్తినాచారం'

- గ్రామాభివృద్ధికి సహకరిస్తున్న గ్రామస్తులు
- వ్యవసాయమే జీవనాధారం
- తాగునీటి సమస్యకు చెక్

కొండపాక(గజ్వేల్):మండల పరిధిలోని జప్తినాచారం గ్రామం ప్రగతి పథంలో నడుస్తుంది. మండల కేంద్రానికి కేవలం 2 కిలో మీటర్ల దూరంలో ఉన్నప్పటికినీ గత పాలకుల హాయంలో అభివృద్ధికి నోచుకోకపోవడంతో ప్రజలు సమస్యలతో సతమతమయ్యారు. టీఆర్‌ఎస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మంత్రి హరీశ్‌రావు, గజ్వేల్ నియోజక వర్గ ఇన్‌చార్జి (ఎంపీ) కొత్త ప్రభాకర్‌రెడ్డిలు గ్రామాన్ని అన్నిరంగాల్లో ముందు ఉంచేందుకు కృషి చేస్తున్నారు.

సిస్తు కట్టనందుకు పేరు మార్పు..

పూర్వ కాలంలో నాచారం గ్రామంగా వాడుకలో ఉండేది. ఈ క్రమంలో నైజాం పరిపాలనలో ప్రజల నుంచి వివిధ రకాల పన్నులు. భూముల సిస్తులను బలవంతంగ ఇష్టారీతిన వసూల్ చేసేవారని ప్రస్తుతం వాడకలో ఉంది. నాచారం గ్రామంలో ప్రజలు నైజాం ప్రభువులు విధించే పన్నులు, కిస్తీలు కట్టలేని దుస్థితిలో ఉండేవారని దీంతో గ్రామాన్ని జప్తి చేసుకుంటున్నట్లుగా ప్రకటించుకున్నారని పూర్వీకులు పేర్కొన్నారు. ఈక్రమంలో కిస్తీలు కట్టకపోవడంతో నాచారంను జప్తినాచారంగా పేరు మార్చడంతో జరగడంతో అప్పటి నుంచి జప్తినాచారంగా పిలువబడుతోందని గ్రామస్తులు తెలిపారు.

వ్యవసాయమే జీవనాధారం..

2011 జనాభా లెక్కల ప్రకారం గ్రామంలో 1200 మంది జనాభ ఉన్నారు. గ్రామంలో 980 మంది ఓటర్లు ఉంటారు. కానీ ప్రతీ ఏడాది ప్రజలు పేరుగుతూ వస్తుడటంతో ప్రస్తుతం 2 వేల వరకు చేరవచ్చని గ్రామస్తులు పేర్కొన్నారు. గ్రామంలో ఎక్కువ మంది వ్యవసాయం చేసేవారే ఎక్కువ. కూలీలు కూడా ఎక్కువగా నివాసం ఉంటారు. కేవలం 5 కంటే ఎక్కువ ఆర్టీసీ, ఇతరత్ర ప్రభుత్వ ఉద్యోగులుండరు. మిషన్ భగీరథ పథకంలో గ్రామంలోని ఇంటింటికీ గోదావరీ నదీ జలాలు తాగు నీటి కోసం 298 ఇళ్లకు నల్లా కనెక్షన్లు ఇచ్చినట్లు సర్పంచ్ కనుకారెడ్డి తెలిపారు.

నిధుల మంజూరు..

గ్రామాభివృద్ధి కోసం రూ. 50 లక్షలతో సీసీ రోడ్లు, మురుగు కాల్వల నిర్మాణాలకు, రూ. 20 లక్షలతో హెల్త్ అండ్ న్యూట్రేషన్ భవనం నిర్మాణానికి, రూ. 10 లక్షలు యూత్ అండ్ లైబ్రరీ భవన నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. దీంతో ఈ పనులు 75 శాతం పూర్తి అయ్యాయి. రాజీవ్ రహదారి నుంచి జప్తి నాచారం గ్రామం వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి రూ. 1.20 కోట్లు, రాజీవ్ రహదారి నుంచి జప్తినాచారం మధిర గ్రామాలైన దోమలోనిపల్లి. రాజం పల్లిల మీదుగా దుద్దెడ నుంచి తొగుటకు వెళ్లే ఆర్‌అండ్‌బీ రోడ్డును కలిసే వరకు రూ. 1. 60 కోట్లు మంజూరయ్యాయి. ఈపనులు వివిధ దశల్లో ఉన్నాయి.



ప్రారంభానికి సిద్ధంగా హెల్త్ అండ్ న్యూట్రేషన్ భవనం

గ్రామస్తుల సహకారం మరువలేనిది..



టీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మా గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేందుకు నిధులు మంజూరవుతున్నాయి. పర్యావరణ పరిరక్షణ కోసం హరిత హారంలో గ్రామంలోని రోడ్లవెంట నాటిన మొక్కలతో గ్రామంలో పచ్చదనం నెలకొంది. గ్రామాభివృద్ధికి మంజూరైన పనులు తొందరగా పూర్తి అయ్యేలా వేగవంతంగా జరిగేలా కృషి చేస్తున్నాం. **–చల్లారపు కనుకారెడ్డి (సర్పంచ్ జప్తినాచారం)**



గజ్వేల్‌రూరల్ : వంగిన విద్యుత్ స్తంభాలను సరిచేసి సమస్యను పరిష్కరించాలని రైతులు కోరుతున్నారు. మండల పరిధిలోని జాలిగామ గ్రామంలోని పంట పొలాల్లో పలుచోట్ల విద్యుత్ స్తంభాలు వంగి ప్రమాదకరంగా మారాయి. ప్రమాదం జరక్కముందే అధికారులు స్పందించి వంగిన స్తంభాలను సరిచేయాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9010144459

న్యూస్ బాక్స్

ఉచిత వైద్య శిబిరం విజయవంతం

వర్గల్(గజ్వేల్):మండలంలోని చౌదరిపల్లిలో ఆదివారం రోటరీక్లబ్ నిర్వహించిన ఉచిత వైద్యారోగ్య శిబిరం విజయవంతమైంది. సికింద్రాబాద్ సన్‌షైన్ హాస్పిటల్ వైద్యుల సహకారంతో కొనసాగిన శిబిరంలో అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొని వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి ఉన్నత స్థాయి చికిత్సల కోసం సిఫార్స్ చేశారు.చికిత్సలు చేసిన వారికి కావలసిన మందు బిళ్లలు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం గజ్వేల్ సెంట్రల్ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసింది. రోటరీక్లబ్ తెలంగాణ ఫెలోషిప్ చైర్మన్ చంటి, క్లబ్ అధ్యక్షుడు రమణ, అసిస్టెంట్ గవర్నర్ డాక్టర్ పురుషోత్తం, విద్యాకుమార్, తదితరులు పాల్గొని పర్యవేక్షించారు.

సామాజిక సేవలకు సన్మానం



జగదేవ్‌పూర్(గజ్వేల్):మండలంలోని పీఆర్టీయూ ఆధ్వర్యంలో చేపడుతున్న సామాజిక సేవ కార్యక్రమాలకు ఆదివారం సిద్దిపేటలో పీఆర్టీయూ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మండల కమిటీ అధ్యక్షులు శశిధర్‌శర్మ, ప్రదాన కార్యదర్శి వెంకటేశ్వర్‌రెడ్డిలను ఘనంగా సన్మానించారు. జిల్లాలో ఎక్కడ లేని విధంగా జగదేవ్‌పూర్ పీఆర్టీయూ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు నోట్ బుక్స్ వివిధ రకాల సేవలు అందిస్తున్నారని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రవీందర్, మాజీ ఎమ్మెల్సీ మోహన్‌రెడ్డి మండల కమిటీని మెచ్చుకున్నారు. కార్యక్రమంలో మండల కమిటీ నాయకులు వెంకట్‌రెడ్డి, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో...

ఎర్రవల్లిలో శ్రమదానం

జగదేవ్‌పూర్(గజ్వేల్):సీఎం దత్తత గ్రామమైన ఎర్రవల్లిలో ఆదివారం వీడీసీ కమిటీ సభ్యులు, యువకులు గ్రామంలో శ్రమదానం చేశారు. గ్రామంలోని అన్ని విధుల్లో చెత్తను తొలగించారు. కార్యక్రమంలో వీడీసీ సభ్యులు బాల్‌రాజు కృష్ణ, భిక్షపతి, సత్తయ్య, మల్లేశం, నవీన్, శ్రీశైలం, దాసు పాల్గొన్నారు.

పండ్ల మొక్కల పంపిణీ



కొండపాక(గజ్వేల్):ఆరోగ్యవంతమైన ఆహారం అందించేందుకు ప్రభుత్వం ఇంటింటికీ పండ్ల మొక్కలు పంపిణీ చేస్తుందని లకుడారం సర్పంచ్ గోవిందు లతా పేర్కొన్నారు. మండల పరిధిలోని లకుడారంలో మహిళలకు పండ్ల మొక్కలు పంపిణీ చేశారు . కార్యక్రమంలో ఎంపీటీసీ కందూరి కనకవ్వ, గ్రామ మహిళా సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

'డబుల్' ఇవ్వాలి



జగదేవ్‌పూర్(గజ్వేల్):మాది చేబర్తి గ్రామం..నా పేరు శ్రీను. మాది అసలే పేద కుటుంబం. సొంత ఇళ్లు లేకా చాలా రోజుల నుంచి గుడిసెల్లోనే జీవనం కొనసాగిస్తున్నాం. ప్రభుత్వం పేదలకు డబుల్ బెడ్ రూం ఇళ్లు కట్టిస్తున్నామని చెప్పుతుండ్రు, కానీ ఇప్పటి వరకు మా ఊరిలో ఇళ్లు కట్టియలేదు. పూరి గుడిసెలో ఉండడంతో వానొస్తే ఎన్నో ఇబ్బందులు పడుతున్నాం. అధికారు లు స్పందించి ఇళ్లు కట్టించాలని విజ్ఞప్తి చేస్తున్నా

–గ్రామస్తుడు శ్రీనివాస్



మన గజ్వేల్

సాక్షి సిద్దిపేట

సోమవారం | ఆగస్టు | 28 | 2017

వెండితెర



దుబ్బాక:జయ జానకి నాయకి
(శ్రీనివాస11.00,2.00,6.009.00
గజ్వేల్:(సంతోష్)
జయ జానకి నాయకి
11.00,2.00, 6.00, 9.00
గజ్వేల్: 11.00,2.00,6.00, 9.00
నేనేరాజు నేనే మంత్రి (యాదగిరి)

న్యూస్ బాక్స్

ఘనంగా పాపన్నగౌడ్ జయంతి



కొండపాక(గజ్వేల్):మండల కేంద్రమైన సిర్సనగండ్లలో ఆదివారం సర్వాయి పాపన్న గౌడ్ 367వ జయంతిని పురస్కరించుకొని గౌడ సంఘం ఆధ్వర్యంలో చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ గౌడ సంఘం అధ్యక్షులు తాటిపాముల భూమాగౌడ్, నాయకులు కొమురవెల్లి నర్సింలు గౌడ్ మాట్లాడుతూ సర్వాయి పాపన్నగౌడ్ సూర్తిని ఆదర్శంగా తీసుకొని ముందుకు పోదామన్నారు. కార్యక్రమంలో నాయకులు వెంకటరమణ, రాజాగౌడ్, అంబటి వెంకట్, అశోక్, కృష్ణ, నర్సింలు, నారాయణ, కనకయ్య, నర్సయ్య పాల్గొన్నారు.

సెప్టెంబరు 17ను అధికారికంగా నిర్వహించాలి



కొండపాక(గజ్వేల్):సెప్టెంబరు 17ను అధికారికంగా నిర్వహించాలని బీజేపీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి గడ్డమీది రామస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మండల పరిధిలోని దుద్దెడ స్వయంభు శంభు దేవాలయంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సమయంలో సెప్టెంబరు 17 సందర్భంగా సీఎం కేసీఆర్ ఒక మాట మాట్లాడి అధికారంలోకి రాగానే మాట మార్చడం శోచనీయమన్నారు. టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి హైదరాబాద్ నగరం ఉగ్రవాదులకు నిలయంగా మారుతోందని ఆరోపించారు, ప్రధాని మోడీ ఆధ్వర్యంలో కేంద్రం, రాష్ట్రం అన్ని అంశాల్లో అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సెప్టెంబరు 17న ప్రభుత్వ కార్యాలయాలపై జాతీయ జండాలు ఎగురు వేయాలన్నారు.కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు లింగం, నరేష్, నందు శంకరయ్య, శంభయ్య ఉన్నారు.

పనుల్లో నిర్లక్ష్యం..!



జగదేవ్‌పూర్(గజ్వేల్):మర్కూక్ మండలంలోని చేబర్తిలో ఇటీవల అభివృద్ధి పనులకు నిధులు మంజూరయ్యాయి. మంజూరైన నిధులతో గ్రామంలో సీసీ రోడ్లు నిర్మాణం పనులను ప్రారంభించారు. పనులు ప్రారంభమై నెల దాటుతున్నా నేటికి పూర్తి కాకపోవడంతో ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు రోడ్లపై నడవలేని పరిస్థితి. అధికారుల పర్యవేక్షణ లోపం కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో గ్రామస్తులు తిప్పాలు పడుతున్నారు.

బొజ్జ గణపయ్యకు పూజలు

జగదేవ్‌పూర్(గజ్వేల్):ప్రతి ఒక్కరికి భక్తి భావం అవసరమేనని ఆర్డీసీ చైర్మన్ తూంకుంట నర్సారెడ్డి అన్నారు. ఆదివారం జగదేవ్‌పూర్‌లోని ఆద్వవైతా యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన వినాయకుని దగ్గర అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్డీసీ చైర్మన్ నర్సారెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తి భావం కలిగి ఉండాలన్నారు. అలాగే టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి అన్నదానం కార్యక్రమంలో పాల్గొని పూజలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కరుణాకర్, పీఏసీఎస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, ఎంపీటీసీలు బాలేషం, వెంకటయ్య, టీఆర్ఎస్ నాయకులు రవీందర్‌రెడ్డి, ఆంజనేయులు, టీడీపీ నాయకులు భూమయ్య, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



జగదేవ్‌పూర్‌లో పూజలు చేస్తున్న నర్సారెడ్డి

దళిత ఉద్యమాల్లో 'నాంపల్లి' పాత్ర గొప్పది

గజ్వేల్:దళిత ఉద్యమాల్లో గజ్వేల్ పట్టణానికి చెందిన మైస నాంపల్లి తనదైన పాత్ర పోషించారని గజ్వేల్ దళిత సంఘాల నాయకులు కొనియాడారు. ఆదివారం పట్టణంలోని అంబేడ్కర్ భవన్‌లో ఈనెల 12న గుండెపోటుతో మృతిచెందిన మైస నాంపల్లి సంతాప సభను నిర్వహిచారు. ఈ సందర్భంగా దళిత నాయకులు గంట శంకరయ్య, ఆటకూరి రాములు, మన్నె కృష్ణ, బొల్లారం ఎల్లయ్య, ఎం.కిష్టయ్య, పంబాల ఎల్లయ్య, ధమ్మని మల్లేశం, పొన్నాల కుమార్, మైస రాములు, తుమ్మ శ్రీనివాస్, ఆశయ్య, తుమ్మ కనకయ్య, చేబర్తి యాదగిరి, కిరణ్, మహేశ్, చిప్పల యాదగిరి, నీరుడి స్వామి తదితరులు నాంపల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ సంఘం ఆధ్వర్యంలో బాధిత కుటుంబ సభ్యులకు రూ.25వేల ఆర్థిక సాయాన్ని అందించారు.



గజ్వేల్‌లో నివాళి అర్పిస్తున్న దళిత సంఘం నేతలు

పల్లెలు పచ్చగా ఉండాలి

జగదేవ్‌పూర్(గజ్వేల్):

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన హరితహారంలో అందరూ భాగస్వాములు కావాలని నాచారం దేవాలయ ట్రస్ట్ చైర్మన్ కోట్టాల యాదగిరి అన్నారు. హరితహారం కార్యక్రమంలో ఆదివారం మండలంలోని తిమ్మాపూర్‌లో నవయువ సేనా యూత్ ఆధ్వర్యంలో గ్రామంలో హరితహారం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నాచారం దేవాలయ చైర్మన్ యాదగిరి, గజ్వేల్ సీఐ సతీష్, జగదేవ్‌పూర్ ఎస్ఐ వీరన్న హాజరయ్యారు. గ్రామంలో పలు చోట్ల మొక్కలు నాటారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న హరితహారం కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని సూచించారు. ఇంటింటికీ పంపిణీ చేసిన పండ్ల, పూల మొక్కలను పెంచుకోవాలని సూచించారు. గ్రామాన్ని హరిత గ్రామంగా తీర్చిదిద్దుకోవాలని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ నవ్యసుమన్, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

Zone Guide

1 న సిద్దిపేటలో జాక్టో ర్యాలీ

గజ్వేల్:

పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1న జిల్లా కేంద్రమైన సిద్దిపేటలో ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యాచరణ సమితి (జాక్టో) ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన ర్యాలీని విజయవంతం చేయాలని టీటీఎఫ్ (తెలంగాణ టీచర్స్ ఫెడరేషన్) రాష్ట్ర అధ్యక్షులు రాంచంద్రం, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు రామస్వామి, ప్రధాన కార్యదర్శి రాజులు, నాయకులు జే.శ్రీనివాస్, భూమయ్య, నర్సింహారావు, జలంధర్ కోరారు. ఆదివారం వారు గజ్వేల్‌లో విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగ భద్రతకు, పదవీవిరమణ తర్వాత జీవితానికి భరోసాలేని కాంట్రీబ్యూటరీ పెన్షన్ విధానాన్ని సెప్టెంబర్ 1నుంచి ప్రారంభం కాబోతుందని, దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తూ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

29న గజ్వేల్‌లో 2కే రన్

గజ్వేల్:

జాతీయ క్రీడాదినోత్సవం సందర్భంగా ఈనెల 29న పోలీస్‌శాఖ, పీఈటీ అసోసియేషన్, స్పోర్ట్స్ క్లబ్‌ల ఆధ్వర్యంలో గజ్వేల్ పట్టణంలో 2కే రన్ నిర్వహిస్తున్నట్లు సీఐ సతీష్, పీడీ ఎలియాస్‌రావు, యువజన సంఘాల నాయకులు దేశబోయిని నర్సింలు తెలిపారు. ఆ రోజు ఉదయం 7గంటలకు పట్టణంలోని వివేకానంద చౌక్ నుంచి ప్రజ్ఞాపూర్ ఐడీబీఐ వరకు రన్ ఉంటుందని చెప్పారు. ఇం దులో గెలుపొందిన వారికి బహుమతులు అందజేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా క్రీడల్లో జాతీయస్థాయిలో రాణించిన వారికి ఈ సందర్భంగా సన్మానం ఉంటుందన్నారు.

ఇంటర్వ్యూ



రాంచంద్రం

అంశం:మోడల్‌కాలనీ నిర్మాణం

ఈడబ్ల్యూఐడీసీ ఏఈ



సాక్షి: పట్టణంలోని పాలిటెక్నిక్ వెనక భాగంలో నిర్మించతలపెట్టిన డబుల్ బెడ్‌రూమ్ 'మోడల్ కాలనీ'లో ఎన్ని ఇళ్ల నిర్మాణాలను ప్రారంభించారు...?

అధికారి: ప్రస్తుతం 90 బ్లాకుల్లో 720 ఇళ్ల నిర్మాణాలు వేగంగా సాగుతున్నాయి.

సాక్షి: దసరా వరకు కాలనీని ప్రారంభిస్తారా?

అధికారిః దసరా వరకు 400 ఇళ్లను అన్ని హంగుల్లో పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేస్తాం. ఈ విషయంలో ఎలాంటి సందేహం లేదు.

సాక్షి: పనులు మొత్తం పూర్తి కావాలంటే ఎన్ని నెలలు పడుతుంది...?

అధికారిః ప్రస్తుతం మోడల్ కాలనీలో మొదటి విడతలో 1250 ఇళ్లను నిర్మించడం లక్ష్యంగా ఉంది. ఈ లక్ష్యాన్ని వచ్చే ఏడాది జనవరి వరకు చేరుకుంటాం.

సాక్షి: కాంట్రాక్ట్ ఏజెన్సీ సహకారం ఎలా వుంది...?

అధికారిః పూర్తి సహకారాన్ని అందిస్తున్నారు. పనులను ముమ్మరంగా సాగడానికి కారణమిదే.

సాక్షి: 'మోడల్ కాలనీ'లో ఇంకా ఎలాంటి వసతులు కల్పించబోతున్నారు...?

అధికారిః ఫంక్షన్‌హాళ్లు, పార్కింగ్, షాపింగ్ మాల్స్, విశాలమైన రోడ్లతో ఈ మోడల్ కాలనీ కొత్త వన్నెలను అద్దుకోబోతుంది.

హలో సాక్షి..
హుస్నాబాద్ : 94909 77500
హుస్నాబాద్ రూరల్ : 94409 45276
కోహెడ : 94415 70891
కోహెడ రూరల్: 99496 57888
అక్కన్నపేట : 96664 97071
మద్దూరు: 78937 87844

సాక్షి సిద్దిపేట
మన హుస్నాబాద్
సోమవారం | ఆగస్టు | 28 | 2017



ఈ రోడ్డుపై నడిచేదెలా?



హుస్నాబాద్‌రూరల్: మండల కేంద్రంలోని 11వ వార్డులో బజార్లన్నీ బురదమయం అవడంతో ప్రజలు నడవడానికి సైతం తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. పాలకులు పట్టించుకుని మరమ్మ తులు చేపట్టాలి. – సలాడి శేఖర్ –హుస్నాబాద్ రూరల్

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9440945276

న్యూస్ బాక్స్

సీపీఎస్ విధానంపై 'జాక్టో' పోరాటం

కోహెడ(హుస్నాబాద్): ఉపాధ్యాయులపై సీపీఎస్ విధానాన్ని వ్యతిరేకి స్తూ ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యచరణ సమితిని ఆదివారం ఎన్నుకున్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో మండ లంలోని 16 భాగస్వామ్య సంఘాల బాధ్యుల సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..సోమవారం జిల్లా కేంద్రంలోని టీఎన్‌జీఓ భవన్ నుంచి భారీ ర్యాలీతో కలెక్టర్ కార్యా లయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్లు చెప్పారు. ఉద్యోగ, ఉపాధ్యాయులు సీపీఎస్ రద్దుకు ఐక్య పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 1 ని పెన్షన్ విఘాత దినంగా పాటిస్తామ న్నారు. కార్యక్రమంలో జాక్టో స్టీరింగ్ కమిటీ మండల ప్రతినిధులు గుండ రాము, ఆకినపల్లి రవిందర్, బుడుగు రాజేందర్, గజ్జెల రాజమౌళి, మహ్మద్ మహమూద్, శ్రీరాం, లక్ష్మారెడ్డి, సుధాకర్, రవింద ర్, ముంజ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

టీపీపీఎస్‌ఈఏ జిల్లా ప్రధాన కార్యదర్శిగా తిరుపతి

కోహెడరూరల్(హుస్నాబాద్): టీపీపీఎస్‌ఈఏ జిల్లా ప్రధాన కార్యద ర్శిగా చేరాల తిరుపతి నియమిస్తూ టీపీపీఎస్‌ఈఏ రాష్ట్రప్రధాన కార్య దర్శి హన్మండ్ల భాస్కర్ ఆదివారం ఉత్తర్వులు జారి చూశారు. మండ లంలోని గుండారెడ్డిపల్లిలోఆంగ్ల ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న తిరు పతి ప్రస్తుతం సంఘం సంఘం ఉపాధ్యాక్షుడిగా పని చేస్తున్నాడు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ..తన నియామకానికి సహక రించిన రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణకుమార్, రాష్ట్రప్రధాన కార్యదర్శి హన్మండ్ల భాస్కర్, జిల్లా అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు రాజేందర్, సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు యాద రవికి కృతజ్ఞతలు తెలిపారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో...

ఉత్తుత్తి ఉపాధి రుణాలు

- నేటికి గ్రౌండింగ్ కానీ గతేడు మంజూరైన కార్పొరే షన్ రుణాల యూనిట్లు
- మళ్లీ కొత్తగా దరఖాస్తులను స్వీకరిస్తున్న అధికారులు
- అసంతృప్తి వ్యక్తం చేస్తున్న నిరుద్యోగులు
- త్వరగా అందించాలని వినతులు

హుస్నాబాద్: దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న నిరుద్యోగులకు స్వయం ఉపాధి కల్పించడం కోసం ప్రతి యేట వివిధ కార్పొరేషన్ల ద్వారా రుణాల మంజూరుకు అర్హులైన లబ్ధిదారులను ప్రభుత్వం ఇంటర్వ్యూల ద్వారా ఎంపిక చేస్తుంది. తద్వారా ఎంపికై న వారికి బ్యాంకులు ఇచ్చే కాన్సెంట్‌తో రుణాలిచ్చి వారు ఆర్థకంగా ఎదగడా నికి సహకారం చేస్తోంది. గతేడాది మండలంలోని వివిధ యూనిట్లకు ఎంపికై న నిరుద్యోగులకు నేటికి బ్యాంకులు గ్రౌండింగ్ చేయక పోవ డంతో నిరుద్యోగులకు నిరశకు గురవు తున్నారు. కానీ ఇటీవల ప్రభుత్వం మళ్లీ కార్పొరేషన్ రుణాలు అందించడం కోసం నిరుద్యోగుల నుంచి దరఖాస్తు లను ఆహ్వానించింది. హుస్నాబాద్ నగర పంచాయతీ పరిధిలో 2016–17 సంబంధించి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా వివిధ దుకాణాల ఏర్పాటు కోసం 54 యూనిట్లను ప్రభుత్వం మంజూరు చేసింది. లబ్ధిదారుల ఎంపిక కోసం అధికారులు ఇంటర్వ్యూలు నిర్వ హించారు. ఇందులో కేవలం 34 మంది లబ్ధిదారులకు వివిధ బ్యాంకుల నుంచి కాన్సెంట్ ఇచ్చారు. మిగితా వారికి నేటికి కాన్సెంట్ ఇవ్వలేదు. లబ్ధిదారు లందరికీ బ్యాంకులు కాన్సెంట్ ఇచ్చిన తరువాతనే కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ విడుదల అవుతుంది. ఇంటర్వ్యూ నిర్వ హించి దాదాపు ఆరు నెలలు గడిచినా నేటికీ యూనిట్ల గ్రౌండింగ్ ప్రాసెస్ ఇంకా కొనసాగుతోనే ఉంది. గతంలో ఎంపికై న లబ్ధిదారులకు యూనిట్ల గ్రౌండింగ్ పూర్తి చేయక ముందే మళ్లీ కొత్త రుణాలు అందించడానికి నగర పంచాయతీ దరఖాస్తులకు ఆహ్వానం పలికడంపై విమర్శలు వినిపిస్తున్నాయి. 2017–18 సంవత్సరానికి గాను ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మరో 34 యూనిట్లు మంజూరయ్యాయి. ఈ యూనిట్ల కోసం ఆగ ష్టు 5 వరకు అధి కారులు దర ఖాస్తులు స్వీకరించారు. రూ.1లక్ష యూనిట్‌కు 80 శాతం సబ్సిడీ, రూ.2 లక్షల నుంచి రూ.5లక్షల వరకు 70 శాతం, రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు 60 శాతం సబ్సిడీతో ప్రభు త్వం ఎంపికై న లబ్ధిదారుకు రుణాలు మంజూరు చేయనుంది. గత ఆర్థిక సంవత్సరానికి ఎంపిక చేసిన యూనిట్లను నేటికీ గ్రౌండింగ్ చేయక పోవడంతో లబ్ధిదారులు రుణాల కోసం బ్యాంకుల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. పాత యూనిట్లకే మోక్షం లేక పోవడంతో మళ్లీ కొత్త రుణాలు గ్రౌండింగ్‌కు ఇంకా ఎన్ని రోజులు కావాలోనని నిరుద్యోగులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఎన్ని నెలలు గడు స్తుందోనని నిరుద్యోగులు వాపోతు న్నారు. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారికే రుణాలు అందించాల్సి ఉండగా బ్యాంకులు మాత్రం ఆర్థికంగా, పలుకు బడి ఉన్న వారికే రుణాలు అందిస్తున్నా యన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అధి కారులు పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపికను చేపట్టి వారికి త్వరగా రుణాలు అందించేలా చర్యలు తీసు కోవాలని నిరుద్యోగులు కోరుతు న్నారు.



కార్పొరేషన్ రుణాల కోసం ఇంటర్వ్యూలు (ఫైల్)

నెల రోజుల్లో సబ్సిడీ విడుదల



గత ఆర్థిక సంవత్సరం ఎస్సీ కార్పొరేషన్ రుణాలు గ్రౌండింగ్ కాలేదు. మొత్తం 54 యూనిట్లకు 34 మంది లబ్ధిదారులు తమ బ్యాంక్ కాన్సెంట్‌ను అందించారు. మిగితా వారు కాన్సెంట్ ఇచ్చిన తర్వాత సబ్సిడీ మంజూరు కోసం కార్పొరేషన్‌కు పంపుతాం. మరో నెల రోజుల్లో సబ్సిడీ బ్యాంకుల్లో జమవుతాయి. ఈ ఏడాది ఎస్సీ కార్పొరేషన్ యూనిట్ల మంజూరుకు దరఖాస్తులను స్వీకరిస్తున్నాం.
– పద్మ, మెప్మా, సీఆర్పీ, నగర పంచాయతీ, హుస్నాబాద్

విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి

మద్దూరు(హుస్నాబాద్): నిజాం నిరం కుశ పాలన నుంచి తెలంగాణ విముక్తి పొందిన రోజు అయిన సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహించాలి బీజేపీ సిద్దిపేట జిల్లా అధికారప్రతినిధి బుచ్చిరెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మాట్లా డుతూ.. ఉద్యమ సమయంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధి కారికంగా నిర్వహించాలని డిమాండ్ చేసిన టీఆర్‌ఎస్ నేడు ఎందుకు వెనక్కి తగ్గిందో ప్రజలకు చెప్పాలన్నారు.

లోకల్ వాయిస్

మురికి కాల్వల్లో బ్లీచింగ్ పౌడర్ వేయాలి




హుస్నాబాద్: పట్టణంలోని మురికి కాల వలను శుభ్రం చేయకపోవ డంతో కంపుకొడుతున్నాయి. దీంతో దోమలు వ్యాపించి ప్రజలు అనారోగ్యం పాలవు తున్నారు. అధికారులు స్పందించి పారిశుధ్య చర్యలు చేపట్టాలి –అక్కు శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ కార్యదర్శి

12


మన హుస్నాబాద్

సాక్షి సిద్దిపేట

సోమవారం | ఆగస్టు | 28 | 2017



వెండితెర



వెంకటేశ్వర థియేటర్:
గౌతమ్‌నంద
వెంకటేశ్వర కళామందిర్:
మాయామాల్
(భీమదేవరపల్లి)
అన్నపూర్ణ టాకీస్:
నక్షత్రం
(ముల్కనూర్)



సుందరీకరణకు.. సర్వే..

పట్టణంలోని పలు ప్రధాన కూడళ్లలో సుందరీకరణ పనులు చేపట్టేందుకు ఆదివారం ఆర్‌అండ్‌బీ అధికారులు సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా నగర పంచాయతీ చైర్మన్ సుద్దాల చంద్రయ్య మాట్లాడుతూ..ప్రధాన కూడళ్లను సుందరీకరణ చేయాలని మంత్రి హరీశ్‌రావు ఆదేశాలు జారీ చేయడంతో సర్వే నిర్వహించామన్నారు. -హుస్నాబాద్

Zone Guide

సెప్టెంబర్ 1నుంచి రైతు కమిటీలు..

హుస్నాబాద్: సెప్టెంబర్ 1 నుంచి నియోజకవర్గంలో గ్రామ రైతు కమిటీల నియామకం చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ..ప్రతి కమిటీలో 15 మంది ఉంటారని, ఇందులో ఒక్కరిని కో ఆర్డినేటర్‌గా నియమిస్తామన్నారు. ప్రతి మండలంలో 24 మంది కో ఆర్డినేటర్లు, రాష్ట్ర స్థాయిలో ఒకరిని కో ఆర్డినేటర్‌ను ఎన్నుకుంటారన్నారు

30న నియోజకవర్గ స్థాయి సమావేశం...

పట్టణంలోని తిరుమల గార్డెన్‌లో ఈ నెల 30న టీఆర్‌ఎస్ నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే సతీష్‌కుమార్ తెలిపారు. సమావేశానికి నాయకులు, కార్యకర్తలు, పార్టీకి చెందిన ప్రజాప్రనిధులు హాజరుకావాలని ఎమ్మెల్యే కోరారు.

అమరుల త్యాగాలు వెలకట్టలేనివి

జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి



అమర వీరుల స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ముత్తిరెడ్డి

మద్దూరు(హుస్నాబాద్): రజాకార్ల పాశావిక దాడిలో ప్రాణాలు కోల్పోయిన అమర వీరుల ప్రాణ త్యాగాలు మరువలేనివని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి కొనయాడారు. రాజాకార్ల దాడిలో గ్రామానికి చెందిన దాదాపు 118 మంది మరణించి 69 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆదివారం మండలంలోని వీరభైరాన్‌పల్లిలో సర్పంచ్ బర్మ రాజమల్లయ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించారు. అనంతరం నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడిన సమరయోదులను సన్మానించారు. అనంతరం ముత్తిరెడ్డి మాట్లాడుతూ..నిజాంకు వ్యతిరేకంగా పోరాడి, పెన్షన్లు రానివారికి పింఛన్ కోసం ప్రభుత్వానికి దరఖాస్తులు పంపించినట్లు తెలిపారు. బైరాన్‌పల్లి అమరుల విగ్రహాలను ట్యాంక్‌బండ్‌పై ప్రతిష్టించేందుకు కృషిచేస్తానన్నారు. గ్రామంలో స్మృతీవనం ఎర్పాటుకు రూ. 1. 5 కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించినట్లు తెలిపారు. ఎమ్మెల్యే కోరిక మేరకు ఇమ్మడి కృష్ణారెడ్డి బురుజు ముందు ఉన్న 50 గజాల స్థలాన్ని తన తండ్రి శిద్దారెడ్డి జ్ఞాపకార్థం ఇవ్వడానికి ఒప్పుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ నాగపూరి రాజలింగం, కొమురవెల్లి ఆలయ కమిటీ చైర్మన్ బద్దిపడగ కృష్ణారెడ్డి, వైస్‌ఎంపీపీ చల్లా లక్ష్మినర్సింహ్మారెడ్డి, మండలాధ్యక్షుడు మలిపెద్ది మల్లేశం, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు సూర్న ఐలయ్య, సుందరగిరి పర్శరాములు గౌడ్, బండి వసంతశ్రీనివాస్, సర్పంచ్‌లు మాడిశెట్టి శోభ మీనాంజనేయులు, అందె భూపతి, టీఆర్‌ఎస్ యూత్ మండలాధ్యక్షుడు ఇమ్మడి సంజీవరెడ్డి, పురుశోత్తం, పుట్ట వెంకటరమణరెడ్డి పాల్గొన్నారు.

ప్రాజెక్టులు పూర్తయితే కాంగ్రెస్ భూస్థాపితం

హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్‌కుమార్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సతీశ్‌కుమార్

హుస్నాబాద్: రాష్ట్రంలో కోటి ఎకరాలకు సాగునీరందించాలనే తపనతో సీఎం కేసీఆర్ కాళేశ్వరం ఎత్తిపోతల పథకంతో పాటు ఇతర ప్రాజెక్టులను నిర్మిస్తుంటే, వీటి పూర్తయితే కాంగ్రెస్ భూస్థాపితం అవుతుందనే భయంతో మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ టీఆర్‌ఎస్‌పై బురద జల్లేలా మాట్లాడుతున్నాడని ఎమ్మెల్యే సతీష్‌కుమార్ విమర్శించారు. శనివారం పట్టణంలోని టీఆర్‌ఎస్ కార్యాలయంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ..రాజ్యాంగబద్ద హోదాలో ఉన్న గవర్నర్‌పై పొన్నం వాఖ్యలను ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. కాంగ్రెస్ హాయంలో తుమ్మిడి హెట్టిపై డ్యాం నిర్మించడానికి ప్రజాభిప్రాయ సేకరణ ఎందుకు చేపట్టలేదని ప్రశ్నించారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ హాయంలో కృష్ణానీళ్లను పొతిరెడ్డిపాడు ద్వారా రాయలసీమకు తరలించినప్పుడు, తెలంగాణ కాంగ్రెస్ నాయకులు ఎందుకు మాట్లాడలేకపోయారని ప్రశ్నించారు. పొన్నం మార్క్‌ఫేడ్ చైర్మన్‌గా ఉన్నప్పుడు ఎరువులు, విత్తనాల కోసం రైతులు చెప్పులను క్యూలైన్‌లో ఉంచిన రోజులను మరిచిపోయారా అని ప్రశ్నించారు. మిషన్ కాకతీయ, భగీరథ పనులను కాంట్రాక్టర్లు ఆన్‌లైన్ విధానంలో టెండర్లు దక్కించుకున్నారని, ఇందులో ఏమైనా అవకతవకలు ఉంటే నిరూపించాలని సవాల్ విసిరారు. కాంగ్రెస్ హాయంలో ప్రాజెక్టులను ఎందుకు నిర్మించలేకపోయారో చెప్పాలన్నారు. పొన్నం గారడి, బురదజల్లే మాటలు మానుకోవాలని ఎమ్మెల్యే హితవు పలికారు. సమావేశంలో నగర పంచాయతీ చైర్మన్ సుద్దాల చంద్రయ్య, ఎంపీపీ భూక్య మంగ, మార్కెట్ కమిటీ చైర్మన్ లింగాల సాయన్న, చిగురుమామిడి జడ్పీటీసీ సభ్యుడు చంద్రశేఖర్, టీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు వంగ వెంకట్రాంరెడ్డి, మ్యాక నారాయణ, నగర పంచాయతీ వైస్ చైర్మన్ సుధాకర్, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు మల్లయ్య, కౌన్సిలర్ దండి లక్ష్మి, అన్వర్‌పాష, నాయకులు పాల్గొన్నారు.

గీత కార్మికుడికి ఆర్థిక సహాయం చేయాలి

కల్లు గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కొయ్యాడ కొమురయ్య

హుస్నాబాద్: ఇటీవల తాడి చెట్టుపై నుంచి పడి గాయాలపాలైన కోహెడ మండలం తంగళపల్లికి చెందిన పిల్లి కిష్టయ్యగౌడ్‌ను ప్రభుత్వం ఆదుకోవాలని కల్లు గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కొయ్యడ కొమురయ్య శనివారం కోరారు. పేద కుటుంబానికి చెందిన కిష్టయ్య గౌడ్‌కు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గీత వృత్తిని ఆధునీకరించి వారి సంక్షేమానికి నిధిని ఏర్పాటు చేయాలని కొమురయ్య కోరారు.

ఇంటర్వ్యూ



కుమారస్వామి
అంశం :హరితహారం
కమిషనర్, హుస్నాబాద్

ప్రశ్న: పట్టణంలో హరితహారంలో భాగంగా ఎన్ని మొక్కలు నాటేందుకు ప్రభుత్వం లక్ష్యాన్ని విధించింది.

జవాబు: ప్రభుత్వం లక్ష మొక్కలు నాటాలని టార్గెట్ నిర్ణయించింది.

ప్రశ్న: ఇప్పటి వరకు ఎన్ని మొక్కలు నాటారు.

జవాబు: 23 వేల మొక్కలు నాటాం.

ప్రశ్న: మొక్కల సంరక్షణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

జవాబు: నాటిన అన్ని మొక్కలకు టీగార్డులు ఏర్పాటు చేస్తున్నాం. నగర పంచాయతీ ద్వారా వాటికి నీరు అందిస్తున్నాం.

ప్రశ్న: టీగార్డ్స్ ఏర్పాటుకు దాతల సహాయం తీసుకుంటున్నారా?

జవాబు: ఏవరైన దాతలు ముందుకు వస్తే సహకారం తీసుకుంటాం. లేదంటే నగర పంచాయతీ టీగార్డులు ఏర్పాటు చేస్తుంది.

ప్రశ్న: కలెక్టర్ ఎన్ని టీగార్డులు అందించారు?

జవాబు: కలెక్టర్ 4వేల మొక్కలు, 4వేల ట్రీగార్డులు అందించారు?


ప్రశ్న: ఎన్ని రోజుల వరకు లక్ష్యాన్ని పూర్తి చేస్తారు?

జవాబు: ప్రతి గల్లీలో, గ్రామాలకు వెళ్లే రహదారులకు ఇరు వైపులా మొక్కలు నాటుతున్నాం. ఇప్పటి వరకు వచ్చిన మొక్కలను వారం రోజుల్లో పూర్తి చేస్తాం.

-హుస్నాబాద్

గణపతికి ఘనంగా పూజలు

నవరాత్రుల్లో మూడో రోజైన ఆదివారం నాడు గణేశ్ మండపాల వద్ద ప్రత్యేక పూజలు జరిగాయి. సెలవుదినం కావడంతో మండపాల వద్ద భక్తుల సందడి కనిపించింది.
–హుస్నాబాద్,హుస్నాబాద్ రూరల్, కోహెడ, మద్దూరు



హుస్నాబాద్ రూరల్: జ్యోతినగర్‌లో చిన్నారుల పూజలు..



కోహెడ: మండల కేంద్రంలో పూజలు చేస్తున్న భక్తులు



మద్దూరు: శివసేన యూత్ ఆధ్వర్యంలో పూజలు..